/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ | సోమవారం • 12-06-2023 • సంపుటి:7 • సంచిక: 132 • పేజీలు:12 • వెల:రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

జ్యేష్ఠ మాసం, సోమవారం, తిథి : నవమి ఉ.10.35 వరకు, నక్షత్రం: ఉత్తరాభాద్ర , మ : 01.49 వరకు, వర్జ్యం: ఉ.01.41-03.16 వరకు, దుర్ముహూర్తం: మ.12.41-01.34 వరకు, రాహుకాలం: ఉ.07.22-09.00 వరకు

## జాతీయ శిక్షణ సదస్సును ప్రారంభించిన ప్రధాని మోడీ



న్యూఢిల్లీ, జూన్ 11 : దేశ రాజధాని ఢిల్లీలో మొట్టమొదటి జాతీయ శిక్షణ సదస్సు (నేషనల్ ట్రైనింగ్ కాంక్లేవ్)ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారు. ఆదివారం అంతర్జాతీయ ఎగ్జిబిషన్ అండ్ కన్వెన్షన్ సెంటర్ వద్ద దేశవ్యాప్త పౌర సేవకుల కోసం శిక్షణా మౌలికసదుపాయాలను బలోపేతం చేసే లక్ష్యంతో ప్రభుత్వం ఈ జాతీయ శిక్షణా సదస్సును ప్రారంభించింది. పౌర సేవకుల సామర్థ్యాన్ని బలోపేతం చేయాలనే లక్ష్యంలో భాగంగా ఈ సదస్సు నిర్వహించారు. పాలనా ప్రక్రియ, విధాన అమలు మెరుగుపర్చడమే లక్షమని ప్రధాని లక్ష్యంగా ఉంది.

## వియత్నాంలో సిపిఎం బృందం పర్యటన



హనోరు, జూన్ 11 : వియత్నాం కమ్యూనిస్టు పార్టీ ఆహ్వానం మేరకు సిపిఎం ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి నేతృత్వంలో ఐదుగురు కేంద్ర కమిటీ సభ్యుల బృందం ఆ దేశంలో పర్యటించింది. ఈ బృందంలో హిరాలాల్ యాదవ్, దేబ్లీనా హేంబ్రామ్, సిఎస్ సుజాత, ..మిగతా 2లో

# భవిష్యత్‌కు బాటలు

- తెలంగాణ చారిత్రక వారసత్వం మహోన్నతమైంది
- 20కోట్ల సంవత్సరాల పైబడినచారిత్రక ఆనవాళ్లు రాష్ట్రంలో లభ్యంకావడం మనకు గర్వకారణం
- సీఎం కేసీఆర్



హైదరాబాద్, జూన్ 11 (మనం న్యూస్) : తెలంగాణ చారిత్రక వారసత్వం మహోన్నతమైందని, కోట్లాది సంవత్సరాల చరిత్రకు తెలంగాణ సాక్ష్యంగా నిలవడంపై ముఖ్యమంత్రి కే.చంద్రశేఖరరావు ఆనందం వ్యక్తం చేశారు. దాదాపు 20 కోట్ల సంవత్సరాల కిందటి చారిత్రక ఆనవాళ్లు రాష్ట్రంలో లభ్యంకావడం మనకు గర్వకారణమన్నారు. ఈ దిశగా చరిత్రకారులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. తెలంగాణ చరిత్రను భావితరాలకు తెలిపేలా భారత జాగృతి సంస్థ ప్రచురించిన.. తెలంగాణ చరిత్ర పుస్తకం 5 సంపుటాలను.. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నేపథ్యంలో సాహిత్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ప్రగతి భవన్‌కు సీఎం ఆవిష్కరించారు. భారత జాగృతి చరిత్ర విభాగం గత ఆరేళ్లుగా తెలంగాణలోని అనేక చారిత్రక ప్రదేశాలను, చరిత్రకారుడు రచయిత శ్రీరామోజు హరగోపాల్ ఆధ్వర్యంలో పలువురు ..మిగతా 2లో



## ఈజిప్టులో పర్యటించనున్న ప్రధాని మోడీ..

### వ్యవసాయ ఎగుమతుల సహా వివిధ అంశాలపై ఒప్పందం..

### అరబ్ దేశాల్లో బలమైన ఉనికిని భారత్ కోరుకుంటోంది

న్యూఢిల్లీ, జూన్ 11 : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ నెలలో ఈజిప్టు పర్యటించనున్నారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసేందుకు ఈజిప్ట అధ్యక్షుడు అబ్దెల్ ఫత్తా అల్-సిసితో చర్చలు జరపనున్నారు. ఈ భేటీలో ఇరు నేతల మధ్య పలు కీలక అంశాలపై చర్చ జరగనుంది. పరిశ్రమలు, ఉగ్రవాదం, రక్షణ వంటి అనేక అంశాలతో పాటు రెండు దేశాలు వ్యవసాయంపై కూడా ఒప్పందం కుదుర్చుకోనున్నట్లు తెలుస్తోంది. ఈ ఒప్పదం దేశంలో వ్యవసాయ భవిష్యత్తును మార్చగలదని అంటున్నారు. వాస్తవానికి ఈ ఏడాది జనవరిలో జరిగిన రిపబ్లిక్ డే వేడుకలకు ఈజిప్ట అధ్యక్షుడు అబ్దెల్ ఫతాహ్ ఎల్-సిసి ముఖ్య అతిథిగా వచ్చినప్పుడు.. ఈజిప్ట-భారత్ సంబంధాలను బలోపేతం ..మిగతా 2లో



## రోజులు దగ్గరపడ్డాయి

బిజెపికి కేజ్రీవాల్ హెచ్చరిక
కేంద్ర ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా భారీ ర్యాలీ
ఈరోజు ఢిల్లీ..
రేపు ఇతర రాష్ట్రాల పైనా...
2

# హెల్త్‌హబ్‌గా తెలంగాణ..

## గ్లోబల్ సిటీగా హైదరాబాద్



లిటిల్ స్టార్స్ అండ్ షీ ప్రైవేటు ఆస్పత్రి ప్రారంభోత్సవం
10 వేల పడకల సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు
సీఎం కేసీఆర్ మార్గదర్శకత్వంలో హైదరాబాద్ అభివృద్ధి చెందింది
అదే విధంగా ఆరోగ్యరంగంలో అభివృద్ధి చెందింది
నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం ఆరోగ్య రంగంలో రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో ఉంది
మంత్రి తన్నీరు హరీశ్‌రావు

### మంత్రి హరీశ్‌రావుకి ఫ్యాన్ అయ్యా

ఎస్.ఎస్ రాజమౌళి

హైదరాబాద్, జూన్ 11 (మనం న్యూస్) : తెలంగాణ హెల్త్ హబ్‌గా, హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మారిందని మంత్రి తన్నీరు హరీశ్‌రావు పేర్కొన్నారు. బంజారాహిల్స్‌లో లిటిల్ స్టార్స్ అండ్ షీ ప్రైవేటు ఆస్పత్రి ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆయన అనంతరం ..మిగతా 2లో



## గ్రూప్-1 పరీక్ష ప్రశాంతం

వివరాలు.. 2లో



## ఉచితంగా చలో చలో!

కర్ణాటకలో 'శక్తి యోజన' ప్రారంభం
స్వయంగా టిక్కెట్లు అందజేసిన సిద్దరామయ్య
మేం వాగ్దానం చేసిన ఐదు హామీల్లో నాలుగు హామీలు మహిళా సాధికారత లక్ష్యంగా ఉన్నాయి : సీఎం
2

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను భూస్థాపితం చేయాలి



వివరాలు.. 2లో

సీఎల్పీ నేత భట్టివిక్రమార్క
పీపుల్ మార్చ్ పాదయాత్రలో భాగంగా దేవరకొండ బహిరంగ సభలో ధ్వజం
మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో వేలాది తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు



# పోటెత్తిన ఎర్రదండు

ఎటు చూసినా అరుణ పతాక రెపరెపలే
ఎరుపెక్కిన కొత్తగూడెం
ఎండుటెండలో సీపీఐ రణ నినాదం
ప్రతిధ్వనించిన గూడెం పురవీధులు

ఖమ్మం/కొత్తగూడెం, జూన్ 11 (మనం ప్రతినిధి) : ఎర్రదండు కదం తొక్కింది. ఎర్ర చొక్కా, ఎర్ర చీర, చేతిలో ఎర్రజెండాతో సిపిఐ కార్యకర్తలు కొత్తగూడెంకు భారీగా కదలివచ్చారు. ఎటు చూసినా అరుణ పతాక రెపరెపలే. దారులన్నీ జనంతో నిండిపోయాయి. కార్యకర్తల నినాదాలతో గూడెం పట్టణం ప్రతిధ్వనించింది. వందల సంఖ్యలో వాహనాలు ..మిగతా 2లో



## మళ్లీ పెరిగిన టోల్ ట్యాక్స్..

అమల్లోకి కొత్త ధరలు
రోజూ 30 నుంచి 35 వేల వాహనాలు
2



## క్షమాపణలు ఎవరు ఎవరికీ చెప్పాలి

క్షమాపణలు చెప్పాల్సి వస్తే కాంగ్రెస్ పార్టీయే చెప్పాలి
క్షమాపణలే కాదు ఇక్కడి నుండి ఢిల్లీ దాకా ముక్కులు నేలకు రాయాలి
క్షమాపణ డిమాండ్ చేసే వారికి సిగ్గుండాలి
అసలు క్షమాపణలు ఎందుకు చెప్పాలి
తెలంగాణా ప్రజల తరపున డిమాండ్ చేస్తున్నా
అందుకే కాంగ్రెస్ పార్టీ నేతలు గల్లీ నుండి ఢిల్లీ వరకు ముక్కు నేలకు రాయాలి
లక్ష సార్లు క్షమాపణ చెప్పాలి
విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్ రెడ్డి

వివరాలు.. 11లో

### మంచిమాట

జీవితంలోని కొన్ని క్షణాలు జ్ఞాపకాలుగా మారినపుడు పడే బాధ చాలా కష్టమైనది, మనతో ఉన్నప్పుడే వాటి విలువను గుర్తించాలి.

శుభోదయం

## తెలంగాణలో మూడు రోజులు వర్షాలు



హైదరాబాద్, జూన్ 11 (మనం న్యూస్) : ఆంధ్రప్రదేశ్‌లోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. ఈ రుతుపవనాలు ఆదివారం కర్ణాటక, పుదుచ్చేరి, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్లోని మరి కొన్ని ప్రాంతాలకు విస్తరించాయని వాతావరణ శాఖ తెలిపింది. దిగువ స్థాయిలోని గాలులు ముఖ్యంగా పశ్చిమ దిశ నుంచి తెలంగాణ వైపు వీస్తున్నాయని ..మిగతా 11లో

## తొమ్మిదేళ్ల మోడీ పాలనలో దేశానికి విశ్వ ఖ్యాతి

వివరాలు.. 2లో



## ఈజిప్టులో పర్యటించనున్న ప్రధాని మోడీ

(మొదటిపేజీ తరువాయి)

చేసే విధంగా ఇరు దేశాల నేతల మధ్య ఒప్పందం కుదిరింది. అరబ్ దేశాల్లో బలమైన ఉనికిని భారత్ కోరుకుంటోంది. అదే సమయంలో సూయజ్ కెనాల్ చుట్టూ భారత్ భారీ పెట్టుబడులను పెట్టాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో మనదేశానికి ఈజిప్టు సహకారం అవసరం.

**జూన్ 24-25 తేదీల్లో కైరోలో పర్యటించనున్న ప్రధాని మోడీ**

ఈ నెల 24, 25 తేదీల్లో ప్రధాని మోడీ ఈజిప్ట్ రాజధాని కైరోలో పర్యటించనున్నారని అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ పర్యటనలో ఉగ్రవాద నిరోధానికి ఇరు దేశాల మధ్య సహకారాన్ని పెంపొందించుకోవడంపై చర్చ జరుగుతుంది. రక్షణ పరిశ్రమ, భద్రత, ఇంధన రంగానికి సంబంధించి కూడా చర్చలు జరగనున్నాయి. ఏది ఏమైనా గత రెండేళ్లుగా ఇరు దేశాలు రక్షణ రంగంలో బలంగా పనిచేస్తున్నారు. భారత్, ఈజిప్టు కలిసి సైనిక విన్యాసాలు కూడా చేశాయి.

**మారనున్న వ్యవసాయ రంగ పరిస్థితి..**

ప్రధాని మోడీ చేపట్టిన ఈజిప్టు పర్యటన వ్యవసాయ రంగానికి అత్యంత ముఖ్యమైనదిగా తెలుస్తోంది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం తర్వాత మన దేశం భారీగా గోధుమలను ఎగుమతి చేస్తోంది. గోధుమల కొనుగోలుదారు దేశాల్లో ఈజిప్టు ప్రధాన దేశం. ఈ నేపథ్యంలో ఈజిప్టు పర్యటనలో ప్రధాని మోడీ, అబ్దెల్ ఫతాహ్ ఎల్-సిసిల మధ్య భారతీయ వ్యవసాయ వస్తువుల ఎగుమతి పెంపుపై ఒక ఒప్పందం కుదుర వచ్చని భావిస్తున్నారు. అంతేకాదు భారత దేశం-ఈజిప్ట్ వ్యవసాయ ఒప్పందంపై సంతకం చేయవచ్చు. ఈ ఒప్పందంలో, వ్యవసాయ పద్ధతులను పంచుకోవడంపై గరిష్ఠ ప్రాధాన్యత ఉంటుంది. వ్యవసాయ రంగంలో అవలంబించాల్సిన ఉత్తమ కార్యకలాపాలను రెండు దేశాలు పంచుకోనున్నాయి. భారతదేశం, ఈజిప్ట్ రెండూ దీని ప్రయోజనాన్ని పొందుతాయి. వ్యవసాయాన్ని ఆధునీకరించేందుకు ఇది దోహదపడుతుంది.

## ఉచితంగా చలో చలో !

బెంగళూరు : కర్ణాటకలో మహిళలు రాష్ట్ర ప్రభుత్వ రవాణాకు సంబంధించిన బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే పథకం ఆదివారం నుంచి అమల్లోకి వచ్చింది. 'శక్తి యోజన' పేరిట ఈ పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆదివారం నాడు స్థానిక విధానసభ సమీపంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్, రాష్ట్ర రవాణా మంత్రి రామలింగా రెడ్డి తదితరులు పాల్గన్నారు. ధర 'సున్నా'గా ఉన్న టిక్కెట్లను మహిళా ప్రయాణికులకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్వయంగా అందజేశారు. ఐదుగురు మహిళలకు ' శక్తి స్మార్ట్' కార్డులను కూడా ఆయన అందచేశారు. దీంతో మహిళలకు ఉచిత ప్రయాణం అందుబాటులోకి వచ్చింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఐదు ప్రధాన హామీల్లో 'శక్తి యోజన' ఒకటి. ఈ ఉచిత ప్రయాణ పథకం వల్ల ప్రతి రోజూ 41.8 లక్షల మహిళా ప్రయాణికులు లబ్ది చేకూరనుంది. ఇందుకోసం ప్రభుత్వం రూ.4,051.56 కోట్లు ఖర్చు చేయనుంది. ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంట నుండి రాష్ట్ర పరిధుల్లో అమల్లోకి వచ్చిన ఈ పథకం కేవలం కర్ణాటక మహిళలకు మాత్రమ్మే వర్తిస్తుంది. పథకం ప్రయోజనాలు అందుకునేందుకు మహిళలు 'సేవా సింధు' అనే ప్రత్యేక వెబ్ పోర్టల్లో ద్వారా నమోదు చేసుకోవాల్సివుంటుంది. లబ్దిదారులకు 'శక్తి స్మార్ట్'లు అందజేస్తారు. అవి చూపించి ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని పొందవచ్చు.

## మళ్లీ పెరిగిన టోల్ ట్యాక్స్..

న్యూఢిల్లీ : హైవేపై ప్రయాణిస్తున్న వాహనదారులకు పెద్ద షాక్. టోల్ టాక్స్ నిబంధనలలో ఇప్పుడు కొన్ని మార్పులు చేయనున్నట్లు రవాణా మంత్రి నితిన్ గడ్కరీ ఇటీవలే ప్రకటించిన సంగతి తెలిసిందే. వచ్చే నెలలో టోల్ టాక్స్ ఛార్జీలను పెంచవచ్చు. మొత్తం మీద మీరు టోల్ ద్వారా వెళితే, మీరు మునుపటి కంటే ఎక్కువ నగదును వదిలించుకోవాల్సిందే. ఢిల్లీ డెహ్రాడూన్ జాతీయ రహదారిపై మరోసారి టోల్ ట్యాక్స్ పెంచేందుకు సన్నాహాలు ప్రారంభించారు. గతంలో టోల్ ట్యాక్స్ మొత్తం 3 సార్లు పెంచారు. దీని తర్వాత మరోసారి జూలై 1 నుంచి టోల్ ట్యాక్స్ పెంచేందుకు టోల్ ప్లాజా సన్నాహాలు చేస్తోంది. ఇందుకోసం ఒక ఫ్రేమ్‌వర్క్‌ను సిద్ధం చేశారు. ఎన్‌హెచ్ఏఐ నుండి గ్రీన్ సిగ్నల్ పొందడానికి వేచి ఉంది.

**రోజూ 30 నుంచి 35 వేల వాహనాలు**

ఎన్‌హెచ్-58లో మీరట్లోని శివయ్య గ్రామ సమీపంలోని పశ్చిమ యూపీ టోల్ ప్లాజా వద్ద టోల్ టాక్స్ వసూలు కింద.. కార్లు, జీపులకు కనీసం రూ. 10, బస్సు-ట్రక్కులకు రూ. 15, మల్టీ-యాక్సిల్ వాహనాలకు రూ. 30వరకు పెంచే యోచనలో ఉంది. సమీప గ్రామాల ప్రజలపై ప్రస్తుతం ఉన్న స్థానిక పన్నును పెంచే యోచనలో ఉంది. ప్రస్తుతం రూ.5 ఉన్న లోకల్ ట్యాక్స్ రూ.25 నుంచి రూ.30కి పెంచేందుకు నిర్ణయించినట్టు తెలుస్తోంది. వెస్ట్రన్ టోల్ ప్లాజా నుంచి రోజుకు 30 నుంచి 35 వేల వాహనాలు బయల్దేరుతున్నాయి. వారాంతాల్లో ఈ సంఖ్య 40 వేలు లేదా అంతకంటే ఎక్కువ పెరుగుతుంది.

**గతేడాది కూడా టోల్‌ను పెంచారు**

టోల్ ప్లాజాపై పన్ను పెంచే నిబంధన లేదని టోల్ యాజమాన్యం చెబుతోంది. జూలై 2022లో టోల్ ట్యాక్స్ కూడా పెంచబడింది. కార్, జీపు పన్ను 95 నుండి 110కి, బస్-ట్రక్కు 335 నుండి 385కి, మల్టీ-యాక్సిల్ వాహనంపై 585 నుండి 620 రూపాయలకు పెంచబడింది. స్థానిక పన్నును కూడా 20 నుంచి 25 రూపాయలకు పెంచారు. టోల్ కంపెనీతో సంబంధం ఉన్న వ్యక్తులను వివరణ కోరగా పెరుగుతున్న ద్రవ్యోల్బణం దృష్ట్యా టోల్ కూడా పెరిగిందని సమాధానం ఇచ్చారు.

టోల్ కంపెనీ నుంచి అందిన ప్రతిపాదిత రేట్ల ప్రకారం ఇప్పటి వరకు కార్-జీప్ 110, బస్-ట్రక్ 385, మల్టీ యాక్సిల్ వెహికల్ 620, లోకల్ ట్యాక్స్ రూ.25 వసూలు చేశారు. అయితే జూలై 1 నుంచి కారు-జీప్ 120, ట్రక్-బస్ 400, మల్టీ-యాక్సిల్ వాహనం 650, స్థానిక పన్ను 30 వసూలు చేసే యోచనలో ఉంది.

## వియత్నాంలో సిపిఎం బృందం పర్యటన

(మొదటిపేజీ తరువాయి)

జోగేంద్ర శర్మ ఉన్నారు. పర్యటనలో భాగంగా వియత్నాం కమ్యూనిస్టు పార్టీ పొలిట్బ్యూరో సభ్యులు, ఆ పార్టీ శాశ్వత కార్య వర్గ సభ్యులు రువాంగ్ థ మాయితో సమావేశమయ్యారు. రువాంగ్ ఈ పదవిని చేపట్టిన తొలి మహిళగా గుర్తింపు పొందారు. హనోరులోని హోచిమిన్ మ్యూజియాన్ని, నివాసాన్ని కూడా సందర్శించారు. అక్కడి సందర్శకుల పుస్తకంలో ఏచూరి సంతకం చేశారు. వియత్నాం, భారత ప్రజల మధ్య సాంస్కృతిక, ద్వైపాక్షిక సత్సంబంధాలు బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

# రోజులు దగ్గరపడ్డాయి

న్యూఢిల్లీ, జూన్ 11 : కేంద్రంలోని నియంతృత్వ ప్రభుత్వాన్ని దేశం నుంచి తరిమికొట్టే రోజులు దగ్గరపడ్డాయని ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వ ఆర్డినెన్సుకు వ్యతిరేకంగా ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఆదివారం ఢిల్లీలో భారీ ర్యాలీ నిర్వహించింది. ఈ సంధర్భంగా ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మాట్లాడుతూ ఈ రోజు ఢిల్లీలో నియంతృత్వాన్ని రుద్దారు. రేపు ఇతర రాష్ట్రాలన్నిటిపైనా దీనిని రుద్దుతారు అని ఆయన విమర్శించారు. కేంద్రంలోని బిజెపి సర్కార్ ను తరిమికొట్టేందుకు రాంలీలా మైదాన్కు వచ్చాం అని చెప్పారు.'సుప్రీంకోర్టుపై నాకు నమ్మకం లేదు' అని ఈ దేశ ప్రధాని అంటున్నారు. అతనికి అహం ఎక్కువ. దేశంలో ప్రజాస్వామ్యం అంతరించిపోతోంది. దీన్ని నియంతృత్వం, హిట్లర్షాహి అంటారు అని వివరించారు. మోడీ 12 ఏళ్లు గుజరాత్ ముఖ్యమంత్రిగా, తొమ్మిదేళ్లు ప్రధానిగా ఉండి దేశాన్ని సర్వనాశనం చేశారని, ఢిల్లీ ముఖ్యమంత్రిగా తాను ఈ ఎనిమిదేళ్లలో అనేక సంస్కరణలు తీసుకొచ్చానని ఆప్ నేత చెప్పారు. మోడీ పాలనకు, తన పాలనకు మధ్య తేడాను గుర్తించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పంజాబ్ సీఎం భగవంత్ మాన్, సౌరభ్ భరద్వాజ్, అతిషి, సంజరు సింగ్ తదితర ఆప్ నేతలతో బాటు రాజ్యసభ సభ్యులు కపిల్ సిబాల్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గన్నారు. కపిల్ సిబాల్ మాట్లాడుతూ, నిరంకుశ మోడీని గద్దె దించేందుకు ప్రతిపక్షాలన్నీ ఐక్యంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు.

**ఈ ఐదు అంశాలే కేజ్రీవాల్ టార్గెట్ - ద్రవ్యోల్బణంపై..**

కేజ్రీవాల్ తన ప్రసంగంలో ద్రవ్యోల్బణం గురించి ప్రస్తావించారు. ద్రవ్యోల్బణం పెరుగుతోంది. పెట్రోలు, పాలు, కూరగాయలు ఖరీదైపోయాయి. ఎల్పీజీ సిలిండర్ ధర ఇప్పుడు రూ.1,000 దాటింది. దీన్ని ఎలా నియంత్రించాలో వారికి అర్థం కావడం లేదు. నాలుగో క్లాస్ పాస్ రాజుకి దేశాన్ని ఎలా నడిపించాలో కూడా తెలియదు. ఏదో ఒకరోజు రూ.2000 నోటు వస్తుందని అంటున్నారని, ఐదేండ్ల తర్వాత అది పోతుందని చెప్పారు.

రాజుకు మిత్రుడైన నాయకుడు రైతులపై బండి నడిపినా, పట్టించుకోవడం లేదన్నారు. ఉద్యమంలో 700 మంది రైతులు చనిపోయారు. రాజు ఏమాత్రం పశ్చాత్తాపమూ లేకుండా తన అహంభావంలో జీవిస్తున్నారని విమర్శించారు.

రాజుకు మరొక స్నేహితుడు ఉన్నాడు, అతను దేశంలోని అంతర్జాతీయ మహిళా మల్లయోధులతో అనుచితంగా ప్రవర్తిస్తాడు, కానీ రాజు దాని గురించి ఏమీ మాట్లాడరు. రాజుకు అతనితో ఉన్న స్నేహం విడదీయలేనిదని చురకలు అంటించారు.మరో స్నేహితుడికి విమానాశ్రయం, భూమి, గనులు అన్నీ రాసి ఇచ్చారని విమర్శించారు.

## పోటెత్తిన ఎర్రదండు

(మొదటిపేజీ తరువాయి)



తరలివచ్చాయి. ఆదివారం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో జరిగిన ప్రజాగర్జన సభకు జనం పోటెత్తారు. గ్రామగ్రామం నుండి తమ గ్రామానికి చెందిన ఫ్లక్సీలు చేతబూని ప్రకాశం స్టేడియంకు చేరుకున్నారు. సూర్యుని భగభగలు కమ్యూనిస్టు కార్యకర్తలను నిలువరించలేకపోయాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 45 డిగ్రీల పగటి ఉష్ణోగ్రత నమోదైంది. పారిశ్రామిక ప్రాంతమైన కొత్తగూడెంలో ఎండతీవ్రత మరి కాస్త ఎక్కువే ఐనప్పటికీ కార్యకర్తల సంకల్ప బలం ముందు సూర్యుని భగభగలు చిన్నబోయాయి. ప్రజాగర్జన సభ చరిత్రలో మరో మైలు రాయిగా నిలువనుంది. మారుమూల ప్రాంతాల నుండి ఆదివాసీలు, గిరిజనులు మండుటెండలో నాలుగు గంటలకే సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ప్రజాగర్జన సభకు యువకెరటం కదిలివచ్చింది. ఎటు చూసినా యువకులే కనిపించారు. పదివేలమంది రెడ్ షర్ట్ వాలంటీర్లు కదం తొక్కారు. ఎర్రచీరలు ధరించిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి భారీ జనసమీకరణ జరగగా సిపిఐ కార్యకర్తలు రాష్ట్ర నలుమూలల నుండి తరలివచ్చారు. ప్రధానంగా ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాల నుండి వేలాది మంది రైళ్లు, ప్రత్యేక వాహనాల్లో ప్రజాగర్జనకు తరలివచ్చారు. కొత్తగూడెం చరిత్రలో ఇదో నాల్గో అతి పెద్ద బహిరంగ సభగా జనం చెప్పుకుంటున్నారు. ఎన్టీఆర్, రాజీవ్ గాంధీ వచ్చినప్పుడు ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ప్రస్తుత సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కొత్తగూడెం ఎంపిపిగా ఉన్నప్పుడు పోలీసులు ఆయనపై టాడా కేసు నమోదు చేసి జైలుకు పంపారు. టాడా కేసు నమోదు చేయడాన్ని నిరశిస్తూ సిపిఐ నిర్వహించిన బహిరంగ సభకు రికార్డు స్థాయిలో జనం హాజరయ్యారు. ఆ తర్వాత అదే రీతిలో ఆదివారం కొత్తగూడెం సిపిఐ బహిరంగ సభకు జనం తరలివచ్చారు. ఎన్నికలకు మరి కొద్ది సమయమే ఉండటంతో ఈ సభ సిపిఐ శ్రేణుల్లో భారీ ఉత్సాహాన్ని నింపింది. మరో ప్రక్క భవిష్యత్ ప్రజాపోరాటాలకు దిశానిర్దేశం చేసే విధంగా ఏర్పాటు చేసిన ఈ సభ లక్ష్యాన్ని సిపిఐ చేరుకుందని చెప్పవచ్చు. సభ ద్వారా నాయకులు ఇచ్చిన సందేశాలు కార్యకర్తలను కార్యోన్ముకులను చేసిందనడంలో ఎలాంటి సందేహం లేదు. సిపిఐ ప్రజాగర్జనసభతో సత్తా చాటడంతో మిగిలిన రాజకీయపార్టీల చూపు ఒక్క సారిగా సిపిఐ వైపుకు మళ్లింది. గత కొంతకాలంగా ఖమ్మం కేంద్రంగా సాగుతున్న రాజకీయ సమీకరణాల్లో సిపిఐ తన సత్తా చాటి సరికొత్త చర్చకు దారి తీసింది. రానున్న ఎన్నికల్లో సిపిఐ పాత్రపైన అప్పుడే చర్చ మొదలైంది. గత ఎన్నికల్లో సిపిఐ, టిడిపి, కాంగ్రెస్ ఫ్రంట్ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదింటిలో ఎనిమిది స్థానాల్లో విజయం సాధించిన విషయం విధితమే. దీనితో రాజకీయ పార్టీలు, ఎన్నికల సమీకరణాల వైపు ఆలోచించేలా ప్రజాగర్జన సభ జరిగింది. సిపిఐ పోరాట చరిత్రలో ప్రజాగర్జన సభ ఒక చారిత్రక సభగా నిలిచిపోయింది.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను భూస్థాపితం చేయాలి

చింతపల్లి జూన్ 11(మనం న్యూస్): రానున్న ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను భూస్థాపితం చేయాలని సీఎల్పీనేత మల్లు భట్టివిక్రమార్క అన్నారు. టీపీసీసీ ఆదేశాల మేరకు భట్టివిక్రమార్క చేపట్టిన మార్చ్ పీపుల్స్ పాద యత్రలో భాగంగా శనివారం రాత్రి దేవరకొండకు చేరింది. ఈ మేరకు నల్గొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా తరలివచ్చారు. అనంతరం భట్టివిక్రమార్క మాట్లాడుతూ... ప్రజాసంక్షేమాన్ని విస్మరించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేవలం రాజకీయలబ్ధి కోసమే కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. డిండి, ఎత్తిపోతల ప్రాజెక్టు పనులు పూర్తి చేయకుండా సీఎం కేసీఆర్ నిరుద్యోగ భృతి, దళితులకు మూడెకరాల భూపంపిణీ, డబుల్ బెడ్ రూం వంటి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు కేవలం నీటి మూటలుగా నిలిచాయని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో అన్నీ వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందడంతో పాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేసిన ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. ఈ సమావేశంలో చింతపల్లి ఎంపీపీ కొండూరి భవానీ పవన్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగ భూషణ్, వూరెలక్ష్మణ్, కార్యనిర్వహణాధ్యక్షుడు గుండ్లపల్లి నర్సిరెడ్డి, బాదేపల్లి శ్రీకాంత్ గౌడ్, పాలకూర్ల రాజు, పాల్గొన్నారు.

## తొమ్మిదేళ్ల మోడీ పాలనలో దేశానికి విశ్వ ఖ్యాతి

**70 ఏళ్లలో జరగనివి 9 ఏళ్లలో చేశాం**

**బిజెపికి దేశమే ప్రథమం..**

**వారసత్వ రాజకీయాలకు కాలం చెల్లింది**

**మరోసారి సంపూర్ణ మెజార్టీతో అధికారంలోకి వస్తున్నాం..**

**తెలంగాణ అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తున్నాం**

**రాజ్యసభ సభ్యులు, కేంద్ర మాజీ మంత్రి ప్రకాష్ జవదేకర్**

కరీంనగర్ బ్యూరో, జూన్ 11 (మనం న్యూస్): సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ అనే బిజెపి ఆలోచన విధానంతో మోడీ ప్రభుత్వం తొమ్మిదేళ్లుగా సాగుతూ, దేశం విశ్వఖ్యాతిని పొందిందని మాజీ కేంద్ర మంత్రి, రాజ్యసభ సభ్యులు ప్రకాష్ జవదేకర్ తెలిపారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తొమ్మిదేళ్ల పాలన దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ జాతీయ ,రాష్ట్ర శాఖ పిలుపు సూచన మేరకు జరుగుతున్న మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ హోటల్లో పార్లమెంట్ నియోజకవర్గ మీడియా సమావేశం జరిగింది. ఈ మీడియా సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ 70 ఏళ్లలో జరగనివి తొమ్మిదేళ్ల బిజెపి పాలనలో జరిగాయని, ఇన్నేళ్ల విజయవంతమైన పాలనతో బిజెపి ప్రజానీకానికి మరింత చేరువైందన్నారు. దేశ ప్రజలంతా మోడీ ప్రభుత్వ పనితీరుపై పూర్తి విశ్వాసం నమ్మకంతో ఉన్నారని పేర్కొన్నారు. నాటి యూపీఏ ప్రభుత్వానికి భిన్నంగా బిజెపి ప్రభుత్వ పాలన కొనసాగుతుందన్నారు. 9 సంవత్సరాలలో ఎన్నో అద్భుతాలు, చరిత్ర సృష్టించే నిర్ణయాలు బిజెపి ప్రభుత్వం తీసుకుందన్నారు. ముఖ్యంగా తొమ్మిది సంవత్సరాలలో రైతుల ఆదాయం 70 శాతం పెరిగిందన్నారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సు అమలు చేసి రైతాంగానికి మేలు చేశామన్నారు. 2014కు ముందున్న పంటల కనీస మద్దతు ధరలను మోడీ ప్రభుత్వం గణనీయంగా పెంచిందన్నారు. 11 కోట్ల మంది రైతులకు పీఎం కిసాన్ పథకం కింద ప్రయోజనం కల్పిస్తున్నామని, దాదాపు 13 కోట్ల మంది రైతులకు భూసార పరీక్ష కార్డులు అందించడం జరిగిందన్నారు. రైతులందరికీ వారి సబ్సిడీతో ఎరువులు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమేనన్నారు. కాంగ్రెస్ యూపీఏ పాలనలో బలహీన ఆర్థిక శక్తిగా సగటు ద్రవ్యోల్బనం 8.7 శాతంగా ఉంటే నేడు ఎన్డీఏ పాలనలో 4.8 శాతం ఉందన్నారు. దేశ ఆర్థిక అభివృద్ధి కోసం బిజెపి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో నేడు భారతదేశం ప్రపంచంలోనే అనేక దేశాలను పక్కనపెట్టి మూడో స్థానానికి చేరుకుందన్నారు. 41 కోట్ల మంది ప్రజలు తీవ్ర పేదరికం నుండి బయటపడ్డారన్నారు. గత ప్రభుత్వాలు అవినీతి రికార్డులు కుంభకోణాలకు కేరాఫ్ అడ్రస్ లుగా ఉండేవని, కానీ బిజెపి పారదర్శక, అవినీతి రహిత పాలనతో ధర్మ పాలన కొనసాగిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గెలవడం కోసం విష రాజకీయాలు చేస్తుందని, ఆయా రాష్ట్రాలను అనుసరించి సెంటిమెంటును రెచ్చగొట్టి లబ్ధి పొందాలనుకుంటుందని, విద్వేషపూరిత రాజకీయాలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ దేశంలో అనేక అంశాలను వ్యతిరేకించిందని, అందులో 370 ఆర్టికల్, ఓబీసీ కమిషన్కు రాజ్యాంగ హోదా, రాష్ట్రపతిగా గిరిజన మహిళ, ట్రిబుల్ తలాక్ బిల్లు లాంటి అనేక అంశాలు ఉన్నాయన్నారు. దేశానికి అవసరమైన ఇలాంటి ముఖ్యమైన ఎన్నో అంశాలను బిజెపి ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. అలాగే అయోధ్య రామ మందిరం, వన్ నేషన్ వన్ రేషన్, నోట్ల రద్దు, స్వచ్ఛభారత్, డిజిటల్ లావాదేవీలు, మేకిన్ ఇండియా, విదేశాంగ విధానం, ఆత్మ నిర్బర్ భారత్, ఉచిత కరోనా వ్యాక్సిన్, 80 కోట్ల మందికి మూడేళ్లుగా ఉచిత రేషన్ బియ్యం, నూతన విద్యా విధానం లాంటి ఎన్నో సాహసోపేత నిర్ణయాలు బిజెపి మోడీ ప్రభుత్వ పాలనా తీరుకు అద్దంగా నిలుస్తాయన్నారు.మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం సంక్షేమ పథకాలను పక్కాగా అమలు చేస్తుందని, దేశవ్యాప్తంగా 80 కోట్ల ప్రజలకు ఉచిత ఆహార భద్రత కల్పిస్తుందన్నారు. గత యూపీఏ ప్రభుత్వం ప్రపంచ దేశాల ఫార్మా కంపెనీలకు బ్రోకర్ గా ఉండేదన్నారు. నేడు అందుకు భిన్నంగా కరోనా లాంటి విపత్కరమైన పరిస్థితిని దేశం దీటుగా ఎదుర్కొందని, బిజెపి ప్రభుత్వం రెండు దేశీయ వ్యాక్సిన్‌లను అనతి కాలంలోనే తీసుకువచ్చి 220 కోట్ల వ్యాక్సిన్ డోస్‌లను దేశ ప్రజలకు విజయవంతంగా అందించిందన్నారు. కోవిడ్ 19 విషయంలో ప్రపంచ దేశాలు సైతం భారత్ వైపు చూసేలా చేసిందన్నారు. దేశ రక్షణ భద్రత విషయంలో బిజెపి ప్రభుత్వం ఎక్కడ రాజీ పడటం లేదన్నారు. ముఖ్యంగాదేశంలో కొన్ని పార్టీలు పనిగట్టుకొని నకిలీ వార్తలు భయాందోళనలను సృష్టించి వ్యాప్తి చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రజలు వీటిని నమ్మే పరిస్థితిలో లేరని పేర్కొన్నారు. దేశంలోని కోట్లాదిమంది ప్రజల మద్దతు బిజెపికి ఉందని, మరోమారు సంపూర్ణ మెజారిటీ తో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం తగిన ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కేంద్ర ప్రభుత్వఅనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. కరీంనగర్ కు స్మార్ట్ సిటీ ఇచ్చామని, ఆర్ ఎఫ్ సి ఎల్ రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని , జగిత్యాల, కరీంనగర్ వరంగల్ హైవే నిర్మాణ పనులు, కరీంనగర్కు మెడికల్ కాలేజ్ మంజూరు చేశారన్నారు. కరీంనగర్ సిటీలో కేంద్ర ప్రభుత్వ నిధులతో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేస్తుందన్నారు. అలాగే కరీంనగర్ హసన్ పర్తి నూతన రైల్వే నిర్మాణానికి కూడా కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉందనడానికి ఇవన్నీ ఉదాహరణగా నిలుస్తాయన్నారు. అనంతరం మహా జన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పలువురు బిజెపి నాయకులను ప్రకాష్ జవదేకర్ జి వారి నివాసాలకు వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా బిజెపి ఈస్ట్ జోన్ ప్రధాన కార్యదర్శి మాసం గణేష్ నివాసంలో ఏర్పాటుచేసిన మధ్యాహ్న భోజన కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి తరలివెళ్లారు. స్వామివారి దర్శనం బిజెపి పూర్వ నాయకులు కార్యకర్తలను ఆయన కలిశారు. ఈ సందర్భంగా వేములవాడ అసెంబ్లీనియోజకవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా ఇన్చార్జి ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్, బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు ప్రతాప్ రామకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపు రమేష్, కోమల ఆంజనేయులు, శివరామకృష్ణ ,బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావ్‌లతో పాటు జిల్లా బిజెపి కమిటీ బాధ్యులు, మోర్చా బాధ్యులు పాల్గొన్నారు.

## భవిష్యత్‌కు బాటలు

(మొదటిపేజీ తరువాయి)

చరిత్రకారులు సందర్శించారు. క్షేత్రస్థాయిలో పరిశోధన చేసి సేకరించిన సమాచారాన్ని, మామిడి హరికృష్ణ, వేముగంటి మురళీకృష్ణ సంపాదకత్వంలో పుస్తకాలకు రూపకల్పన చేశారు. చరిత్ర రచన కోసం ఆయా ప్రదేశాలలోని శిలాజాలు, కట్టడాలు, శాసనాలు, నాణేలు, గ్రంథాలు సహా అన్ని రకాల చారిత్రక ఆధారాలను అధ్యయనం చేసినట్లు వారు సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ దాదాపు 20కోట్ల సంవత్సరాల పైబడిన చరిత్ర ఆనవాళ్లు రాష్ట్రంలో లభ్యమవడం మనందరికీ గర్వకారణమన్నారు. ఆయా కాలాల్లో కొనసాగిన సామాజిక పరిస్థితులు, పరిపాలన రీతులు, నాటి దార్శనికతను అర్థం చేసుకుంటే రేపటికి మనకు దారి చూపుతాయని తెలిపారు. గత చరిత్రను అర్థం చేసుకోవడం ద్వారా, వర్తమానాన్ని అవగాహన చేసుకుంటూ తద్వారా భవిష్యత్ కు బాటలు వేసుకోగలమని పేర్కొన్నారు. అనంతరం జాగృతి చరిత్ర విభాగం బాధ్యులతో పాటు సంస్థ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవితను సీఎం అభినందించారు. కార్యక్రమంలో చరిత్రకారుడు రచయిత శ్రీరామోజు హరగోపాల్, కవి సంపాదకులు వేముగంటి మురళీకృష్ణ, తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్, భారత జాగృతి ప్రధాన కార్యదర్శి రంగు నవీన్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్‌హబ్‌గా తెలంగాణ..

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రం ఆరోగ్య తెలంగాణగా అవతరించిందని పేర్కొన్నారు. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం ఆరోగ్య రంగంలో రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో ఉందని చెప్పారు. 10 వేల పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సూపర్‌స్పెషాలిటీ ఎంసీహెచ్‌లను గాంధీ, నిమ్స్‌లో ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్పొరేట్ ఆసుపత్రిలతో రాష్ట్రంలోని ప్రభుత్వాసుపత్రులు పోటీ పడుతున్నాయని పేర్కొన్నారు. 2014లో ప్రభుత్వాసుపత్రుల్లో డెలివరీలు 30శాతం ఉంటే, ప్రస్తుతం 70శాతం డెలివరీలు జరుగుతున్నాయని, గర్భిణులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, వైద్యుల పనితీరే దీనికి కారణమని, మాతా శిశు మరణాలు గణనీయంగా తగ్గించామన్నారు. ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌లో రాష్ట్రం దేశంలోనే నంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. ఎనీమియా బారి నుంచి రక్షించేందుకు జూన్ 14 నుంచి న్యూట్రిషన్ కిట్స్ అందించబోతున్నట్లు వివరించారు. నాడు పేదలు రొట్టెలు తింటే, ధనికులు అన్నం తిన్నారని ఇప్పుడు మొత్తం రివర్స్ అయిందని తెలిపారు.

**మంత్రి హరీశ్‌రావుకి ఫ్యాన్ అయ్యా: ఎస్.ఎస్ రాజమౌళి**



సిద్దిపేట అభివృద్ధి చూసినప్పటి నుంచి మంత్రి హరీశ్‌రావుకి తాను ఫ్యాన్ అయ్యానని దర్శకధీరుడు రాజమౌళి అన్నారు. బంజారాహిల్స్‌లో లిటిల్ స్టార్స్ అండ్ షీ ప్రైవేటు ఆస్పత్రి ప్రారంభోత్సవానికి చీఫ్ గెస్ట్‌గా హాజరైన ఆయన మాట్లాడుతూ.. సిద్దిపేటలో గతంలో చూసినప్పటికీ ఇప్పటికీ చాలా అభివృద్ధి జరిగిందని కొనియాడారు. నియోజకవర్గ అభివృద్ధిలో మంత్రి హరీశ్‌రావు కృషి తెలిశాక.. తాను మంత్రి అభిమానిగా మారానని చెప్పారు. రాష్ట్రాభివృద్ధికి సీఎం కేసీఆర్ సైతం నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

**తెలుగు జాతి ఖ్యాతిని ఆకాశానికెత్తిన రాజమౌళి..**

ఆసుపత్రి ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. బాహుబలితో తెలుగు సినిమాను దేశ వ్యాప్తం చేస్తే ఆర్ఆర్ఆర్‌తో విశ్వవ్యాప్తం చేశారని పేర్కొన్నారు. ఆర్ఆర్ఆర్ సినిమా ఆస్కార్ సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ.. రాజమౌళిని మంత్రి సత్కరించారు. భవిష్యత్తులో కూడా మరిన్ని మంచి సినిమాలు తీసి, విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

## గ్రూప్-1 పరీక్ష ప్రశాంతం

హైదరాబాద్, జూన్ 11 (మనం న్యూస్) : తెలంగాణ గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. అయితే.. ఈ సందర్భంగా పరీక్ష రాసిన అభ్యర్థులు మాట్లాడుతూ.. గతంలో గ్రూప్ 1 పరీక్ష కంటే ఈసారి పేపర్ ఈజీగా వచ్చిందని ఆయన అన్నారు. ఔటాఫ్ సబ్జెక్ట్ ప్రశ్నలు రాలేదన్నారు. పరీక్ష హాల్లో కూడా పకడ్బందీగా ఏర్పాట్లు చేశారని తెలిపారు. ఇన్విజిలేటర్ ఫోన్లను కూడా లోపలికి అనిమతించ లేదని అభ్యర్థులు తెలిపారు. ఇప్పుడు జరిగిన గ్రూప్ 1 లో ఎక్కువ మంది మంచి మార్కులు సాధించే అవకాశం ఉందని పరీక్ష రాసిన అభ్యర్థులు వెల్లడించారు. కాగా పేపర్ లీకేజీ నేపథ్యంలో గ్రూప్ 1 ప్రిలిమ్స్ను టీఎస్పీఎస్సీ రద్దు చేసింది. ఈసారి ఆఫ్లైన్ పద్ధతిలో, ఓఎంఆర్ విధానంలో పరీక్ష నిర్వహించాలని కమీషన్ నిర్ణయించింది. 503 గ్రూప్-1 పోస్టుల భర్తీకి గత ఏడాది ఏప్రిల్ 26న నోటిఫికేషన్ జారీ చేశారు. అక్టోబర్ 16న గ్రూప్ 1 పరీక్ష జరిగింది. 3,80,081 మంది అభ్యర్థులు దరఖాస్తు చేయగా 2,85,916 మంది అభ్యర్థులు హాజరయ్యారు. మెయిన్స్ పరీక్షలకు 25,050 మంది అభ్యర్థులను కమిషన్ ఎంపిక చేసింది. అభ్యర్థులు షూలు ధరించి రావొద్దని.. చెప్పులను ధరించే ఎగ్జామ్ సెంటర్లకు రావాలని అధికారులు సూచించారు. గోరింటాకు, టాటూలతో రావొవద్దని స్పష్టం చేసింది. వాచీలు కూడా అనుమతించమని కమిషన్ స్పష్టం చేసింది.

# ఎవరెన్ని కుట్రలు చేసినా మరోసారి సీఎం కేసీఆరే

- ఎదళిత, బిసి సంక్షేమంలో తెలంగాణ ప్రభుత్వం ఆదర్శం
- ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన ఎంఆర్‌పిఎస్ నాయకులు





దౌల్తాబాద్, జూన్ 11, మనం న్యూస్: ఎవరెన్ని కుట్రలు చేసినా తిరిగి మూడవసారి తెలంగాణలో సంఎఈ కేసంరీఆ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. దౌల్తాబాద్‌లోని ఎస్వీ ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర ఎంఆర్‌పిఎస్ నాయకులు డప్పు శివరాజ్ ఆధ్వర్యంలో నియోజక వర్గానికి చెందిన 200 మంది ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలు ఎంపి ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎంపి మాటాడుతూ దళితుల సంక్షేమం కోసం ఎన్నికల్లో మాట్లాడే నాయకులు, తర్వాత మర్చిపోవడం గత 70 ఏళ్లుగా చూస్తూనే ఉన్నామని, ఇచ్చిన హామీలు అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రజల గురించి, వారి స్థితిగతుల గురించి పూర్తి స్థాయిలో తెలిసిన వ్యక్తి సీఎం కేసీఆర్ అన్నారు. 70 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో దళితుల అభివృద్ధి గురించి మాట్లాడిన వారే తప్ప సీఎం కేసీఆర్‌లాగా అమలు చేసిన వారు ఎవరూ లేరన్నారు. దళితబంధు మీద ఎన్నో అనుమానాలు, దుష్ప్రచారం చేశారని, దశల వారీగా దిగ్విజయంగా అమలు చేసి దేశానికి స్ఫూర్తిగా నిలిపారన్నారు. ఉద్యమ నాయకులు డప్పు శివరాజ్ పార్టీలోకి రావడం శుభదాయకమన్నారు. రెండు సార్లు రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీ అదించారు, మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. సీఎం కేసీఆర్ అడుగుజాడల్లో పని చేస్తూ ప్రతి పనిని దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. మన పార్టీలోని సమస్యలు మనమే పరిష్కరించుకోవాలని, పూలు వేసే వారికన్నారాళ్లు వేసే వారు అధికంగా ఉంటారన్నారు. నిధులు మనం తెస్తే కొంతమంది తామే తెచ్చామని డబ్బా కొట్టుకుంటున్నారన్నారు. దుబ్బాక ఉద్యమాల గడ్డ అని, జిమ్మిక్కులు అవసరం లేదని, మనం నిజాయితీగా ముందుకు వెళ్దామన్నారు. రాష్ట్రాన్ని ఇతరుల చేతిలో పెడితే పిచ్చోడి చేతిలో రాయిలా మారుతుందన్నారు. నాడు కరువులో ఉన్న దౌల్తాబాద్ నేడు లారీల కొద్దీ ధాన్యం రాశులతో కళకళలాడుతుంది. తాగునీటి కోసం నాడు గ్రామాల్లో గొడవలు పెట్టుకునే వారని కానీ నేడు ఇంటింటికి మంచి నీరు అందుతుందన్నారు. కేవలం ఆరు నెలలు కష్టపడితే దుబ్బాక దశ మారుతుందని, సీఎం కేసీఆర్ మన ప్రాంత వ్యక్తి కాబట్టి దుబ్బాక అభివృద్ధికి పూర్తి స్థాయిలో సహకారం అందించడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రణం శ్రీనివాస్ గౌడ్, నాయకులు గుర్రాల శ్రీనివాస్, కరికె శ్రీనివాస్, ర్యాకం శ్రీరాములు, ఎంపిపి గజ్జల సాయిలు, సొసైటీ ఛైర్మన్ వెంకట్‌రెడ్డి, రైతు బంధు అధ్యక్షులు స్టీవెన్‌రెడ్డి, జెడ్పి కో ఆప్షన్ సభ్యులు రహీం, మండలకో ఆపషన్ సభ్యులు హైమద్, సర్పంచ్ కొమ్మెర పూజిత వెంకట్‌రెడ్డి, దార సత్యనారాయణ, యాదగిరి, జనార్ధన్, ఎంపిటిసిలు, లక్ష్మి మోహ న్‌రావు, యాదవరెడ్డి, వేమ శ్రీనివాస్, దేవేందర్‌రెడ్డి, వీర మ్మ మల్లేశం, గ్రామ పార్టీ అధ్యక్షులు ఉమ్మడి నర్సింహారెడ్డి, నాయకు లు అందె లిం గం, ఇప్ప దయాకర్, వనం రమేష్, పాల రవిందర్ గౌడ్ పాల్గొన్నారు.



## నేడు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో 3 కె రన్ పోటీలు



హుస్నాబాద్, జూన్ 11, మనం న్యూస్: తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నేడు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో 3 కె రన్ పోటీలను నిర్వహిస్తున్నట్లు హుస్నాబాద్ రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆకుల వెంకట్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులందరూ 3 కె రన్‌లో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ హాజరవుతారని ఆయన తెలిపారు. 3 కె రన్‌ను స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నుండి మొదలై అనభేరి చౌరస్తా నుండి ఆర్టీసీ డిపో నుండి తిరిగి వ్యవసాయ మార్కెట్ కార్యాలయంకు చేరుకోవాల్సి ఉంటుందన్నారు. 3 కె రన్ పోటీలలో గెలుపొందిన ముగ్గురు పురుషులకు, ముగ్గురు స్త్రీలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ నగదు బహుమతులను అందజేయడం జరుగుతుందన్నారు.

## జాడ లేని పంట నష్ట పరిహారం

- ఆందోళనలో అన్నదాతలు

మద్దూరు, జూన్ 11, మనం న్యూస్: ఇటీవల కురిసిన వడగండ్ల వర్షాలకు పంటలు మొత్తం నష్టపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. దీంతో రైతుల బాధను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ. 10 వేల నష్టపరిహారం అందిస్తామని ప్రకటించి. దీంతో రైతులు కాస్త ఊపిరి పీల్చుకొని ధైర్యంగా ఉన్నారు. అనంతరం రైతుల పంటలు సర్వే చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపించి 20 రోజులుగు గడుస్తున్నా ప్రభుత్వం నుండి ఇప్పటి వరకు రైతుల ఖాతాలోకి ఎలాంటి పంట నష్టపరిహారం అందలేదని ఉమ్మడి మద్దూరు, దూల్మిట్ట రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎంతో కష్టపడి కష్టనష్టాలకోర్చి పంటలు పండించగా ప్రకృతి వైపరీత్యానికి పంట నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకుంటుందని రైతులు ధైర్యంగా ఉన్నారు. కానీ ప్రభుత్వం వారికి ఇచ్చిన ధైర్యాన్ని ఆనందంగా మార్చేక్రమంలో అందించాల్సిన నష్టపరిహారం అందించకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంట నష్టపోయిన తమకు ఇప్పటికైనా ప్రభుత్వం తరుపున తగిన నష్టపరిహారం అందించి తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

## యువత భవితకు భరోసా



చిన్నకోడూరు, జూన్ 11, మనం న్యూస్: సిద్దిపేట విద్యాక్షేత్రంగానే కాకుండా ఉద్యోగా కల్పనలోనూ యువత భవితకు బంగారు భరోసాను కల్పిస్తుందని ఎంపిపి మాణిక్య రెడ్డి పేర్కొన్నారు. మంత్రి హరీ ష్‌రావు ఆధ్వర్యంలో సిద్దిపేట అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, నాడు విద్యకు దూరంగా ఉన్న సిద్దిపేట నేడు అన్నింటా ముం దుందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించ డంతోపాటు వారికి ఉద్యోగాలు కల్పిస్తూ మంత్రి హరీష్‌రావు వారి మదిలో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఈ నెల 13వ తేదీన సిద్దిపేటలో పోలీస్ కన్వెన్షన్ హాల్‌లో జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు. బిటెక్ కంప్యూటర్స్ సైన్స్, ఎంసిఏ, ఎంబిఏ, బి.కామ్ కంప్యూటర్స్, బిఎస్సీ కంప్యూటర్స్ చదివిన వారు ఈ జాబ్‌మేళాకు రావాల్సిందిగా కోరారు. డిగ్రీ పూర్తి చేసిన యువతకు కూడా ఈ అవకాశం ఉందని తెలిపారు. 15వ తేదీన ఐటి టవర్ ప్రారంభోత్సవం జరుగుతుందని, ఇందులో 700 మందికి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

## ముగిసిన గ్రామస్థాయి వాలీబాల్ టోర్నమెంట్



దౌల్తాబాద్, జూన్ 11, మనం న్యూస్: దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామంలో మాజీ జెడ్పిటిసి చిందం రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో గ్రామస్థాయి వాలీబాల టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్ ను రాజ్‌కుమార్ తన సొంత ఖర్చులతో నిర్వహించి క్రీడాకారులకు జెర్సీలు అందజేశారు. అనంతరం చిందం రాజ్‌కుమార్ మాట్లాడుతూ సూరంపల్లి గ్రామంలో క్రీడాకారులు వివాదాలు లేకుండా అందరూ క్రీడాస్ఫూర్తితో ముందుకు వెళ్లి రాష్ట్ర స్థాయిలో మంచి ప్రతిభ కనబరచాలన్నారు. ఈ టోర్నమెంట్‌ను విజయవంతం చేసిన క్రీడాకారులు, గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొల్లం స్వామి, కళాకారుడు శేఖర్, కెంబసారి నగేష్, బొల్లం రాజేష్, కెంబసారి శ్రీను, కెంబసరి మల్లేష్, బొల్లం అశోక్, అల్లిమల్లి శ్రీకాంత్, దండు భూపాల్, తోడంగి స్వామి, బొల్లం నరసింహులు, బొల్లం నరేష్, ప్రభాకర్, అరవింద్, అజయ్, ప్రశాంత్, గణేష్, స్వామి, బొల్లం రాజశేఖర్, బొల్లం ప్రవీణ్, జంగపల్లి విష్ణు, బొల్లం రాజేందర్, రాకేష్, శ్రీరాముల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మాజీ కేంద్ర మంత్రి ప్రకాష్ జవదేకర్ పర్యటన

- ఏర్పాట్లను పరిశీలించిన బొమ్మ శ్రీరాం
- బీజేపీ కార్యకర్తలందరూ తరలిరావాలి
- రాష్ట్ర హౌజ్‌ఫెడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరాం



కోహెడ, జూన్ 11, మనం న్యూస్: మహా జన్ సంపర్క్ అభియాన్ వికాస్ తీర్థ కార్యక్రమం సందర్భంగా మాజీ కేంద్రమంత్రి, ఎంపీ ప్రకాష్ జవదేకర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్‌కుమార్ మండలంలోని పెద్ద సముద్రాల గ్రామానికి నేడు వస్తు న్నట్లు రాష్ట్ర హౌజ్‌ఫెడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరాం చక్రవర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బీజేపీ నాయకులతో కలిసి ప్రెస్ మీట్ సభ స్థలాన్ని ఆయన ఆదివారం పరిశీలించారు. ఏర్పాట్లకు ఎలాంటి లోటు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని బీజేపీ కార్యక ర్తలకు ఆయన సూచించారు. ఎల్కతుర్తి టూ రామయంపేట జాతీయ రహదారి పనుల ను కూడా పరిశీలిస్తారని ఆయన తెలిపారు. కావున ప్రతి బీజేపీ కార్యకర్త తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపుని చ్చారు.ఆయన వెంట అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, కో–కన్వీనర్ జనగామ వేణుగోపాల్‌రావు, బీజేపీ మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం, ప్రధాన కార్యదర్శి జాలిగం రమేశ్, సముద్రాల బీజేపీ గ్రామ అధ్యక్షుడు దానబోయిన రమేశ్, నాయ కులు డా.అక్కు శ్రీనివాస్, కోమటి సత్యనారాయణ, గాజుల వెంకటేశ్వ ర్లు, తోట సమ్మయ్య, కోయ్యడ కార్తీక్, పెరుమాండ్ల భరత్, దానవేని రమేశ్, ఉప్పుల భాస్కర్, ఆకుల రాజు, అట్ల మహేశ్, దానవేని రాజ య్య, కానిచెట్టి బాలయ్య, తదితరులున్నారు.

## గొల్లపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ కార్యవర్గ నియామకం

- కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి కృషి చేయాలి
- దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలి



పెద్దపల్లి, జూన్ 11 (మనంప్రతినిధి) : ఏఐసీసీ మాజీ మంత్రి, ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశానుసారం కమాన్‌పూర్ మండలం కాంగ్రెస్ అధ్యక్షులు వైనాల రాజు ఆధ్వర్యంలో గొల్లపల్లి గ్రామ కాంగ్రెస్ కమిటి ఆదివారం ఎన్నుకున్నారు. గొల్లపల్లి గ్రామశాఖ అధ్యక్షునిగా బత్తుల అంజి, ఉపాధ్యక్షులు కనుకుంట్ల సదయ్య, ప్రధాన కార్యదర్శిగా చెరగొండ రాజేశం, ప్రచార కమిటి మేకల కుమార్, రైతు కన్వీనర్ జరిగి ఓదెలు, బి.సి సెల్ మేకల శ్రీను, ఆర్గనైజింగ్ సెక్రెటరీ చిగురు శ్రీనివాస్, కార్యదర్శి చలేంద్ర సతీష్ కుమార్, సంయుక్త కార్యదర్శి బత్తుల నర్సయ్యను ఎన్నుకోవడం జరిగింది. గొల్లపల్లి సర్పంచ్ షీలారపు అనిత మల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గాండ్ల మోహన్, జిల్లా కార్య దర్శి సయ్యద్ అన్వర్, కమాన్‌పూర్ మండలం మాజీ కోఆప్షన్ మెంబర్ అబ్దుల్ రఫీక్, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు మల్యాల తిరుపతి, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అక్సర్, పెంచికల్‌పేట్ సీనియర్ నాయకులు చప్పరి శేఖర్, కమాన్‌పూర్ గ్రామ అధ్యక్షుడు కొంతం శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొజ్జ సతీష్, మామిడి రాజు,బుర్ర సత్యం, కమాన్‌పూర్ మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ నాగపురి అజయ్, మొండయ్య, అరటి కొమురయ్య, పోసాని శ్రీనివాస్, చిటవేన సతీష్, జంగిలి రాజు, సిలారపు అనిల్, బత్తుల శివాజీ, నాగపురి కొమురయ్య,అక్కటి సదయ్య, చిటవేన సతీష్, రవి, మధు, మల్లేష్, సతీష్, మేకల శ్రీనివాస్, నాగపూరి శంకరయ్య, కాంతయ్య, పెద్ద సంఖ్యలో గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఆసరా పింఛన్ డబ్బులు రాక లబ్ధిదారుల ఇక్కట్లు

- ఆధార్‌మ్యాప్డ్‌పై అవగాహన లేని బ్యాంకర్లు
- విసిగి వేసారిపోతున్న లబ్ధిదారులు

వీణవంక, జూన్ 11 (మనంన్యూస్): తెలంగాణ రాష్ట్రప్రభుత్వము గత సంవత్సరం ఆగష్టు నెలలో అర్హులైన లబ్ధిదారులకు మంజూరుచేసిన కొత్త ఆసరాపించన్‌ల డబ్బులు రాక లబ్ధిదారులు మనోవేదనకు గురవుతున్నారు. ప్రతి నెల బ్యాంకుల చుట్టూ డబ్బులు పడ్డాయా అని తిరుగుతున్నారు. కానీ అకౌంట్‌లో డబ్బులు పడకపోవడంతో మున్సిపల్ , గ్రామపంచాయతీ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. అకౌంట్‌కు ఆధార్ మ్యాపింగ్‌లేదని ఆధార్ అప్‌డేట్ చేసుకోవాలని చెప్పడంతో అమాయకమైన లబ్ధిదారులు ఆశతో పించన్ వస్తే నిత్యావసరాలు తీర్చుకోవచ్చని మీ–సేవా చుట్టూ తిరుగుతూ గంటల తరబడి వేచి ఉండి ఆధార్ అప్‌డేట్ చేసుకున్నా కూడా వచ్చే నెల ఆపై వచ్చె నెలలో కూడా అకౌంట్ లో డబ్బులు పడక లబ్ధిదారులుఅయోమయంలో పడుతున్నారు. కార్యాలయాల్లో పించన్ స్టేటస్ చూసుకుంటే అకౌంట్‌లో డబ్బులు పడుతున్నట్లు కనబడుతుందని చెప్తున్నారని తీరా బ్యాంకుకు పోయి అకౌంట్‌లో ఆసరాపించన్ డబ్బులు పడ్డాయా అంటే పడలేదని బ్యాంకులో చెప్పడంతో చివరకు జిల్లా గ్రామీణాభివృద్ధి కార్యాలయానికి వెళ్లి వాళ్ల గోడు వెళ్లబోసుకుంటే ఎన్‌పిసి ద్వారా ఆధార్ అప్‌డేట్ చేసుకొండి తప్పకుండా అకౌంట్‌లో డబ్బులు పడుతాయని చెప్తున్నారని, బ్యాంకులో ఆధార్ మ్యాపింగ్ ద్వారా అప్‌డేట్ చేయండి అంటే ఇంతకుముందే మీ ఆధార్ అప్‌డేట్ చేశామని బ్యాంకు ఉద్యోగులు నిర్లక్ష్య సమాధానం చెప్తున్నారని , అలాగే ఎన్‌పిసిఐ అంటే మాకు తెలువదని చెప్పడం విడ్డూరంగా ఉందని, ఏమి చేయాలో తెలియక లబ్ధిదారులు మానసికంగా కృంగిపోతున్నారు. ఇప్పటికైనా బ్యాంకు మేనేజర్లు గాని ఉద్యోగులు గాని ఎన్‌పిసిఐపై అవగాహన ఏర్పర్చుకొని లబ్ధిదారులకు ఆధార్‌మ్యాప్డ్ సమస్య తీర్చాలని,అలాగే ప్రభుత్వము కూడా స్పందించి బ్యాంకర్లపై ఒత్తిడి తెచ్చి లబ్ధిదారులకు అకౌంట్‌లో ఆసరాపించన్ డబ్బులు పడేలాచూడాలని కోరుతున్నారు.

## ఏన్కూరు నూతన తహసీల్దారుగా ఎండి ముజాహిద్

- బాధ్యతలు స్వీకరణ



ఏన్కూరు, జూన్ 11(మనం న్యూస్): ఏన్కూరు తహసిల్దారుగా ఎండి ముజాహిద్ నియమితులయ్యారు. కలెక్టర్ ఉత్తర్వుల మేరకు ఆయన ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ముజాహిద్ వేంసూరు మండల తహసీల్దారుగా పనిచేస్తూ ఇక్కడకు బదిలీపై వచ్చారు. కాగా ఇక్కడ పనిచేస్తున్న తహసిల్దార్ ఖాసిం లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడటంతో ఉన్నతాధికారులు ఆయన్ని సస్పెండ్ చేశారు

## ఉచిత లయన్స్ విజన్ సెంటర్ ప్రారంభం



హుస్నాబాద్, జూన్ 11, మనం న్యూస్ : హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోని మల్లెచెట్టు చౌరస్తా వద్ద ఉచిత లయన్స్ విజన్ సెంటర్‌ను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ఆదివారం లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షుడు పూదరి దత్త గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో ఉచిత కంటి పరీక్షలు చేయబడునని ఆయన తెలిపారు. కంటి లో శుక్లాలున్న వారికి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు రేకుర్తి కంటి ఆసుపత్రి కరీంనగర్‌లో నిర్వహించడం జరుగుతుంద న్నారు. వీరికి ఉచిత రవాణా, భోజన వసతులు కూడా కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ విజన్ కేర్ అధ్యక్షుడు లయన్ మాదర్ ఖాన్, లయన్ షకీల్, లయన్ తమ్మనవేని రవీందర్, రామకృష్ణ, తదితరులున్నారు.

## కేంద్రం ప్రకటించిన మద్దతు ధరలతో రైతులకు ఆర్థిక చేయూత

- బిజేపి బూత్ అధ్యక్షుడు కర్రె నానియాదవ్



వీణవంక, జూన్ 11 (మనం న్యూస్) : కేంద్ర ప్రభుత్వ ము ఈ ఏడాది ఖరీఫ్ పంటకు ప్రకటించిన కనీస మద్దతుధర లతో రైతులకు ఆర్థిక చేయూత లభిస్తుందని మండలంలోని మ ల్లరె డ్డిపల్లి గ్రామ భారతీయ జన తాపార్టీ 93వ బూత్ అధ్యక్షు డు కర్రెనాని యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రైతులుఆరుగాలం కష్టపడి పండించిన పంటకు కేంద్రం ప్రభుత్వం కనీస మద్దతు ధర పెంచడం హర్షనీయమని అన్నారు. సాధారణ ధాన్యంకు కనీస మద్దతు ధర క్వింటాల్‌కు 2040 రూపాయల నుండి 2183, ఏ గ్రేడ్ ధాన్యానికి 2063 నుంచి 2203, కందులు 6,600 మద్దతు ధర నుంచి 7000రూపాయలు,పెసర్లు 7755 నుంచి 8,558 రూపాయలు, మినుములు 6600నుంచి 6950 వరకు, రాగులు 3578 నుండి 3846 వరకు సజ్జలు 2350 నుంచి 2500 రూపాయలు పెంచడం జరిగిందని దీంతో రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అన్నారు.రైతు లకు సబ్సిడి ద్వారా ఎరువులు అందిస్తూ వ్యవసాయ రంగ అభివృద్ధికి మోడీ ప్రభుత్వము ఎంతో కృషి చేస్తుంద న్నారు.

## దేశ ఆర్థిక వ్యవస్థను కాపాడడం కోసం 500 నోటును కూడా రద్దు చేయాలి



వీణవంక– జూన్ 11 (మనంన్యూస్) భారతదేశ ఆర్థిక వ్యవస్థను కాపాడడంకోసం 500 రూపాయల నోటును కూడా రద్దు చేయాల్సిన అవసరం ఎంతో ఉందని బ్యాంకింగ్‌రంగ నిపుణులు సబ్బని రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2000 రూపాయల నోటు రద్దు వల్ల దేశంలో నల్లధనం ప్రవాహాన్ని అడ్డుకున్నట్లు అయిందని ,అలాగే 500 రూపాయల నకిలీ నోట్లు దేశంలో 14శాతం మేర చలామణి అవుతున్నట్లు సాక్షాత్తు రిజర్వ్‌బ్యాంకుఆఫ్‌ఇండియా తెలిపింద ని, 500 రూపాయల నోట్ల రద్దుతో నకిలీ కరెన్సీకి చెక్ పెట్టడంతో పాటు నల్లధనం నిల్వలను అరికట్టినట్లవుతుం దన్నారు. ప్రస్తుతం డిజిటల్ చెల్లింపులు చాలా పారదర్శకంగా సాగుతున్నాయని పన్ను చెల్లింపుదారుల సంఖ్య గణనీయంగా పెరిగిందని అన్నారు.

# ప్రశాంతంగా గ్రూప్ వన్ పరీక్ష

- పగడ్బందీగా పోలీసుల తనిఖీలు
- సెంటర్ల వద్ద పోలీసుల బందోబస్తు
- పరీక్ష రాస్తున్న ఎస్సై లను క్షుణ్ణంగా తనిఖీలు చేసిన అధికారులు
- జిల్లా వ్యాప్తంగా 14 సెంటర్లు 3409 నుండి అభ్యర్థులు
- 1079 మంది గైర్హాజరు 2333 మంది హాజరు








జనగామ, జూన్ 11, మనం ప్రతినిధి : గతంలో జరిగిన గ్రూప్ వన్ ప్రిలిమినరీ పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజ్ కావడంతో ఆదివారం నిర్వహించిన గ్రూప్ వన్ ప్రిలిమినరీ పరీక్ష కోసం పకడ్బందీ చర్యలు చేపట్టి ప్రశాంతంగా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 14 సెంటర్లలో 3409 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 1079 అభ్యర్థులు గైర్ హాజరు కాగా 2333 మంది అభ్యర్థులు హాజరై ప్రశాంతంగా పరీక్షలు రాశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆదివారం ఉదయం 8.15 నుండి 10:15 వరకు అభ్యర్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించారు. కాగా కొన్ని సెంటర్లలో ఆలస్యమైన అభ్యర్థులకు అనుమతి ఇవ్వకపోవడంతో వెనక్కి వెళ్లిపోయారు. పరీక్షా సెంటర్లో వద్ద పోలీసుల బందోబస్తు నిర్వహించి అభ్యర్థనను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి లోనికి పంపించారు. అభ్యర్థుల వద్ద ఎలక్ట్రానిక్ వస్తువులు, షూలు, బెల్టులు విప్పించి పరీక్షా కేంద్రంలోకి పంపించారు. గ్రూప్ వన్ పరీక్షా కేంద్రాలను జనగామ జిల్లా అదనపు కలెక్టర్లు కేంద్రాలను తనిఖీ చేసి పకడ్బందీ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు హుకుం జారీ చేశారు . సంబంధిత అధికారుల సమన్వయంతో ఆదివారం నిర్వహించిన గ్రూప్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ ఏం జరగకపోవడంతో పరీక్ష రాసిన అభ్యర్థులు ఊపిరిపించుకున్నారు. జనగామ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ నిర్వహించి పకడ్బందీ చర్యలు చేపట్టారు. పరీక్షా కేంద్రాలను జనగామ సిఐ ఎల్లబోయిన శ్రీనివాస్, నర్మెట్ట సిఐ నాగబాబు ప్రతిక్షణం తనిఖీ నిర్వహించి అధికారులను అప్రమత్తం చేశారు.

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష



మల్హర్, జూన్ 11, మనం న్యూస్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం నాడు నిర్వహించిన గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ పరీక్షా కేంద్రాలను సందర్శించారు. భూపాలపల్లి లోని మాంటిస్సోరీ స్కూల్, జెట్పిహెచ్ఎస్, చెల్పూర్ లోని జెట్పిహెచ్ఎస్ లో నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాలను కలెక్టర్, ఎస్పీ పరిశీలించి సంబంధిత అధికారులను పరీక్షలు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు.

## రేపు పోలీస్ గ్రీవెన్స్ రద్దు

వరంగల్, జూన్ 11, మనం న్యూస్ : నేడు అనగా 12-06-23 రోజున వరంగల్ కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించబడే పోలీస్ గ్రీవెన్స్ (ప్రజావాణి) ను అనివార్యకారణాలతో పోలీస్ రద్దు చేస్తున్నట్లు గా వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ ప్రకటించారు. కావున నేడు ఎవరు తమ ఫిర్యాదులను అందజేసేందుకు పోలీస్ కమిషనరేట్ కార్యాలయమునకు రావద్దని పోలీస్ కమిషనర్ ఓ ప్రకటనలో తెలియజేసారు.

## కుసుమ జగదీష్ మృతిపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే నరేందర్



వరంగల్ శివనగర్, జూన్ 11, మనం న్యూస్ : ములుగు జిల్లా బిఆర్ఎ స్ పార్టీ అధ్యక్షుడు, ములుగు జిల్లా పరిషత్ చైర్మన్ సోదరుడు కుసుమ జగదీ ష్ అకా ల మరణం పట్ల ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ తీవ్ర దిగ్భ్రాంతిని సంతాపాన్ని తెలిపారు. ములుగు జెడ్పి ఎన్నికల్లో ఎమ్మెల్యే నరేందర్ ఇంచార్జ్‌గా వ్యవహరించినప్పుడు జగదీష్‌తో కలిసి ఉన్న రోజులను గుర్తు చేసుకొని ఒక మంచి మిత్రుడిని కోల్పాయానని ఎమ్మెల్యే కన్నీరు పెట్టుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు ఆత్మస్థైర్యాన్ని కల్పించాలని భగవంతున్ని ప్రార్థించారు.

## నావికదల అగ్నివీర్‌కి ఎంపికైన సైనిక డిగ్రీ విద్యార్థి



నర్సంపేట, జూన్ 11, మనం న్యూస్ : వరంగల్ రూరల్ జిల్లా ఖానా పూరం మండలం అశోకనగర్ గిరిజన సంక్షేమ సైనిక డిగ్రీ కళాశా లలో బిఎసి ప్రథమ సంవత్సరం చదువు తున్న విద్యార్థి చెన్నూరు అదర్శ్ తండ్రి ఉపేందర్ రావు నావికదల అగ్నివీర్ ఫేస్1 07/02 /2023 హైదరాబాద్ లో నిర్వహించిన రాత పూర్వక పరీక్షలో ఉత్తీర్ణలై ఫేస్2కి ఎంపిక అవ్వడం జరిగింది. 14/04/ 2023 చెన్నై లో నిర్వహించిన ఫేస్2 పరీక్షలో కూడ ఉత్తీర్ణత సాధించి నావికదల ఎంపిక అవ్వడం జరిగింది. ఈ విద్యార్థి ని డైరెక్టర్ కల్నల్ ఎడ్ల శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ శేరి కుమార్, అధ్యాపక, అధ్యాపకేతర బందం, విద్యార్థులు అభినందించారు. ఈ అభినందన కార్యక్రమమంలో విద్యార్థి యొక్క తల్లిదండ్రులు పాల్గొని తమ కుమారుడు నావికదల అగ్నివీర్ అకాడమీ నుంచి ఎంపిక అయినందున సంతోషం వ్యక్తం చేసారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 2కే రన్

నకిరేకల్, జూన్ 11, (మనం న్యూస్): తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో బాగంగా నకిరేకల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమ వారం రోజు ఉదయం 6 గంటలకు నగేష్ హోటల్ దగ్గర ఉన్న బైపాస్ వద్ద నుండి నకిరేకల్ సెంటర్ వరకు 2 కే రన్ నిర్వహించడం జరుగుతుంది కావున యువతి ,యువకులు ,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని నకిరేకల్ రూరల్ సీఐ రాఘవ రావు తెలిపారు.

## ములుగు జిల్లా జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ మృతి



ములుగు, జూన్ 11, మనం న్యూస్ : భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు, ములుగు జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్ ఆకస్మికంగా మతి చెందారు. హన్మకొండలోని స్నేహనగర్‌లోని తన నివాసంలో ఆదివారం ఉదయం వాష్‌రూమ్‌కు వెళ్లి అక్కడే కుప్ప కూలిపోయారు. ఎంత సేపటికి ఆయన బయటకు రాకపోవడంతో కుటుంబ సభ్యులు చూడగా ఆయన శరీరం నల్లగా మారిపోవడం గమనించా రు. వెంటనే ములుగు రోడ్‌లో ఉన్న ఒక ఆసుపత్రికి తరలించారు. కాగా, వైద్యులు సీపీఆర్ చేసినా ఆయనలో ఎలాంటి కదలిక రాలేదు ఆయన గుండెపోటుతో మరణించినట్లు వైద్యులు ప్రకటించారు. దీంతో జగదీశ్ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఇంతకుముంది ఏప్రిల్ లో కూడా జగదీశ్‌కు ఛాతినొప్పి వచ్చింది ఆ సమయంలో పక్కనే ఉన్న భార్య రమాదేవి సీపీఆర్ చేసి వెంటనే ఆసుపత్రికి తరలించారు దీంతో జగదీశ్ ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు కానీ, ఈ సారి మాత్రం బాత్రూంలో పడిపోవడం.. సీపీఆర్ చేసేంత సమయం లేకపోవ డంతో జగదీశ్ ప్రాణాలను కాపాడలేకపోయినట్లు కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగా ణ ఉద్యమ సమయంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో కుసుమ జగదీశ్ కీలక నాయకుడిగా వ్యవహరించారు అన్నీ తానై ముందుండి ఉద్యమంలో ఎంతో మందిని నడిపించారు. ఏపీపీఆ ర్ఎఫ్ సభ వరంగల్‌లో జరిగిన పృుడు కొంత మంది అగంత కులు వేదికను పేల్చేస్తామని బెదిరించారు ఆ సమయంలో వేదిక మెట్లపై కూర్చొని ధైర్యంగా కాపలా కాసిన వ్యక్తిగా జగదీశ్‌ను గుర్తుంచు కుంటా రు. ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత ఆయన బిఆర్ఎస్ పార్టీలో జాయిన్ అయ్యారు. ములుగు జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడిగా, జెడ్పీ చైర్మన్‌గా కొనసాగు తున్నారు. ఇటీవల మంత్రి కేటీఆర్ ములుగు పర్యటనలో జగదీశ్ అన్నీ తానై చూసుకున్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని ఇల్లు లేదు !

- బిఆర్ఎస్ నాయకులు కోట రవి గౌడ్, పుట్టపాక శ్రీనివాస్



మల్హర్, జూన్ 11, మన న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో నివసిస్తున్న ప్రతి కుటుంబానికి బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందని ఇల్లు అంటూ లేదని మంథని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుట్టపాక శ్రీనివాస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కోట రవి గౌడ్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం నాచారం గ్రామంలో ఆదివారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉన్న బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ మంథని బిఆర్ఎస్ పార్టీ నియోజక వర్గ ఇంఛార్జి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ సహకారంతో ఈ నియోజకవర్గంలో వివిధ సంక్షేమ పథకాలు అందని ఇల్లు అంటూ లేదని కొనియాడారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతు బంధు, రైతు బీమా, గీత, బీడీ, ఒంటరి మహిళలకు వికలాంగులకు పెద్ద మొత్తంలో పెన్షన్ అందజేయడం లాంటి పథకాలు, రైతుకు 24 గంటల నాణ్యమైన విద్యుత్తు సరఫరా, వినియోగదారులకు కటింగ్ లేని నిరంతర విద్యుత్ సరఫరా లాంటి అనేక పథకాల అమలుతో తెలంగాణ రాష్ట్రం వైపు దేశంలోని అనేక రాష్ట్రాలు చూస్తు న్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పథకా ల్లో దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా సగం వరకు కూడా అమలు కావడం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాచారం గ్రామ సర్పంచ్ కాసాని రామయ్య, కాసాని శ్రీశైలం, పిఎసిఎస్ డైరెక్టర్ సర్వి నాయక్, నాయకులు సుధాకర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

### కుసుమ జగదీశ్ మృతదేహానికి

## నివాళులర్పించిన మంత్రి ఎర్రబెల్లి



ములుగు, జూన్ 11, మనం న్యూస్ : హఠాన్మరణం చెందిన ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, జెడ్పీ చైర్మెన్ కుసుమ జగదీశ్ స్వంత గ్రామం ములుగు జిల్లా అడవి మల్లంపల్లి కి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావి వెళ్ళి కుసుమ జగదీశ్ పార్థీవ దేహం పై పుష్ప గుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించి, నివాళులర్పించి తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులను మంత్రి ఓదార్చి వారికి ధైర్యం చెప్పి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. జగదీష్ తో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ములుగు జిల్లా పరిషత్ చైర్మన్, కుసుమ జగదీష్ హఠాన్మరణం బాధాకరమని రాష్ట్ర గ్రామీణాభివద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. నిన్న మొన్నటి వరకు కలివిడిగా తిరిగిన జగదీష్ మరణం తనకు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది అన్నారు. వారి మతి తనకు తీవ్ర ఆవేదన కలిగించిందన్నారు. తెలంగాణ ఉద్యమ కారుడిగా నాటి ఉద్యమంలో జగదీష్ చురుకైన పాత్ర పోషించారన్నారు. ములుగు జిల్లా పార్టీ అధ్యక్షుడుగా, జిల్లా పరిషత్ చైర్మన్ గా జగదీష్ నన్ను కలిసినప్పుడల్లా ములుగు ప్రాంత అభివద్ధికి కావాల్సిన నిధుల గురించే అడిగేవారని గుర్తు చేసుకున్నారు. నేడు మంత్రి కేటీఆర్ వస్తున్నారని చెప్పారు. సీఎం కేసీఆర్ కూడా ఏదో ఒక సమయంలో వస్తారని అన్నారు. వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.

## లింగంపల్లి బొడ్రాయి దుర్గమ్మ పండుగలో పాల్గొన్న సంగపురం ఇందిర



చిల్పూర్, జూన్ 11, మనం న్యూస్ : చిల్పూర్ మండలం లింగంపల్లి గ్రామంలో బొడ్రాయి దుర్గమ్మ పండుగ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్ ఆహ్వానం మేరకు టిపిసిసి ప్రధాన కార్యదర్శి స్టేషన్గ న్పూర్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఇంచార్జ్ సింగపురం ఇందిర వారి నివాసానికి చేరుకు న్నారు. వారితోపాటు కాంగ్రెస్ పార్టీ జనగాం జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి, జనగాం జిల్లా కిసాన్ సెల్ వైస్ చైర్మన్ యాదవ రెడ్డి, జిల్లా కార్యదర్శి దుర్గా ప్రసాద్, సోషల్ మీడియా నియోజకవర్గ కో ఆర్డినేటర్ రాజ్ కుమార్, ఎస్టీ సెల్ నాయకులు ఉమ్లా నాయక్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు లక్ష్మయ్య, సీనియర్ నాయకులు సదానందం గౌడ్, లింగాల ఘన్పూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంపత్, మండల నాయకులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ బొడ్రాయి పండుగ కార్యక్రమంలో పాల్గొన్న సిగపురం ఇందిర



చిల్పూర్, జూన్ 11, మనం న్యూస్ : చిల్పూర్ మండలం లింగంపల్లి గ్రామంలో బొడ్రాయి దుర్గమ్మ పండుగ సందర్భంగా మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు గాజుల రజిని ఆహ్వానం మేరకు టిపిసిసి ప్రధాన కార్యదర్శి స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఇంచార్జ్ సింగపురం ఇందిర ఆదివారం వారి నివాసానికి విచ్చేశారు. వారితోపాటు కాంగ్రెస్ పార్టీ జనగాం జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీశ్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి, జనగాం జిల్లా కిసాన్ సెల్ వైస్ చైర్మన్ యాదవ రెడ్డి, జిల్లా కార్యదర్శి దుర్గా ప్రసాద్, సోషల్ మీడియా నియోజకవర్గ కో ఆర్డినేటర్ రాజ్ కుమార్, ఎస్టీ సెల్ నాయకులు ఉమ్లా నాయక్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు లక్ష్మయ్య, సీనియర్ నాయకులు సదానందం గౌడ్, లింగాల ఘన్పూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంపత్, మండల నాయకులు పాల్గొన్నారు

## జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ మృతి పట్ల సంతాపాన్ని తెలియజేసిన ఎమ్మెల్యే సీతక్క



ములుగు, జూన్ 11, మనం న్యూస్ : ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీష్ మతి పట్ల ములుగు ఎమ్మెల్యే దనసరి అనసూర్య (సీతక్క) తన సంతాపాన్ని తెలియజేశారు. ఆదివారం హన్మకొండ అరా వైద్యశాల యందు ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీశ్ గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించగా వారి మరణ వార్త విన్న ఏఐసిసి జాతీయ మహిళ ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే దనసరి అనసూర్య (సీతక్క) తీవ్ర దిగ్భ్రాంతికి గురై హుటాహుటిన అజారా వైద్యశాలకు చేరుకున్నారు. వారి మతి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అని వారి మతికి తన సంతాపాన్ని తెలియజేశారు. సీతక్క తో పాటు ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సింగపురం ఇందిర



రఘునాథపల్లి, జూన్ 11, మనం న్యూస్ : రఘునాథపల్లి మండలం లోని వైఎస్ఆర్ గార్డెన్ లో జనగాం జిల్లా జవహర్ బాల్ మంచ్ చీఫ్ కోఆర్డినేటర్ ఎడ్ల భాస్కర్ భార్గవి వివాహ రిసెప్షన్ కు టిపిసిసి ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారితోపాటు జనగాం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లింగాల జగదీశ్ రెడ్డి, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు లింగాజి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దిలీప్ రెడ్డి, రఘునాథపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, మండల ఉపాధ్యక్షులు గగులోత్ కొమురెల్లి, లింగాల గణపురం మండల అధ్యక్షులు శివకుమార్, మండల ప్రచార కార్యదర్శి ఆంజనేయులు, మండల కార్యదర్శి భీమరాజు, నవాబ్ పేట గ్రామ శాఖ అధ్యక్షులు సదానందం గౌడ్, మండల నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు

## మల్లారం గ్రామ మహిళ అధ్యక్షురాలిగా గుగులోతు నిర్మల



మల్హర్, జూన్ 11, మనం న్యూస్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలంలోని మల్లారం గ్రామ మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా గుగులోతు నిర్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మాజీ జెడ్పిటిసి, మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కొండ రాజమ్మ సమ్మయ్య తెలిపారు. మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మల్లారం గ్రామంలో మహిళ కమిటీ వేయడం జరిగిందని కొండ రాజమ్మ తెలిపారు. ఉపాధ్యక్షురాలు శీలం సార మ్మ, ప్రధాన కార్యదర్శి కడారి రజిత, కోశాధికారి నక్క తిరుమ ల, సంయుక్త కార్యదర్శి సింగినవేన స్వప్న, ప్రచార కార్యదర్శి ముక్కర వేన స్వప్న, గౌరవ అధ్యక్షురాలు గిరినే భాగ్యమ్మ, అధికార ప్రతినిధి పిట్టల స్వరూప, సలహాదారులు మీసాల రజిత, ముఖ్య సలహాదారులు పల్నాటి శారద ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా భూక్య కమల, చేద రాజేశ్వరి, మారపాక రాజేశ్వరి, మంతెన సరోజన, మంత్రి రాజమని, మాధారపు ప్రియాంక, అవిర్నేని సుమలత, అవిర్నేని అనసూయ, వేముల గట్టమ్మ, కర్నెపల్లి గీత, మంతెన కవితను నియమించినట్లు కొండ రాజమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలు భూక్య గోపి నాయక్, భూక్య నరసింహ నాయక్ భూక్య కమల కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసి అవిర్నేని ప్రకాష్ రావు, నెరడిగొమ్మ రాజేశ్వరరావు, అధ్యక్షులు, లింగన్నపేట మొరలి, గిర్నేని రాజేశ్వరరావు, పొలాసాని రవీందర్ రావు, భూక్య రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన రహదారి



నడిగుడెం, జూన్ 11 మనం న్యూస్ః మండల పరిధిలోని వేణుగో పాల పురం నుండి రామచంద్ర పురం ఎక్స్‌రోడ్డు వరకు వెళ్లే ప్రధాన రహదారి లోతైన గుంతలు ఏర్పడంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు సంబంధిత అధికారులకు పరిస్థితిని వివరించిన స్పందించటంలేదని, అక్కడి ప్రజలు వాపోతున్నారు. రానున్న వర్షకాలంలో గుంతలలో నీరు చేరి అటుగా వెళ్లే వాహనదారులు కింద పడి ప్రమాదాలకు గురి అయ్యే అవకాశం ఉందని, వెంటనే సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు.

## 2కె రన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

తుంగతుర్తి, జూన్ 11 మనం న్యూస్ః రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో సందర్భంగా నిర్వహించే 2కె రన్ కార్యక్రమం విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు గాదరి కిషోర్‌కూమార్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. ఈ నేపథ్యంలో మండల పరిధిలోని బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గోనాలని కోరారు.

## పేదలకు చేయూతనిచ్చేందుకు రెడీ

- టు సర్వ్ ఫౌండేషన్ కృషి: పెద్ది శంకర్ గౌడ్



ఎల్బీనగర్, జూన్ 11 (మనం న్యూస్) : పేదలకు చేయూతనిచ్చేందుకు రెడీ టు సర్వ్ ఫౌండేషన్ ఎల్లప్పుడు ముందుంటుంద ని ఆ సంస్థ చైర్మన్ పెద్ది శంకర్ గౌడ్ అన్నారు.ఆదివారం నిలోఫర్ ఆసుపత్రి వద్ద రోగులకు, రోగుల బంధువులకు అన్నదానం చేశారు. ఆయన మాట్లాడుతూ రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ ద్వారాగత పదేళ్లుగా అనేక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలలో ఉన్న రోగులకు, వారి బంధువులకు నిత్యాన్నదానం చేయాలని సంకల్పించి, నిత్య అన్నదానానికి శ్రీకారం చుటాట్టమని తెలిపారు.దాదాపు 500 మందికి అన్నదానం చేసినట్లు తెలిపారు.డా మదురెడ్డి ఆర్థోపెటిక్స్ మాట్లాడుతూ నిలోఫర్ ఆసుపత్రి కి వచ్చే రోగులకు , వారి వెంట వచ్చే సహాయకులు మరి ఎంతో మందికి మన రెడి టూ సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇలా ప్రతి ఆదివారం ఫుడ్ పంచడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా రాజేష్ ,సినీ హీరో విజయ భాస్కర్ , జూనియర్ పవన్ కళ్యాణ్ సీఈఓ ఆఫ్ ట్యూషన్ పుసీన్ భాగ్యరాజ్, ప్రకాష్, శివ నేత ,నితిన్ ప్రవీణ్ గుప్త,బీటీ నాయుడు ,మోహంతు నితిన్, లక్ష్మణ్ పిఆర్వో నరేంద్ర, మహేష్ పాల్గొన్నారు.

## 52 రోజుకు చేరిన రిలే దీక్షలు



మునుగోడు జూన్ 11(మనం న్యూస్ ) మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో ఫార్మా కంపెనీకి వ్యతిరేకంగా చేపట్టిన రిలే దీక్షలు ఆదివారం నాటికి 52వ రోజు కు చేరుకున్నాయి. ఈ దీక్షలకు యాదవుల సంఘం రాధిక ఎల్లమ్మ మహిళా సంఘాలు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫార్మా కంపెనీ రద్దు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫార్మా వ్యతిరేక కమిటీ అధ్యక్షులు ఎంపీటీసీ భీమనపల్లి సైదులు, గ్రామఫార్మా వ్యతిరేక కమిటీ సభ్యులు నందిపాటి వెంకన్న, చింతల నవీన్, వంగూరి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ కుల సంఘ ఎన్నిక



నల్లబెల్లి, జూన్ 11, మనం న్యూస్ : నల్లబెల్లి మండల కేంద్రం లో ముదిరాజ్ కుల సంఘ అధ్యక్షునిగా పాండవుల రాంబాబు పెదమ్మ గుడి ఆవరణలో జరిగినటువంటి ముదిరాజ్ కుల సంఘం ఎన్నికలలో గెలుపొం దారు మరియు ఉపాధ్యక్షుడు పిట్టల ప్రవీణ్, కోశాధికారి గుండాల కుమార్ స్వామి, కార్యదర్శిగా జక్కుల కుమారస్వామి, ఎన్నుకోవడం జరిగింది. ఎన్నిక అనంతరం పాండవుల రాంబాబు మాట్లాడుతూ కుల సంఘ అభివద్ధికి పాటుపడతానని ఎవరికి ఎటువంటి ఆపద వచ్చిన ఆదుకుంటానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జక్కుల సాంబయ్య, పెండ్యాల నరసయ్య, మేకల రాజయ్య, మేకల కుమారస్వామి, గొర్రె రమేష్, బొడిగె సమ్మయ్య, ఎడ్ల రాజేందర్, బండి సదయ్య, పండుగ మధుకర్, రెడ్డి రాజన్న, రావుల కోటి, పిట్టల రమేష్, కూన మధు రెడ్డి సమ్మలు, జక్కుల రవి మరియు కుల సంఘ పెద్దలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి గంగుల



కరీంనగర్, జూన్ 11 (మనం న్యూస్)ః కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని 21, 25వ డివిజన్లలో పలు అభివృద్ధి పనులను రాష్ట్ర బిసీ సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, నగర మేయర్ వై.సునీల్‌రావుతో కలిసి ఆదివారం భూమి పూజ చేసి ప్రారంభించారు. మొదటగా 25 వ డివిజన్ కిసాన్‌నగర్ లో కార్పోరేటర్ ఎడ్ల సరిత అశోక్ తో కలిసి నగరపాలక సంస్థ 60 లక్షల రూపాయల సాధారణ నిధులతో కిసాన్ నగర్ వివిధ ప్రాంతాల్లో చేపట్టిన ఎస్ డబ్లుజీ డ్రైనేజీ, సిమెంట్ ప్యాచ్ వర్కు పనులను భూమి పూజ చేసి ప్రారంభించారు. అనంతరం 21 వ డివిజన్ సీతారాంపూర్ ఎస్ఆర్ నగర్ లో 1.5 కోట్ల రూపాయల సాధారణ నిధులతో మంచి నీటి సరఫరా పైపులైన్, డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులకు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ దేశంలోనే గొప్ప రాష్ట్రం గా అభివృద్ధి చెందిందన్నారు. సమైక్య రాష్ట్ర ప్రభుత్వ పాలనలో నగరం లోని శివారు ప్రాంతాల కాలానీలు అభివృద్ధి కి నోచుకోక చాలా సమస్యలు తిష్ట వేసాయన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చాక కరీంనగర్ నగరపాలక సంస్థలో వేల కోట్లతో అభివృద్ధి పనులు కొనసాగుతు న్నాయన్నారు. తెలం గాణ రాష్ట్ర ప్రజల ప్రయోజ నాల కోసం కెసిఆర్ దేశంలో ఎక్కడ లేని అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ సేవా ఇస్లావత్, కార్పొరేటర్లు బోనాల శ్రీకాంత్, ఐలేం దర్ యాదవ్, గందె మాదవి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## టిడబ్ల్యూజేఎఫ్ ఓదెల మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



ఓదెల,జూన్ 11 మనం న్యూస్ ః తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) ఓదెల మండలం కమిటీ ని ఓదెల మల్లికార్జున స్వామి దేవాలయ ఆవరణంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పోగుల విజయ్‌కుమార్,సుంక మహేష ఆధ్వర్యంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టిడబ్ల్యూజేఎఫ్ ఓదెల మండల అధ్యక్షులుగా ఫణి సుదర్శన్,ప్రధాన కార్యదర్శిగా మా రంతి రుపతిరెడ్డి, కోశాధికారిగాఅంబాలకుమారస్వామి, ఉపాధ్యక్షులుగా నల్లగొని వెంకటేష్, గౌరవ సలహాదారులుగా దేవేందర్‌రెడ్డి,ఇరుకుల్ల వీరేశం, జాయింట్ రాసర్ల తిరుపతి, ఈసీ మెంబర్స్ వంగ మహేష్,సల్పాల ప్రశాంత్, బండారి రాజ్‌కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష,ప్రధాన కార్యదర్శిలు సుద ర్శన్, తిరుపతిరెడ్డిలు మాట్లాడుతూ టిడబ్ల్యూజేఎఫ్ బలోపేతం కోసం కృషి చేస్తామని,. జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పైడాకుల బిక్షపతి,జిల్లా ఉపాధ్యక్షులు బోయిన వినోద్, మహేందర్, గోపికృష్ణ, సతీష్, సాబీర్,వినోద్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష ప్రశాంతం

- పకడ్బందీగా జరిగిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష
- జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ



పెద్దపల్లి, జూన్ 11(మనం ప్రతినిధి) : జిల్లాలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతంగా, పకడ్బందీగా జరిగిందని జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ తెలిపారు. ఆదివారం జిల్లాలో జరిగిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ తనిఖీ చేశారు. సుల్తానాబాద్ పట్టణంలో అపూర్వ కళాశాల, వివేకానంద కళాశాల, పెద్దపల్లి పట్టణంలో ఉన్న డిగ్రీ కళాశాల, గాయ త్రి కళాశాల, ట్రినిటి కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి, పరీక్ష జరుగుతున్న విధానాన్ని పర్యవేక్షించారు. ఉదయం 10.30గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు గ్రూప్-1 పరీక్షను ప్రశాంత వాతావరణంలో, సజావుగా నిర్వహించామని తెలిపారు. జిల్లాలో 16పరీక్షా కేంద్రాల లో 6067మంది అభ్యర్థులకు పరీక్షా రాయాల్సి ఉండగా, 3753మంది హాజరైయ్యారని, 2314 మంది గైర్హాజరు అయ్యారని, 61.86శాతం హాజరు నమోదు అయినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

# నేడు తెలంగాణ రన్...

- జూన్ 13న మహిళా సంక్షేమ దినోత్సవం
- జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ

పెద్దపల్లి,జూన్11(మనంప్రతినిధి)తెలంగాణరన్ నియోజకవర్గ స్థాయిలో సోమవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, జూన్ 13న మహిళా సంక్షేమ దినోత్సవం నియోజకవర్గ స్థాయిలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రన్ పెద్దపల్లి, మంథని, రామగుండం నియోజకవర్గ కేంద్రాలలో నిర్వహించనున్నట్లు, పెద్దపల్లి లో తెలంగాణ రన్ స్థానిక ఐటిఐ గ్రౌండ్ నుండి ఉదయం 3-30గం టలకు మొదలై కమాన్, అమర్‌నగర్ మీదుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు ఉంటుందని తెలిపారు. జూన్ 13న జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సంక్షేమ దినోత్సవం నియోజకవర్గ స్థాయిలో నిర్వహించనున్నట్లు, పెద్దపల్లిలో రంగంపల్లిలోని ఆర్.ఆర్ గార్డెన్‌లో, గోదావరిఖని మార్కెండేయ కాలనీలోని ఆర్.కే గార్డెన్‌లో, మంథని నియోజక వర్గంలో ఎస్.ఎల్‌బీ పంక్షన్ హాల్‌లో ఉదయం 10గంటల నుండి నిర్వహించనున్నట్లు, ప్రజా ప్రతినిధులు, మహిళలు,ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆప్రకటనలో తెలిపారు.

# విద్యుత్ షాక్‌తో మూడు గేదెలు మృతి



మంథని, జూన్ 11 మనం న్యూస్ ః మంథని మండలంలోని వెంకటాపూర్ పంచాయతీ పరిధిలో ఆదివారం విద్యుత్ షాక్‌కు గురై మూడు గేదెలు మృతి చెందా యి.నాగేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని స్వర్ణపల్లి గ్రామానికి చెందిన కుంభం బాపుకు చెందిన మూడు గేదెలు విద్యుత్ షాక్‌తో మృతి చెందడంతో కన్నీరుగా వినిపిస్తున్నాడు. పాలిచ్చే గేదెలు ఒక్కసారిగా విద్యుత్ షాక్‌తో గురికావడంతో తాము పాలపై చేసుకునే జీవనోపాధి కరువైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గేదెల విలువ సుమారు ఒక్కొక్క దానికి 50 వేలు ఉంటుందన్నారు. ప్రభుత్వం నుండి నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని కుంభం బాపు బాధిత అధికారులను కోరారు.

## ధర్మపురిలో పలువురిని పరామర్శించిన మంత్రి కొప్పుల

ధర్మపురి, జూన్ 11 మనం న్యూస్ ః ధర్మ పురి పట్టణంలోని అనారోగ్యంతో బాధప డుతున్న ఇరువురిని ధర్మపురి శాసనసభ్యులు సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు వెంకటేష్, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, జెడ్పిటిసి సభ్యులు బత్తిని అరుణ, ఎంపీపీ చిట్టిబాబు, కొప్పుల చారిటబుల్ ట్రస్ట్ స్నేహలత ఆదివారం బొజ్జ రమేష్, సిరినేని నరసయ్యలను పరామర్శించారు.



## వధువుకు పుస్తె మట్టెల బహుకరణ



బచ్చన్నపేట, జూన్ 11, మనం న్యూస్ : ఆదివారం వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని కట్కూరు గ్రామానికి చెందిన వధువుకు పుస్తెమట్టెలు బహుకరించారు. కట్కూరు గ్రామానికి చెందిన దుద్దెడ యాదయ్య అంజమ్మల ద్వితీయ కుమార్తె అనూషకు బండ సిద్ధిరాములు కీర్తిశేషులు సాయమ్మ కుమారుడు రమేష్ లకు వివాహం జరగగా వివాహానికి హాజరైన వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి గౌరవ సలహాదారు నిడిగొండ శ్రీనివాస్ లు హాజరై పుస్తె మట్టెలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో చింతల బాలయ్య, పుట్ట నరసింహులు, టేకులపల్లి శ్రీనివాస్, టేకులపల్లి రవి, తుడుము సత్తయ్య, దుద్దెడ కుమారు, గుడిసెల రామచందర్, దుద్దెడ వజ్రమ్మ, సుగుణ, కుటుంబ సభ్యులు వాసవి ఫౌండేషన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత



భూదాన్ పోచంపల్లి, జూన్ 11(మనం న్యూస్): మున్సిపల్ కేంద్రంలోని 11వ వార్డుకు చెందిన ముదిగొండ రాములుకు స్థానిక కౌన్సిలర్ దేవరాయకుమార్ 42,000 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో సీత శ్రవణ్, పగడాల పాండు, భారత గిరివాస్, కడవేరు చంద్రశేఖర్, చిట్టిపోల్లు లక్ష్మి కాంత్, వంగూరి సైదులు, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు



శంకరపట్నం, జూన్ 11 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం తాడికల్ గ్రామంలో పంబాల కులస్తుల నూతన వధూవరులు కొరిమి సుధీర్, శ్రీవిద్య ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పుచప్పుళ్లు, బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో పంబాల కుల బంధువులు పాల్గొన్నారు.

## నేడు 2 కే రన్‌ను విజయవంతం చేయండి





ధర్మపురి,జూన్ 11 మనం న్యూస్ ః ధర్మపురి మండల కేంద్రంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం సమిష్టిగా నిర్వహిస్తున్న పోలీస్,మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో టూకే రన్ను విజయవంతం చేయగలరని ధర్మపురి సీఐ బిల్లా కోటేశ్వర్ ,ఎస్సై ఏలూరు కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సీ ఎక్కడి భాస్క ర్,ధర్మపురి శాసనసభ్యులు సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్,పలువురు నాయకులు పాల్గొంటారని యువకులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని తెలిపారు.

# నిరుపేదల ఆపన్నహస్తం ముఖ్యమంత్రి సహాయనిధి

- పార్టీలకు అతీతంగా సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ
- ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

హుజూర్‌నగర్, జూన్ 11, మనం న్యూస్ : నిరుపేదల కుటుంబాలకు ఆపదలో అపన్నహస్తంగా ముఖ్యమంత్రి సహాయనిధి వరంలా మారిందని పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులలో లబ్ధిదారులకు మంజూరైన రూ. 2,65,500 లక్షల విలువైన సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను ఆదివారం ఆయన బీఆర్ఎస్ నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజల అభివృద్దే లక్ష్యంగా అమలవుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా బాధిత కుటుంబాలకు అందిస్తున్న చెక్కులు వారి కుటుంబాలకు ఆసరాగా ఉంటున్నాయన్నారు. 8వ వార్డులో సామెల్‌కు రూ. 60వేలు, 5వ వార్డులో కొండయ్యకు రూ. 8వేలు, లక్ష్మయ్యకు రూ. 36వేలు,7వ వార్డులో లక్ష్మీనారాయణకు రూ. 30వేలు, 26వ వార్డులో జేపాల్‌కు రూ. 22500 లు, 11వ వార్డులో సుజాతకు రూ. 20వేలు, 3వ వార్డులో యాదగిరికి రూ. 20వేలు, 13వ వార్డులో యశోధకు రూ. 16వేలు,దివ్యకు రూ. 13వేలు, 1వ వార్డు ఎం. సైదులుకు రూ. 10వేల రూపాయల విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ చిలకబత్తిని సౌజన్యధనుంజయ, దొంగిరి మంగమ్మవీరారెడ్డి, మాజీ కౌన్సిలర్ మీసా ల కిరణ్‌కుమార్, వార్డుఅధ్యక్షులు దొంతిరెడ్డి నవీన్‌రెడ్డి,



పాలడుగు రాజు, మేరిగ గుర్వయ్య, శీలం సైదులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనా యకులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా గర్జన సభకు బయలుదేరిన సిపిఐ నాయకులు



తిరుమలగిరి జూన్ 11 మనం న్యూస్: ఖమ్మం జిల్లా కొత్తగుడెం పట్టణంలోని ప్రకాశం స్టేడియంలో జరగనున్న సిపిఐ ప్రజా గర్జన బహిరంగ సభకు మండలం నుండి ఆ పార్టీ నాయకులు ఆదివారం భారీ ఎత్తున తరలివెళ్లారు. సభకు తరలి వెళ్లిన వారిలో జిల్లా కార్యవర్గ సభ్యులు నియోజకవర్గ ఇంచార్జ ఎల్లెంల యాదగిరి, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ ఎండి ఇక్బాల్, ఎఐవైఎఫ్ మండల కన్వీనర్ ఎండి ఫాయాజ్, మహిళా సంఘం ఉపాధ్యక్షులు ఎండి షహీదా, తొండ గ్రామ కార్యదర్శి కనుకు ఆశోక్, సత్తయ్యా, ఉప్పలయ్యా, కొమురయ్యా, సోమయ్యా, మహిమున్ని సా, సోమలక్ష్మీ, తదితరులు తరలివెళ్లారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే గాదరి



తిరుమలగిరి, జూన్ 11 మనం న్యూస్: పట్టణంలోని బిసి కాలనీ చెందిన మండల పరిషత్ కార్యలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న బండారి దామోదర్, మల్లేశ్వరి వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి ఆదివారం స్థానిక శాసన సభ్యులు హజరై నవవదువరులను ఆశీర్వదించారు. అనతంరం రెండో వార్డులో బిఆర్ఎస్ నాయకులు పులిగల యాదగిరి కూమార్తె చౌటుప్పల్ పట్టణంలోని అంబేద్కర్ నగర్‌లో ఎస్సై నిర్మల వెంకన్న నూతన గృహప్రవేశ మహోత్సవానికి హజరైయ్యారు. ఆయన వెంట ఎంపిపి నెమరుగొమ్ముల స్నేహలత, మున్సిపల్ వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి, కౌన్సిలర్ ప్రియలత, బిఆర్ఎస్ నాయకులు నర్సోత్తమ్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## ఆదర్శ వివాహాలను ప్రోత్సహించాలి



సూర్యాపేట టౌన్ జూన్ 11 మనం న్యూస్: సమాజంలో కులాల, మతాలకు అతీతంగా ఆదర్శ వివాహాలను ప్రోత్సహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పార్టీ కార్యలయంలో కేతేపల్లి మండలం కాసనగోడు గ్రామానికి చెందిన వేరువేరు సామాజిక వర్గాలకు చెందిన నవీన్ ఉపేంద్రలకు ఆదర్శ వివాహం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లు నాగార్జున మాట్లాడుతూ...... సాంప్రదాయాలు కట్టుబాట్ల పేరుతో జరుగుతున్న పెళ్లిళ్ల కన్నా ఆదర్శ వివాహాలు గొప్పవని, ఇలాంటి ఆదర్శ వివాహాలు జరిగితేనే వరకట్నం దురాచాలను ఆరికట్టవచ్చునన్నారు. సమసమాజ స్థాపన జరగాలంటే కులాంతర, మతాంతర, ఆదర్శ వివాహలను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట గోపి, సిఐటియు జిల్లా అధ్యక్షుడు రాంబాబు, చినపంగు నరసయ్య, ఎల్లయ్య, సైదులు, స్వామి, చిరంజీవి, నాగేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాప్టిస్ట్ చర్చి సమాజ కమిటీ ఎన్నిక



సూర్యాపేట టౌన్ జూన్ 11 మనం న్యూస్: జిల్లా కేంద్రంలోని బాప్టిస్ట్ చర్చిలో ఆదివారం స్త్రీల సమాజ కమిటీ నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికకు చైర్మన్‌గా చర్చి ఫాస్టర్ రెవరెండ్ డా. ఎం ప్రభుదాస్ వ్యవహరించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షురాలిగా పెద్దపంగు కవిత, ఉపాధ్యక్షురాలిగా బొజ్జ విజయ, కార్యదర్శి యడవెల్లి సువార్తలు ఎన్నికైనట్లు పేర్కొన్నారు. ఎన్నికైన మహిళలు మాట్లాడుతూ..... సంఘ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాజా చంద్రమోహన్, జోసఫ్, ఉపేందర్, శ్రీనివాస్, పోలోనియన్, చంద్ర శేఖర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆదర్శప్రాయుడు ప్రపంచ జ్ఞానమూర్తి

- శెట్టిపాలెంలో అంబేద్కర్ విగ్రహావిష్కరించిన ఎమ్మెల్యే భాస్కర్ రావు

వేములపల్లి జూన్ 11 (మనం న్యూస్) :నల్గొండ జిల్లా వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలో ఆదివారం నాడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాఆవిష్కరణ అంబేద్కర్ నగర్ లో స్థానిక శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు విగ్రహా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అంబేద్కర్ఆశయాల కనుగుణంగానే తెలంగాణ రాష్ట్ర పాలన కేసీఆర్ సారధ్యంలో జరుగుతుందని అన్నారు. ఈరోజు భారత దేశంలోనే కాదు ప్రపంచంలోనే అతిపెద్ద 125 అడుగుల అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని హైదరాబాదులో ఆవిష్కరణ జరుపుకుంటున్నామని అలాగే శెట్టిపాలెం గ్రామం అంబేద్కర్ నగర్‌లో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించు కోవటం సంతోష దాయకమని ఎమ్మెల్యే అన్నారు. దళితుల కొరకు దళిత బంధు స్కీం కింద 50 యూనిట్లు రెండో విడతలో ఇస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే, దళితులను ఆర్థికంగా ఎదగాలని ఉద్దేశంతోనే కేసీఆర్ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. గృహలక్ష్మి క్రింద సొంత జాగ ఉన్న వారికి ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించింది. ఈ కార్యక్ర మంలో




స్థానిక సర్పంచ్ మజ్జిగపు పద్మసుధాకర్, జడ్పిటిసి ఇరుగు మంగమ్మ , ఎంపీటీసీ పళ్ళ వీరయ్య, టిఆర్ఎస్ మండల నాయకులు కట్టా మల్లేష్ గౌడ్, అంబేద్కర్ విగ్రహదాతలు ఎలిజాల రమేష్, డాక్టర్ ఈసం జానకి రాములు,కందుల శివకృష్ణ, భోగారి శ్రీరాములు,కోడి రెక్క ఫకీరయ్య, కోడి రెక్క మట్టయ్య , బొలెదు వెంకన్న, అంబేద్కర్ విగ్రహా నిర్మాణ కమిటీ బాధ్యులు కోడి రెక్క శంభు లింగం, కోడి రెక్క వెంకటయ్య, మహిళలు ,యువకులు, తదితరులు పాల్గొన్నారు

## ఏక చారికి ఆర్థిక సహాయం అందించిన లయన్స్ క్లబ్ సభ్యులు



తిరుమలగిరి జూన్ 11 మనం న్యూస్: మండల పరిధిలోని తొండ గ్రామానికి చెందిన ఏంకోజు ఏకచారికి లయన్స్ క్లబ్ సభ్యులు సారంగుల నర్సయ్య 68వ పుట్టిన రోజు సందర్భంగా రూ.5వేల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు జలగం రామచందర్ గౌడ్ మాట్లాడుతూ.... ఏంకోజు ఏకచారి గత మూడు సంవత్సరాల నుండి కాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడని, ఆసుపత్రిలో చూపించుకునేందుకు స్థోమత లేక కుటుంబ పోషణ భారంగా మారటంతో, తమ వంతు సహాయంగా ఆర్థిక సహాయం అందజేశామని పేర్కొన్నారు. అదేవిధంగా నిత్యవసర సరుకులు 50 కేజీల బియ్యం, కిరాణ సరుకులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ఐతే శ్రీనివాస్, కోశాధికారి డా. సురేష్‌కూమార్, సభ్యులు వెంకట్‌రెడ్డి, పద్మారెడ్డి, కృష్ణమాచారి, నాగేంద్ర, గిరిగౌడ్, గణేష్, మధు, శ్రీనివాస్, లక్ష్మయ్య, తదితరులు పాల్గోన్నారు.

## గ్రామ దేవతల ఆలయ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

పెన్‌పహడ్, జూన్ 11 మనం న్యూస్: గ్రామీణ ప్రజల అభిష్టం మేరకు గ్రామ దేవతల ప్రతిష్ట దేవాలయల నిర్మాణం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మాచారం గ్రామ పంచాయితీ పరిధిలోని అన్నిరెడ్డి గుడెం 16రోజుల క్రితం నూతనంగా నిర్మించిన బొడ్రాయి, గ్రామ దేవాతల ప్రతిష్ట సందర్భంగా గ్రామాన్ని సందర్శించి బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... రాజకీయా, కులమతాలకు అతీతంగా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుచుకోవడం కొరకు ప్రజలంతా ఐక్యతతో ఉండి ప్రశాంతమైన వాతవరణంలో పండుగ నిర్వహించుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి ఎమ్మెల్యే నిధుల నుండి రూ. 4 లక్షల ఖర్చుతో నూతన వాటర్ ప్లాంట్ నిర్మాణానికి శంకు స్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నెమ్మాది బిక్షం, జడ్పిటీసి అనిత, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, నాయకులు వెన్నె సీతారాంరెడ్డి, జానకీ



రాంరెడ్డి, నాగు నాయక్, చం ద్ర రెడ్డి, వెంకట్‌రెడ్డి, లక్ష్మమ్మ, మధన్ మోహన్‌రెడ్డి, రంగారెడ్డి, ఎల్లారెడ్డి, సంపత్‌రెడ్డి, మహేష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, లింగయ్య యాదవ్, తదితరులు పాల్గోన్నారు.

## బీసీలందరికీ లక్ష రూపాయలు సబ్సిడీ ఇవ్వాలి

గరిడేపల్లి, జూన్ 11, మనం న్యూస్ : మండల పరిధిలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో బీసీ లందరికి లక్ష రూపా యలు సబ్సిడీలోనే ఇవ్వాలని సీపీఎం మండల కార్యదర్శి యాకూబ్ డిమాండ్ చేశారు. బీసీ కులంలో 20074 కులాలు ఉంటే కేవలం 7కులా లకు మాత్రమే ఇవ్వడం సరికాదన్నారు. ఇటువంటి తాత్కాలికమైన పథకాల వల్ల ప్రజల్ని తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని, ప్రభుత్వం ఆలోచించి బీసీ కులాలందరికీ రూ. లక్ష రూపాయలు ఇవ్వాలని లేని ఎడల వచ్చే ఎన్నికల్లో ప్రజల్లో తిరగలేరన్నారు. ఈ పథకానికి ఇన్కమ్ సర్టిఫికెట్ కాస్ట్ సర్టిఫికెట్ ఫలానా తారీఖ్ అని టార్గెట్ పెట్టి కండిషన్ పెట్టడం ఏంటని అన్నారు. రైతుబంధు లేని కండిషన్ బీసీ కులాలకు ఎలుకబడ్డ వాళ్ళకు కండిషన్ ఉందని, ఇలాంటి తప్పుడు ఆలోచనలు మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో



వెంకటరమణ, పద్మ, ఉప్పమ్మ, చాలమ్మ, గోపమ్మ, ఎల్లమ్మ, ఫాతిమా, వెంకటలక్ష్మి, మహేశ్వరి, లక్ష్మి, లచ్చయ్య, సత్యం పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కౌన్సిలర్ నాగలక్ష్మి అంత్యక్రియలు పూర్తి

- పాడే మోసిన ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు, యువనేత సిద్దార్థ..!
- శ్రద్ధాంజలి ఘటించిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.!

మిర్యాలగూడ టౌన్ జూన్ 11(మనం న్యూస్) : నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డు వాసవి నగర్ బీఆర్ఎస్ కౌన్సిలర్ కుందూరు నాగలక్ష్మి ఈ నెల 9వ తేదీన తన ఇంట్లో సూసైడ్ చేసుకుని మృతి చెందిన సంగతి తెలిసిందే.కాగా ఆదివారం ఆమె భౌతిక కాయాన్ని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డితో పాటు ఎమ్మెల్యే భాస్కరరావు, రాష్ట్ర రైతు ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయ సింహారెడ్డి ఇతర నేతలు సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు బంధువులు, స్థానికుల మధ్య ఆమె అంతిమ యాత్రను పూర్తి చేసింద్రు. కాగా,ఆమె పాడెను ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు, బీఆర్ఎస్ యువనేత నల్లమోతు సిద్దార్థలు మోసింద్రు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.



## పదోన్నతులు, బదిలీలు చేపట్టాలి



సూర్యాపేట టౌన్, జూన్ 11 మనం న్యూస్: ప్రభుత్వ ఉపాధ్యాయులపై చోరువ చూపి పదోన్నతులు, బదిలీలను ప్రభుత్వం చేపటాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు సిహెచ్ రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆ సంఘ కార్యలయంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ప్రస్తుత విద్య సంవత్సరంలోనైన పాఠశాలలో స్కావెంజర్లను నియమించాలని, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులను పూర్తి స్థాయిలో పంపిణి చేయాలని, విద్యార్థులకు ఇచ్చే మద్యాహ్న భోజన రేట్లను పెంచాలని, వంట చేసే వారికి గౌరవ వేతనాన్ని పెంచాలని, పాఠశాలలన్నిటిలో మౌళిక సదుపాయాలను వెంటనే ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సోమయ్యా, ప్రధాన కార్యదర్శి అనిల్‌కూమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, అరుణభారతి, కోశాధికారి వెంకటయ్యా, సయ్యద్, పాపిరెడ్డి, నాగేశ్వర్రావు, అనిల్‌కూమార్, ఆనంద్, కన్వీనర్, సాంబయ్యా, శ్రీను, బచ్చయ్యా, సైదా, కృష్ణయ్యా, శీనయ్య తదితరులు పాల్గోన్నారు.

## ముగిసిన తెలంగాణ స్టేట్ సీనియర్ ఉమెన్ చెస్ ఛాంపియన్‌షిప్



సూర్యాపేట టౌన్ జూన్ 11 మనం న్యూస్: తెలంగాణ స్టేట్ సీనియర్ ఉమెన్ చెస్ ఛాంపియన్‌షిప్– 2023 ఆదివారం పట్టణంలోని టిటిడి క ళ్యాణ మండపంలో చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి కృపాకర్ సౌజన్యంతో నిర్వహించిన పోటీలు ముగిసి పోయాయని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... చెస్ క్రీడను నేర్చుకోవడం వలన ఏకగ్రత, క్రమశిక్షణ అలవడుతుందని, ఆట ఏదైనా పోటీ తత్వాన్ని ప్రదర్శించాలన్నారు. పోటీలో విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సతీష్ మాట్లాడుతూ..... విజేతలను కీర్తిక, నటురా, శరణ్య, శశిహసిని, దివ్యదర్శిలను గుజరాత్ రాష్టంలో అహ్మదాబాద్‌లో నిర్వహించే నేషనల్ టోర్నమెంట్‌కు ఎంపికైనట్లు పేర్కోన్నారు.

## సర్కార్ పాఠశాలలను ప్రజలే కాపాడుకోవాలి : ఎమ్మెల్సీ




తిరుమలగిరి జూన్ 11 మనం న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకునే బాధ్యత గ్రామ ప్రజలదేనని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని తాటిపాముల గ్రామంలో తెలంగాణ పౌరస్పందన వేదిక తుంగతుర్తి ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మట్లాడుతూ..... దూరపు కొండలు నునుపు అనే చందం గా ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయని, ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ బోధన భోదించే ఉపాధ్యాయులు ఉంటారని, గ్రామాలలో పిల్లలందరు ప్రైవేటు పాఠశాలలకు పిల్లలను పంపించి తమ ఆదాయాన్ని ప్రైవేటు స్కూళ్లకు ఖర్చు చేస్తున్నారని, సర్కార్ బడులలో ప్రస్తుతం ఆంగ్లవిద్య అందుబాటులోకి వచ్చిందని పేర్కోనారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం వేదిక జిల్లా అధ్యక్షుడు ధనమూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మంగ, సర్పంచ్ ఎర్ర శోభ, ఎల్లయ్య, ఎంఈఓ శాంతయ్య, లక్ష్మయ్య, దేవారాజ్, కిషన్, శోభ పాల్గోన్నారు.

## శ్రీశ్రీశ్రీ మడివాల మాచి దేవుని పంచమ వార్షికోత్సవం



చండూర్ జూన్ 11( మనం న్యూస్) స్థానిక మున్సిపల్ పట్టణ కేంద్రంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ మడివాల మాచి దేవుని పంచమ వార్షికోత్సవం, శ్రీశ్రీశ్రీ ఈదమ్మ మరియు, శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఆదివారం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, టీపీసీ సీ ప్రధాన కార్యదర్శి, మునుగోడు నియోజకవర్గం ఇన్చార్జి, చలమల్ల కృష్ణారెడ్డి, లు మహిళల బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా వస్తుండగా చూసి వారికి ఎదురు వెళ్లి బోనమెత్తి ఆడపడుచులను ఉత్సాహపరిచారు. ఆలయ కమిటీ సభ్యులు ఇచ్చిన కత్తిని చేత పట్టారు. ఈ కార్యక్రమంలో చండూరు కాంగ్రెస్ మున్సిపల్ పట్టణ అధ్యక్షులు వడ్డేపల్లి భాస్కర్ సాగర్, దేవలయ కమిటీ చైర్మన్ భూతరాజు దశరథ, భూతరాజు దేవయ్య,కోడి గిరిబాబు, , కల్లెట్ల మారయ్య సాగర్, ఒంగూరి యాదయ్య, సయ్యద్ జావిద్, కురుపాటి గణేష్, బొమ్మకంటి శేఖర్, మల్తుర్కర్ దేవా, కర్నాటి శ్రీనివాస్, ఇడికూడా నరేందర్, ఇరిగి శంకర్, మాస కృష్ణ, ఆవుల అశోక్, చొప్పరి రాజు, మహమ్మద్ జన్ను, ఖలీల్, సమీర్, అనంత నరసింహ, బుష్పాక శంకర్, నక్కపోతు సురేష్, ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

# ప్రముఖులు, మేధావుల సలహాలు సమాజానికి ఎంతో అవసరం

- కేంద్ర మాజీ మంత్రి ప్రకాష్ జవదేకర్



కరీంనగర్, జూన్ 11 (మనం న్యూస్) : సమాజ అభివృద్ధి కోసం ప్రముఖులు, మేధావుల సూచనలు ఎంతో అవసరమని, అలాంటి వారిని ప్రోత్సహించి తగిన విధంగా సత్కరించుకోవడం అందరి బాధ్యతని కేంద్ర మాజీ మంత్రి, రాజ్యసభ సభ్యులు ప్రకాష్ జవదేకర్ అన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం కరీంనగర్‌లోని ప్రముఖ వ్యక్తులను ఆయన కలిశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్‌తో కలిసి కరీంనగర్ డెయిరీని తన మేధా శక్తితో అభివృద్ధి చేస్తూ, విజయ పథంలో నడిపిస్తోన్న ప్రముఖ వ్యక్తి చలిమెడ రాజేశ్వరరావు, ప్రముఖ సాహితీ వేత్త జాతీయ అవార్డు గ్రహీత వారాల ఆనంద్‌లను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. అనంతరం జవదేకర్ మాట్లాడుతూ తొమ్మిదేళ్ల మోడీ ప్రభుత్వ విజయవంత పాలన సందర్భంగా జరుగుతున్న మహా జన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సమాజ అభి వృద్ధిలో కీలకంగా మారిన ప్రముఖులు, మేధావులు, వివిధ రంగాల్లో రాణించిన వారిలో లక్ష మందిని దేశ వ్యాప్తంగా కలుసుకొని సత్కరించే కార్యక్రమం నిర్వహిస్తోన్నట్లు తెలిపారు. కరీంనగర్ డెయిరీ చైర్మన్ రాజేశ్వరరావు సమాజానికి డెయిరీ ద్వారా చేస్తున్న సేవలు, అమలు చేస్తోన్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. అలాగే సాహిత్య రంగానికి విశేష కృషి చేస్తున్న ప్రముఖ సాహితీ వేత్త, జాతీయ సాహితీ అవార్డు గ్రహీత వారాల ఆనంద్‌లాంటి మేధావులను కలుసుకోవడం సంతోషకరంగా ఉందన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



తిమ్మాపూర్, జూన్ 11 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అల్గునూర్ 8వ డివిజన్‌కు చెందిన ఆవునూరి మల్లేశం గుండెపోటుతో మృతి చెందగా, రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూర్ శాసనసభ్యులు రసమయి బాలకిషన్ మల్లేశం భౌతిక కాయాన్ని సందర్శించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్ష

- పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్, ఎస్పీ



సిరిసిల్ల టౌన్, జూన్ 11 (మనం న్యూస్) :రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా 17 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్ష ప్రశాంతంగా పూర్తయింది.ఈ సందర్భంగా ఆదివారం సిరిసిల్ల పట్టణంలోని విజ్ఞానవర్ధిని పాఠశాల, సాయిశ్రీ జూనియర్ కళాశాల, అయ్యప్ప డిగ్రీ కళాశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్ క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి, పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ, పరీక్షా కేంద్రాల వద్ద కల్పించిన భద్రత, హెల్త్ క్యాంప్ ను పరిశీలించి, హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో మొత్తం 4 వేల 261 మందికి గాను 2 వేల 915 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. 1346 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల తహశీల్దార్ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన ఆరెపల్లి మోహన్



మానకొండూరు, జూన్ 11 (మనం న్యూస్) : మానకొండూర్ మండలంలోని సదాశివపల్లి గ్రామ మాజి సర్పంచ్ తిరుపతి తల్లి ఇటీవల మృతి చెందగా మానకొండూరు మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ ఆదివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆదివారం జరిగిన దశ దినకర్మకు హాజరైన ఆయన మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్సీ సంతోష్ కుమార్, కార్పొరేటర్ ఆకుల ప్రకాష్, శ్రీనివాసనగర్ మాజీ ఎంపిటిసి సభ్యులు శంకర్, నాయకులు మల్లేశం, జాగిరి రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో ప్రశాంతంగా గ్రూప్ వన్ ప్రిలిమినరీ పరీక్ష



కరీంనగర్, జూన్ 11 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ వన్ ప్రిలిమినరీ పరీక్ష కరీంన గర్‌లో ప్రశాంతంగా జరిగింది. ఆదివారం నిర్వహించిన గ్రూప్ వన్ పరీక్ష కేంద్రాలను కలెక్టర్ ఆర్వి.కర్ణన్ పరిశీలించారు. ఈ సందర్భంగా తిమ్మాపూర్ లోని జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాలలు, కొత్తపల్లి మండలం శాతవాహన యూనివర్సిటీ పరీక్షా కేంద్రాలలో బయోమెట్రిక్ విధానం, పరీక్ష నిర్వహణ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. హాజరు వివరాలను అడిగి తెలుసు కున్నారు. పరీక్షా కేంద్రాలను పరిశీలించి అభ్యర్థులు పరీక్షను రాస్తున్న విధానాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందన్నారు. జిల్లాలో ఏర్పాటుచేసిన 34 పరీక్షా కేంద్రాలలో మొత్తం 16వేల 828 అభ్యర్థులకు గాను 10వేల955 అభ్యర్థులు పరీక్షకు హాజరు కాగా 5వేల873 మంది అభ్యర్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. ఈ కార్యకమంలో పోలీస్ కమిషనర్ సుబ్బరాయుడు, డీసీపీ శ్రీనివాస్, తహసిల్దార్ కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

## 13న ఘనంగా రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల సంబరాలు

- ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



మానకొండూరు, జూన్ 11 (మనం న్యూస్): రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 13వ తేదీన మానకొండూరు ప్రభుత్వ పాఠశాల మైదానంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల సంబరాలను ఘనంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూర్ శాసనసభ్యులు రసమయి బాలకిషన్ తెలిపారు. సంబరాల ఏర్పాట్లలో భాగంగా ఆదివారం బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, సుడా చైర్మన్ జివి.రామకృష్ణారావుతో కలిసి మైదానాన్ని పరిశీలించారు. ఈ సంద ర్భంగా రసమయి మాట్లాడుతూ అపర భగీరథుడు, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని చెప్పడానికి ఈ సుపరిపాలనే నిలువెత్తు సాక్ష్యం అన్నారు. 13న నిర్వహించే వేడుకల్లో మహిళా సంక్షేమ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా ఉద్యోగులకు ఘన సన్మాన కార్యక్రమంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాలకు మానకొండూర్ నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అన్ని అనుబంధ సంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు సర్పంచ్ రొడ్డ పృథ్వీ రాజ్, జెడ్పిటిసి సభ్యులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, ఉప సర్పంచ్ నెల్లి మురళి, నాయకులు శాతరాజు యాదగిరి, యుండింటి శ్యామ్సన్, నెల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మకు హాజరైన ఆరెపల్లి



మానకొండూరు, జూన్ 11 (మనం న్యూస్) : మానకొండూ ర్ మండలంలోని అన్నారం గ్రామంలో ఆదివారం జరిగిన పప్పు ఓదెలు తల్లి దశదినకర్మ కార్యక్రమానికి మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కిషన్, నాయకులు జాగిరి రమేష్ గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక, రైతు వ్యతిరేక బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

- పేదలను మోసగిస్తూ పబ్బం గడుపుకుంటున్న బిఆర్ఎస్ ప్రభుత్వం
- సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రసాద్




ఇల్లంతకుంట, జూన్ 11 (మనం న్యూస్): దేశ వ్యాప్తంగా కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తోన్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపాలని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుర్రి ప్రసాద్ పిలుపునిచ్చారు. ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పెద్ద లింగాపూర్ గ్రామంలో సిపిఎం జిల్లాస్థాయి శిక్షణ తరగతులు రెండవ రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టులు పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని, నిధులు తగ్గిస్తూ ఈ చట్టాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. అందులో భాగంగానే 2014 నుండి నేటి వరకు ప్రతి సంవత్సరం ఉపాధి హామీకి బడ్జెట్ తగ్గిస్తూ వస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కోట్లాదిమంది నిరుపేదలు ఉపాధి హామీపై ఆధారపడి జీవిస్తున్నారని అలాంటి చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ఎత్తివేయాలని చూస్తుందని ఆరోపించారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మిక చట్టాలను నిర్వీర్యం చేయడం కోసం ప్రయత్నిస్తుందన్నారు. 13 మాసాలుగా ఢిల్లీ సరిహద్దులో డిమాండ్ల సాధన కోసం రైతు సంఘాలు చేసిన పోరాటానికి దిగివచ్చి క్షమాపణలు కోరిన ప్రధాని, నేటికీ ఆ చట్టాలను రద్దు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా గత తొమ్మిది సంవత్సరాలుగా నిరుపేదలను మోసగిస్తూ పబ్బం గడుపుకుంటుందని విమర్శించారు. నిరుపేదలకు ఆహార భద్రత కార్డు అందించడంలో పూర్తిగా విఫలమైందని, మూడెకరాల భూమి ఇస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ ప్రజలను మోసగిస్తూనే ఉందని ప్రసాద్ అన్నారు. ఇంటి స్థలం ఉన్న వారికి ఐదు లక్షల రూపాయలు ఇస్తామని చెప్పి నేడు 3 లక్షలు ఇస్తామని అనడం చాలా బాధాకరమన్నారు. దళిత బంధు పేరుతో దళితులను మోసం చేస్తుందన్నారు. గ్యాస్ సిలిండర్ పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అడ్డగోలుగా పన్నులు వేస్తూ పేద ప్రజలను నిండ ముంచుతున్నారని ఆయన ఆరోపించారు. పోడు భూములపై ఆధారపడి జీవిస్తున్న గిరిజన బిడ్డలందరికీ భూ పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్, నాయకులు కోడం రమణ, గన్నేరం నర్సయ్య , మల్లారపు ప్రశాంత్ , గురజాల శ్రీధర్ , సూరం పద్మ, శ్రీరామ్ సదానందం, ముక్తి కాంత అశోక్, రామంచ అశోక్, మోర అజయ్, గుర్రం అశోక్, మంద అనిల్, రమేష్ చంద్ర, రాకేష్, మల్లయ్య, కృష్ణవేణి, వేణు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకువచ్చేలా అడుగులు వేయాలి

- టిపిసిసి మాజీ అధికార ప్రతినిధి ఉమేష్‌రావు

సిరిసిల్ల టౌన్, జూన్ 11 (మనం న్యూస్) : గ్రామాల వారీగా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి తీసుకువచ్చేలా ప్రతి కార్యకర్త అడుగులు వేయాలని టిపిసిసి మాజీ అధికార ప్రతినిధి, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు చీటి ఉమేష్‌రావు పిలుపునిచ్చారు. ఆదివారం తంగళ్లపల్లి మండలం రాళ్ల పేటలో కాంగ్రెస్ నాయకులు కటకం రాజేష్ ఆధ్వర్యంలో ఏర్పా టు చేసిన పార్టీ జెండాను ఉమేష్‌రావు ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీరాజ్ నుంచి నిధులు రాక, సర్పంచులు చేసిన పనులకు బిల్లులు రాక గ్రామాల్లో అభివృద్ధి కుం టుపడిందన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం కొంతమంది సర్పం చులు, ఎంపిటిసిలు గ్రామంలో పనులు చేయగా వాళ్లకు కాంట్రాక్టు బిల్లులు చెల్లించకపోవడం వల్ల యువ సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి నెలకొనడం రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. బిసిల్లో కొంత మందికే రుణ సదుపాయం కల్పించే రాష్ట్ర ప్రభుత్వ ధోరణి సరైంది కాదని, బిసిలందరికీ దళిత బంధు తరహాలో బిసి బంధు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ స్థానం నుంచి గెలుపొంది మంత్రిగా వ్యవహరిస్తోన్న కెటిఆర్ ఈ నియోజకవర్గానికి చేసింది శూన్యమన్నారు. మెడికల్ కళా శాలతో పాటు చివరకు జిల్లాను కూడా ప్రజా పోరాటాల ద్వారానే సాధించుకున్నామని ఉమేష్ రావు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభు త్వం అమలు చేస్తోన్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ప్రజలు విసిగిపోయారని, కేవలం కాంగ్రెస్ పార్టీ వల్లనే సంక్షేమం, సుపరిపాలన సాధ్యమన్న నమ్మకం ప్రజల్లో పెరిగిందని, రాబోయే ఎన్నికల్లో ప్రజా బలంతో ఘన విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని ఆయన ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కటకం రాజశేఖర్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు చుక్క రాజశేఖర్, ఎడుమల భూపాల్ రెడ్డి, గణాధి కిషన్, కందుకూరి బలరాం గౌడ్, బోయిని అంజయ్య,కందుకూరి పరశురాములు, ఓరుగంటి తిరుపతి, ఆసరి బాలరాజ్ యాదవ్, గంగాధర మైపాల్ కొత్త రవీందర్, జిల్లా ఎస్సీ సెల్ కో కన్వీనర్ కోదాడి మల్లేష్ బాబు, దుర్గా రెడ్డి, అజయ్, రాజు, ఆసాని ఎల్లారెడ్డి, మెతుకు మహేష్, మసుర కంటి మహేష్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప కవులు, కళాకారులు, సాహితీవేత్తలకు వేదిక కరీంనగర్ జిల్లా

- పివి, సినారె, అలిశెట్టి లాంటి గొప్ప సాహితీవేత్తలు పురిటిగడ్డ
- మంత్రి గంగుల కమలాకర్



కరీంనగర్ బ్యూరో, జూన్ 11 (మనం న్యూస్) : గొప్ప కవులు, కళాకారులు, సాహితీవేత్తలకు వేదిక కరీంనగర్ జిల్లా అని రాష్ట్ర బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా సాహితీ సంస్థల సమాఖ్య సమన్వయంతో కలెక్టరేట్ ఆడిటోరియంలో ఆదివారం నిర్వహించిన సాహిత్య దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కవులు, కళాకారులు,సాహితీ వేత్తలు ముఖ్య భూమిక పోషించారన్నారు. అలాంటి కవులు, కళాకారు లు, సాహితీవేత్తలను గౌరవించుకోవాలని దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సాహితీ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. కరీంనగర్ జిల్లా కళాకారులకు వేదిక అని మాజీ ప్రధాని, బహుభాషా కోవిదుడు పివి.నరసింహారావు, డాక్టర్ సి.నారాయణరెడ్డి, అలిశెట్టి ప్రభాకర్ పుట్టిన గడ్డ అని, ఉద్యమాలకు, జానపదాలకు వేదిక కరీంనగర్ జిల్లా అన్నారు. కవులు, కళాకారులు, సాహితి వేత్తలకు ఒక వేదిక ఉండాలన్న ఉద్దే శ్యంతో భవన నిర్మాణం కోసం 5 గుంటల భూమిని కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ఈ నెల 14వ తేదీన భవన నిర్మాణానికి భూమి పూజ చేయనున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ పురోగతిలో కవులు కళాకారులు సాహితీవేత్తలు తమ వంతు పాత్ర పోషించాలని సూచిం చారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లాకు చెందిన 93 మంది రచించిన కవితల సంకలనం ' పదేండ్ల పండగ' పుస్తకాన్ని గంగుల ఆవిష్కరించారు. అనంతరం 93 మంది కవులచే కవి సమ్మేళనం నిర్వహించి వెయ్యి రూపాయల నగదు, శాలువాలతో సత్కరించారు. అదేవిధంగా కేంద్ర సాహిత్య అకాడమీ, జాతీయ స్థాయి పురస్కారాలు పొందిన 25 మంది సీనియర్ కవులను రెండు వేల రూపాయల నగదు, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఆర్వి.కర్ణన్, రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, చొప్పదండి శాసనసభ్యులు సుంకే రవిశంకర్, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, నగర మేయర్ వై.సునీల్ రావు, అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, సుడా చైర్మన్ జివి రామకృష్ణారావు, సాహితీ గౌతమి అధ్యక్ష, కార్యదర్శులు నంది శ్రీనివాస్, కొత్త అనిల్ కుమార్, సమన్వయకర్త అనంతాచార్య, కవులు పాల్గొన్నారు.


మనం కావలెను

జనం కోసం... అక్షర యజ్ఞం... తెలుగు దినపత్రిక

'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో స్టాఫ్ రిపోర్టర్లు & రిపోర్టర్లు గా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగు భాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

కావలసిన ప్రాంతాలు :

1. ఆదిలాబాద్
2. మంచిర్యాల
3. కొమురం భీం ఆసిఫాబాద్
4. నిర్మల్
5. నిజామాబాద్
6. కామారెడ్డి

పైన పేర్కొన్న జిల్లాలలో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు రిపోర్టర్లు కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును

మనం జనం కోసం... అక్షర యజ్ఞం... తెలుగు దినపత్రిక

ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
ఇ.నెం. 1-6-169, మమత థియేటర్ ప్రక్కన, కలెక్టరేట్ రోడ్, భగత్‌నగర్, కరీంనగర్.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు
కె. తిరుపతి రెడ్డి
సెల్ : 83339 98076

# అవినీతి వ్యతిరేక ఉద్యమానికి సిద్ధం కావాలి

- ఉద్యమకారులను విస్మరించిన ప్రభుత్వం, పెద్దపల్లి ఎమ్మెల్యే
- కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉద్యమకారులకు సంక్షేమబోర్డు...
- మాజీ ఎమ్మెల్యే, టిపీసీసీ ఉపాధ్యక్షులు విజయరమణారావు



పెద్దపల్లి, జూన్ 11 (మనంప్రతినిధి):మలిదశ ఉద్యమంలో దశాబ్ద కాలంపాటు శ్రమించి పోరాడిన ఉద్యమకారులను టీఆర్ఎస్ అధికారం లోకి వచ్చిన అనంతరం స్థానిక ఎమ్మెల్యే నుండి సీఎం వరకు ఉద్యమ కారులను మర్చిపోయారని మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమ ణారావు ఆరోపించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్కే గార్డెన్‌లో ఆకుల భూమయ్య, జయశంకర్‌సార్ స్మారక భవన్‌లో జరిగిన ఉద్యమ కారుల సన్మాన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం కోసం విలువైన సమయం, ఎన్నో త్యాగాలు చేసి తెలంగాణ రాష్ట్రం సాధిస్తే ప్రభుత్వం ఉద్యమకారుల పట్ల పూర్తిగా



చిన్నచూపు చూస్తుందని మాజీ ఎమ్మెల్యే మండిపడ్డారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని 150మంది ఉద్యమకారులను ఆదివారం ఘనంగా సత్కరించారు. రానున్న కాలంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఉద్యమ కారుల వెంట కలిసి ఉంటానని హామి ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉద్యమకారులను అన్ని విధాలుగా ఆదుకుం టుందన్నారు. జార్ఖండ్ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ఉద్యమకారులకు ఎలా అందుతున్నాయో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉద్యమకారులకు సంక్షేమ పథకాలు అందేలా నావంతు సహకారనందిస్తామని అన్నారు. సరూర్‌నగర్‌లో జరిగిన యువ సంఘర్ష ణ సభలో ప్రియాంకగాంధీ, పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల త్యాగాల గుర్తింపుగా అమరవీరుల కుటుంబాలకు ఇచ్చిన హామీలలో అమరవీరుల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యో గం, అమరవీరుల గౌరవ పెన్షన్ రూ.25వేలు, రాబోయే కాంగ్రెస్ ప్రభు త్వంలో అమలు చేసేలా పెద్దపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పక్షాన కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు హామి ఇచ్చారు.

### స్థానిక ఎమ్మెల్యేకు ఉద్యమంటే తెలియదు...

పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి ఉద్యమం అంటే తెలియదని, ఎలాంటి ఉద్యమాలు చేయలేదని, కేవలం డబ్బులు పంచి ఎన్నికలలో గెలుస్తు వస్తున్నారని, ఆంధ్ర పాలకుల దోపిడీ కంటే పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి దోపిడీ ఎక్కువగా ఉందని మండిపడ్డారు. అసలు ఉద్యమంలో ఆయన పాత్ర ఏమిలేదని ఎద్దేవా చేశారు. స్థానిక ఎమ్మెల్యే మానేరు ఇసుక, చెరువుల మట్టి కోసం కోట్ల రూపాయలు వసూలు చేయడం వలనే ఇసుక, ఇటుక ధరలు పెరిగాయని ఆరోపించారు. ఎమ్మెల్యే అవినీతి అడ్డుకునేందుకు ఉద్యమ కారులు పెద్దపల్లిలో మరో ఉద్యమం చేపట్టాలని పిలుపునిచ్చారు. తెలం గాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకోవడానికి ఒకసారీ తమలాం టి కాంగ్రెస్ నాయకులకు అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఉద్యమంలో కష్టపడ్డ వారిని తమ పార్టీ గుర్తించి ఈసన్మానం చేసిందన్నారు. మిగిలిన చాలామంది ఉద్యమకారులను సన్మానానికి రాకుండా స్థానిక ఎమ్మెల్యే వారిని బెదిరించి అడ్డుకున్నారని ఆరోపిం చారు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించిన గుండేటి ఐలయ్యాయాదవ్, తాడూరి శ్రీమాన్, కట్ట నరేంద్రచారి, తూముల నంబారావు, పెంచాల మల్లయ్య, బూర్ల ధనుంజయ్,ఆకుల చంద్రయ్య, జనగామ రవి, పాలకాని కనకయ్య,మల్లికార్జున్, కట్కూరి సుధాకర్‌రెడ్డి, బొంకూరి సరేందర్ సన్నీ, ఆర్ మోహన్ సరళ, విమల, కాంగ్రెస్‌పార్టీ నాయకులు గోపగాని సారయ్యగౌడ్, భూషణవేణ సురేష్‌గౌడ్, భూతగ డ్డసంపత్, శ్రీనివాస్, బొంకూరి అవినాష్, వీరేశం, బొడ్డుపల్లి తిరుపతి, రంగు శ్రీనివాస్, రాజు, రమీముల్లాఖాన్, మన్నన్, గంగుల వెంకటేష్, నామసాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ వైతాళికులు

## వట్టి కోట ఆళ్వరు స్వామి

- జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణా రెడ్డి



నల్లగొండ, జూన్ 11 (మనం న్యూస్) : తెలంగాణ సహిత రంగంలో గ్రంథాలయ ఉద్యమంలో ఎనలేని కృషి చేసిన వట్టి కోటి కోట అళ్వార స్వామి తెలంగాణ వైతాళికులుగా నిలిచిపోయారని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రంథాల యంలోని విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గ్రంథాల యాల ద్వారా ప్రజలను చైతన్య పరచడానికి వట్టి కోట చేసిన సేవలు మరువలేనివ్వని అన్నారు. గ్రంథాలయాల స్థాపికుడుగా ప్రజల మనిషిగా ప్రజల్లో సుస్థిర స్థానం నిలుపుకున్న వ్యక్తిగా వట్టికోట నిలిచారని అన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయానికి సోలార్ సౌక ర్యం కల్పించాలని చైర్మన్ రేగట్టే మల్లికార్జునెడ్డి కలెక్టర్ కు విన్నవిం చారు. స్పందించిన కలెక్టర్ పరిశీలించి ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. గ్రంథాలయ చైర్మన్ మాట్లాడుతూ గ్రంథాలయ ఉద్యమాని కి వట్టికోట అళ్వార స్వామి సేవలకు అనుగుణంగా గ్రంథాలయంలో పాఠకులకు సౌకర్యాలు అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను చైర్మన్ సాల్వతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి బాలమ్మ ,గ్రంథాలయ సిబ్బంది కట్ట నాగయ్య ,నిర్మల దేవి, శ్రీనివాస్, గ్రంథాలయ సిబ్బం ది పాఠకులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో గడ్డివాము దగ్ధం



చొప్పదండి, జూన్ 11 (మనం న్యూస్): చొప్పదండి మం డల కేంద్రంలోని నూనె శేఖర్ అనే వ్యక్తి వ్యవసాయ భూమి లో గడ్డివాము, గుడిసె దగ్ధమైన సంఘటన చోటు చేసుకుం ది. విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో షార్ట్ సర్క్యూట్ జరిగి గడ్డివాము, గుడిసె ఇతర సామాగ్రి పూర్తిగా దగ్ధమై దాదాపు మూడు లక్షల రూపాయలు ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు శేఖర్ పేర్కొ న్నాడు. చొప్పదండిలోని 821/సి లో ఎ.1-20 గుంటల వ్యవ సాయ భూమిలో వరి సాగు చేసుకుంటున్నాడు. అతని వ్యవ సాయ భూమి నుంచే విద్యుత్ శాఖ అధికారులు 11 కెవి విద్యు త్ లైను వేయగా తనకు భవిష్యత్తులో నష్టం వాటిల్లే ప్రమాద ముందని విన్నవించినా విద్యుత్ శాఖ పట్టిం చుకోలేదని బాధి తుడు వాపోయాడు. చుట్టుపక్కల ఉన్న నర్సింహా రైస్ మిల్లు, హరిప్రియ రైస్ మిల్లుతో పాటు ఇతర రైస్ మిల్లులు ఉండడంతో వారి ఒత్తిడి మేరకు తన వ్యవసాయ భూమిలోని గుడిసె మీదుగానే లైన్ వేసారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 10వ తేదీన మధ్యాహ్నం 3 గంటల ప్రాంతం లో విద్యుత్ లైన్ షార్ట్ సర్క్యూట్ అయి తన గుడిసె, గడ్డివా ము, ఇతర సామాగ్రి అంతా దగ్ధమయ్యిందని, ఈ విషయాన్ని కప్పి పుచ్చుకునేం దుకు విద్యుత్ శాఖ అధికారులైన లైన్ మెన్ మంటలకు దగ్ధమవుతున్న సమయంలోనే కేవలం అరగంట లోనే అట్టి విద్యుత్ లైన్‌ను వెంటనే మరమ్మత్తులు చేయించార ని తెలిపారు. రెండేళ్ల క్రితం విద్యుత్ పోల్లు పడిపోయినప్పటికీ వాటిని మరమ్మత్తు చేయలేదని, విద్యుత్ స్థంబాలు సైతం అస్త వ్యస్తంగా ఉన్నాయని, విద్యుత్ వైర్లు సైతం అక్కడనే ఉన్నాయ ని పేర్కొన్నారు. కేవలం విద్యుత్ శాఖ, రైస్ మిలర్ల మిలాఖత్ తో వారి నిర్లక్ష్యం మూలంగా గడ్డివాము, గుడిసె ఇతర సా మాగ్రి దగ్ధమై దాదాపు మూడు లక్షల రూపాయలు ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు వాపోయాడు. భవిష్యత్తులోనూ ఆ విద్యుత్ లైన్‌తో ప్రమాదముందని, వెంటనే దానిని తొలగిం చాలని కోరుతున్నారు.

## టిపిజెఎంఎ నూతన కార్యవర్గం



కరీంనగర్, జూన్ 11 (మనం న్యూస్):కరీంనగర్ జిల్లా కేంద్రంలోని టిపిజెఎంఎ కార్యాలయంలో అధ్యక్షులు వి.నరేం దర్ రెడ్డి ఆధ్వర్యంలో సంఘం ఎన్నికలను ఆదివారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షు లుగా ఎస్వీజెసి కళాశాలల కరస్పాండెంట్ ఊట్కూరి మహిపాల్ రెడ్డి, జనరల్ సెక్రెటరీగా మాస్ట్రో ఇన్స్టిట్యూట్స్ ఎ.రాజేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదే విధంగా అసోసియేట్ అధ్య క్షులుగా ఎం.రాజేందర్, సిహెచ్.రాజేశ్వర్ రెడ్డి, జి.శ్రీనివాస్, వై.వెంకటేశ్వర రావు ఉపాధ్యక్షులుగా, ట్రెజరర్ గా ఎస్.వెంక ట్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఎల్.తిరుపతి, ఎం.వేణుమాధ వ్, జాయింట్ సెక్రటరీగా ఏ.శ్రీనివాస్, అడ్వైజర్ గా పి.సంప త్‌రావులను ఎన్నుకున్నారు.

# దేశంలోని రాజకీయ పార్టీలన్నీ బిసిలకు వ్యతిరేకమే

- బిసిల సంక్షేమం కోసం పోరాడుతున్న బిఎస్పీ ఒక్కటే
- బిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామచంద్రం
- బిఎస్పీలోకి భారీగా చేరికలు



మానకొండూరు, జూన్ 11 (మనం న్యూస్) : దేశంలోని రాజకీయ పార్టీలన్నీ బిసిలకు వ్యతిరేకంగానే వ్యవహరిస్తున్నాయని, బిఎస్పీ మాత్రమే బిసిల సంక్షేమం, సాధికారత కోసం నిరంతరం పోరాటం సాగిస్తోందని బిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిషాని రామచంద్రం స్పష్టం చేశారు. బిసిలంతా సంఘటితమైతేనే రాజ్యాధికారం సిద్ధిస్తుం దని, ఆ దిశగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చా రు.కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం కొండపల్కల గ్రామంలో బిఎస్పీ సెక్టార్ అధ్యక్షులు వసాల భానుచందర్ ఆధ్వర్యంలో బిసి కుల సంఘాల నాయకులు, ప్రజలు, మహిళలు ఆదివారం బహుజన్ సమాజ్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిషాని రామచంద్రం హాజరై బిఎస్పీ తీర్థం పుచ్చుకున్న వారికి పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీసీ కుల సంఘాల నాయకులు, ముదిరాజ్ సంఘము సలహా దారుడు గట్టు లింగయ్య, గట్టు కొమురయ్య, గౌడ సంఘము నుండి దూలం మహేష్ గౌడ్, మేర సంఘము నుండి మాదిశెట్టి రాజు, నల్ల రామ్ రెడ్డి, శాలి వాహన సంఘము నుండి దరిపెల్లి రామ స్వామి, వేముల భూమయ్య ,చింతనిప్పుల రాజమౌళి, పాశం ఎల్లయ్య యాదవ్, అనేక మంది మహిళలు పార్టీలో చేరారు. మొదట మహాత్మా పూలే చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళు లు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశం లో నిషాని రామచం ద్రం మాట్లాడుతూ తెలంగాణ లో ఏం సాధించారాని దశాబ్ది ఉత్సవాలు జరుపుతున్నారని విమర్శించారు. బహుజన ఉద్యమం వల్లనే బీసీ సమాజం బాగుపడుతుందన్నారు. ఈ దేశంలో, రాష్ట్రంలోని రాజకీయ పార్టీలన్ని బిసిలకు వ్యతిరేకమన్నారు. కాంగ్రెస్ పార్టీ వలన 43 ఏండ్ల పాటు బీసీ లు రిజర్వేషన్ లు లేకుండా అన్యాయం పాలయ్యారని అన్నారు. అంబేద్కర్ వల్లనే రాజ్యాంగం లో ఆర్టికల్ 340 ద్వారా బీసీ సమాజానికి అన్ని రంగాల్లో రిజర్వేషన్ కల్పించబడితే దానిని అమలు చేయకుండా కాంగ్రెస్ అడ్డు పడిందని ఆయన ఆరోపించారు. బీఎస్పీ వ్యవస్థాపకులు కాన్షిరామ్ పోరాటం వల్ల 1993 లో బీసీ లకు 27శాతం రిజర్వేషన్ అమలైతే బిజెపి అడ్డుపడి అనిల్ గోస్వామి అనే ఏబీవీపీ విద్యార్థి కి నిప్పు పెట్టి బీసీ రిజర్వేషన్ లను అడ్డుకోవాలని చూసారని ఆరోపించారు. దేశంలో బిసి కుల గణన ఎందుకు చేయడం లేదని రామచంద్రం ప్రశ్నించారు. రాష్టంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా బిసిలకు వ్యతిరేకమేనన్నారు. బిసిలకు లక్ష రూపాయ లు సహాయం పేరు మీద అనేక బీసీ కులాలను విస్మరించడం అన్యా యం అన్నారు. బహుజన సమాజం సంఘటితం అయితేనే రాజ్యాధికా రం వస్తుందన్నారు. రాజ్యాధికారం ద్వారానే అన్ని సమస్యలు పరిష్కా రం అవుతాయాన్ని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే బాలకిషన్ బాగుచేస్తాడ నుకుంటే అక్రమ ఇసుక దంద చేస్తూ, పేదల భూములను కబ్జా చేస్తూ తీట పాటలు పాడుతూ, కోతి మాటలు మాట్లాడుతున్నాడని విమర్శిం చారు. మానకొండూర్ మండలం ఎంపీపీ పదవి బీసీ లకు రిజర్వు అయితే ఎవరికో దొడ్డి దారిన భూ స్వామ్య కుటుంబానికి కోటి రూపా యలకు అమ్ముకొని బీసీ లకు అన్యాయం చేసారన్నారు. దీని మీద ఎక్కడైనా చర్చ కు సిద్ధమని సవాల్ విసిరారు. స్వరాష్ట్రంలో జంప్ జలానిలకే తప్ప నిజమైన తెలంగాణ ఉద్యమకారులకు అన్యాయం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా ఇంచార్జ్ మంద బాలయ్య, జిల్లా కార్యదర్శి కుమ్మరి సంపత్, మండల అధ్యక్షులు దాసరి కొమురయ్య,ప్రధాన కార్యదర్శి అరెల్లి రాజు, మండల కార్యదర్శి గన్నరం రమేష్, కొండపల్కల బూత్ అధ్యక్షులు శ్రీనివాస్ అజయ్ దేవగన్, సీనియర్ నాయకులు సిరిసిల్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సింగపురం ఇందిర



లింగాల ఘనపూర్, జూన్ 11, మనం న్యూస్ : లింగాల ఘనపూ ర్ మండలం వడిచర్ల గ్రామంలో మాజీ వార్డ్ మెంబర్ సీనియర్ కాం గ్రెస్ నాయకులు సానిక బిక్షపతి ఇటీవల మరణించగా టిపిసిసి ప్రధా న కార్యదర్శి, స్టేషణ్ ఘన్‌పూర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఇంచార్జ్ సింగ పురం ఇందిర వారి స్వగహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. వారితోపాటు జనగాం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు లింగాజి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీస ర దిలీప్ రెడ్డి, లింగాల గణపురం మండల పార్టీ అధ్యక్షులు శివకుమా ర్, మండల ప్రచార కార్యదర్శి ఆంజనేయులు, మండల కార్యదర్శి భీమరాజు, వడిచర్ల గ్రామ శాఖ అధ్యక్షులు పరశురాములు, మాజీ ఎంపీటీసి సోమనరసయ్య, కానుగంటి కిష్టయ్య, గండి నరసయ్య, పళ్ళ సత్యం, ఉపేందర్, సానిక మహేష్, యాదగిరి, జోగు ఎల్లయ్య, ఎరకల రాములు, వడిచర్ల గ్రామ నాయకులు కార్యకర్తలు పరామ ర్శించారు

# ఉద్యమ స్ఫూర్తిని రగిలించడంలో కవులు, రచయితల పాత్ర కీలకం

- అదనపు కలెక్టర్ సత్యప్రసాద్




సిరిసిల్ల టౌన్, జూన్ 11 (మనం న్యూస్): తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించి, ప్రజల్లోకి తీసుకు వెళ్ళడంలో కవులు, రచయితల పాత్ర కీలకమని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు. రాష్ట్ర అవతరణ ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ సాహిత్య దినోత్సవాన్ని పురస్కరిం చుకుని పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సిరిసిల్ల పట్టణంలోని సినారె గ్రంథాలయంలో నిర్వహించిన కవి సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 'తెలంగాణ అస్తిత్వం, తె లంగాణ ప్రగతి' అనే కవితాంశంపై కవి సమ్మేళనంకు విచ్చేసిన కవులు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకా లపై అభిప్రాయాలను తాము స్వయంగా లిఖించిన కవితల ద్వారా మది నిండుగా వినిపించారు. వారి కవితల ద్వారా కళా వేదికలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సంద ర్భంగా సత్య ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఉద్య మ స్ఫూర్తి రగిలేలా ప్రజా బాహుల్యంలోకి చొచ్చుకుపోయేలా లిఖించి న పలు కవితలు, పాటలు చాలా వరకు ప్రభావితం చేశాయని అన్నా రు. కవితలు వినసొంపుగా బాగున్నాయని, కవి సమ్మేళనంలో పా ల్గొనడం ఆనందంగా ఉందని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర పవర్ లూమ్, టెక్స్ టైల్ కార్పొరేషన్ చైర్మెన్ గూడూరు ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణ సాధ కులు, రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సారథ్యంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని నలు దిక్కులా చాటి చెప్పేలా అంగరంగ వైభవంగా తెలంగాణ దశాబ్ది వేడుకలు నిర్వహించుకుం టున్నామని అన్నారు. తెలంగాణ రాకముందు ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వాలు కవులకు, కళాకారులకు తగిన గుర్తింపు ఇవ్వలేదని, ప్రత్యేక రాష్ట్రం సిద్ధించాక కవులను, కళాకారులను ప్రత్యేకంగా గౌరవించుకుం టున్నామని పేర్కొన్నారు. మానేరు, మూలవాగు ప్రాంతం నుండి తెలంగాణ ఉద్యమాన్ని ఉద్రూతలూగించిన కవులు ఎందరో ఉన్నారని, వారిలో సినారె ముఖ్యమైన వారన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అకునూరి శంకరయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కవులు, కళాకా రులను ఆదరిస్తుందని, ప్రభుత్వానికి మార్గనిర్దేశనం చేసే, ప్రజలకు లాభం చేసే కవితలు రాయాలని అన్నారు. జిల్లా గ్రంథాల యం కవులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా మాట్లాడుతూ కవిత్వం ఏ అంశాన్నైనా ప్రభావితం చేస్తుందని, ఉమ్మడి రాష్ట్రంలో కవులు, కళాకారులకు ఆదరణ కరువైందని, ప్రస్తుతం అన్ని రంగాలను పటిష్టం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తున్నారని అన్నారు. జిల్లా పౌరసంబం ధాల అధికారి మామిండ్ల దశరథం మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కవులు వినిపించిన కవితలన్నింటినీ సేకరించి, కవితా సంకలనాన్ని ప్రచురిస్తామని తెలిపారు. 40 మందికి పైగా కవులు తెలంగాణ అస్తిత్వం, తెలంగాణ ప్రగతి అనే కవితాం శంపై తమ అభిప్రాయాలను కవితల రూపంలో వివరించారన్నారు. అనంతరం కవితలు వినిపించిన కవులందరినీ అతిథులు నగదు పారితోషికం, ప్రశంసాపత్రాలు, జ్ఞాపిక, శాలువాతో ఘనంగా సత్క రించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పి.బి.శ్రీనివాస చారి, విశిష్ట అతిథులు జూకంటి జగన్నాథం, జనపాల శంకరయ్య, కవులు ఎలగొండ రవి, అడెపు లక్ష్మణ్, వాసరవేణి పరుశురాం, తదితరులు పాల్గొన్నారు.

## సారంగపాణి అచ్చమ్మ కుటుంబాలకి అండగా ఉంటా : ఎమ్మెల్యే శంకర్ నాయక్



మహబూబాబాద్, జూన్ 11(మనం ప్రతినిధి) : ఎడ్ల సారంగ పాణి బానోత్ అచ్చమ్మల కుటుంబాలకి బిఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు.మహబూబాబాద్ పట్టణంలోని 05 వ వార్డు, అనంతారంకు చెందిన ఎడ్ల సారంగపాణి, బానోత్ అచ్చమ్మలు ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ భాదితుల ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదా ర్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మర్నేని వెంకన్న, నాయిని రంజిత్, సూదగని మురళి, తేళ్ల శ్రీను, లునవత్ అశోక్, వెంకన్న, శేషాద్రి, భారాస నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా గ్రూప్ 1 పరీక్ష

మరిపెడ, జూన్ 11(మనం న్యూస్): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని రెండు సెంటర్లలో గ్రూప్ 1 పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. అభ్యర్థులు ఉదయాన్నే సెంటర్ల వద్దకు చేరుకున్నారు. అధికారులు పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేయగా పోలీసులు సెంటర్ల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎవరిని ఎలక్ట్రిక్ గ్యాడ్జెట్లు లోనికి తీసుకెళ్లనీయకుండా తనిఖీలు చేశారు. మరిపెడ సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాలలో మొత్తం 288 అభ్య ర్థులకు గానూ 172 మంది హాజరు కాగా, 116 మంది గైర్హాజ రైయ్యారు. అదే విధంగా ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాలలో మొత్తం 425మంది అభ్యర్థులకు గానూ 312మంది హాజరు కాగా, 113మంది గైర్హాజరైనట్లు అధికారులు వెల్లడించారు.



## రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ ప్రచారం రథం

- ప్రారంభించిన దమ్మపేట కాంగ్రెస్ నాయకులు

దమ్మపేట, జూన్ 11 (మనం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల కేంద్రలో అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ ప్రచార రథంని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రారంభించారు.. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ యువత, యువశక్తిని మేలుకొలిపే దిశగా రాజీవ్ గాంధీ యూత్ డిక్లరేషన్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ కలదు కనుక ఆన్లైన్ పరీక్ష జూన్ 18 న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జరుగుతుందని అదేవిధంగా 60 ప్రశ్నలు 60 నిమిషాలు ఉంటుందని అర్హత గల వయస్సు 16 నుంచి 35 సంవత్సరాలు వయసున్న వారు దీనికి అర్హులని రిజిస్ట్రేషన్ తేదీ జూన్ 17 వరకు అవకాశం కలదు అని అలాగే సంచలనాత్మక తెలంగాణ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా తెలంగాణ యువతను మేలుకొలిపే దిశగా రిజిస్ట్రేషన్ కొరకు మిస్డ్ కాల్ ఇవ్వవలసిన నెంబర్ 7661899899 ఎస్ఎంఎస్ పొందుతారు వచ్చిన లింక్తో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అత్తులూరి వెంకట రామారావు, పసుమర్తి చిన్న బాబు, చల్లా పోలయ్య, పిరుమల్ల కృష్ణ మూర్తి, పగడాల కృష్ణరావు, చిన్నం శెట్టి చిట్టిబాబు , పసుపులేటి వెంకటేశ్వరరావు, పసుమర్తి కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

## కుసుమ జగదీష్ మరణం బాధాకరం

- జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి కోలేటి భవాని శంకర్



పినపాక, 11 (మనం న్యూస్): ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ అకాల మరణం పట్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి కోలేటి భవాని శంకర్ గారు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్లో ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎంతో మంచి నాయకుడిగా పేరు సంపాదించుకున్న జగదీష్ మరణం చాలా బాధాకరమని అన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

## చిన్నారిని దీవించిన జడ్పీ చైర్మన్, మున్సిపల్ చైర్ పర్సన్



మధిర, జూన్ 11 (మనం న్యూస్): మధిర శ్రీ రాస్తు కల్యాణ మండపం నందు జరుగుతున్న చావా సత్యం మానవరాలి ఓనీల అలంకరణ వేడుకలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ మరియు మధిర మునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక లత జయాకర్, మధిర పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు పల్లపోతు వెంకటేశ్వరరావు, మాజీ ఆత్మ కమిటీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరావు పాల్గొని చిన్నారిని దీవించారు.

## మందకృష్ణ మాదిగను కలిసిన వలాపురం గ్రామస్తులు

చింతకాని, జూన్11(మనం న్యూస్): ముదిగొండ మండలం పరిధిలోని వలాపురం గ్రామస్తులు ఎంఆర్పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగని కలిసి తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాలలో తమ గ్రామంలో తమకు జరిగిన అన్యాయాన్ని వివరించారు.. గ్రామంలోని మాదిగ జనాభా 200 మందిమాలల జనాభా 120 మంది1) మూడు ఎకరాల భూమి 9 ఎకరాల ప్రభుత్వం మంజూరు చేస్తే అందులో మాల సామాజిక వర్గానికి 3గురుకి ఇవ్వడం జరిగింది.. మాదిగ సామాజిక వర్గానికి భూమి ఇవ్వలేదు..2) డబల్ బెడు రూం 40ఇల్లు మంజూరు అవ్వగామాదిగ లకు 8మాలలకు 24 3) ఇళ్ల స్థలాలు 16 మంజూరు అవ్వగా..మాదిగ లకు 3మాలలకు12 ఇలా ప్రతి సంక్షేమ పథకాల్లో మాదిగల పట్ల ఇవ్వక్షత చూపుతున్న లింగాల కమల్ రాజు ఏకపక్షంగా వ్యవహరిస్తున్న అధికారులు మరియు సర్పంచ్ తీవ్ర అన్యాయాన్ని చేస్తున్నారని మందకృష్ణ మాదిగ వివరించడం జరిగింది ...ఈ కార్యక్రమంలో నాగరాజు ,శేషగిరి, వినయ్, రాజు, కిట్టు పాల్గొన్నారు.

## చెట్టును ఢీకొని వ్యక్తి మృతి



కారేపల్లి రూరల్, జూన్11 (మనం న్యూస్) : ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం మండలంలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించి పోలీసుల కథనం ప్రకారం మండల పరిధిలోని చింతల బోడు తండ గ్రామానికి చెందిన వాంకుడోత్(35) శోభన్ ఖమ్మం నుంచి ఇంటికి వెళుతుండగా ఇల్లందు ఖమ్మం ప్రధాన రహదారి పై ఊట్కూరు స్టేజి వద్ద గేదేను తప్పించబోయి కరెంటు స్తంభాన్ని ఢీకొట్టడంతో అక్కడికక్కడ మృతి చెందాడు. శోభన్ భార్య మౌనిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని కారేపల్లి ఎస్సై పుష్పల రామారావు దర్యాప్తు చేస్తున్నారు.

# నియోజకవర్గ ప్రజల కోసమే నా జీవితం

- ప్రజల సమస్యలను తీర్చేందుకే వస్తున్నా
- మీ అందరి ఆశీర్వాదమే నా బలం
- నాలుగేళ్లుగా గ్రామాల్లో విశేష అభివృద్ధి
- పేద గిరిజనులకు డబుల్ ఇళ్లు కట్టిస్తా
- డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్



మరిపెడ, జూన్ 11 (మనం న్యూస్): నియోజకవర్గ ప్రజల కోసం తన జీవితం అంకితం చేశానని, ఇక్కడ ప్రజలతో మమేకమై 43ఏళ్లుగా క్షేత్ర స్థాయిలో ఉంటూ సేవ చేస్తున్నానని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. ఆదివారం ఆయన మరిపెడ మండలంలోని జెండాల తండా, బురహాన్ పురం, గిరిపురం, గుండెపుడి, బొత్తల తండా, గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతోనే ఇన్నేళ్లు సేవ చేసే భాగ్యం కలిగిందని, మరో మారు అభివృద్ధి చేసిన తనకే ఓటు వేయాలని కోరారు. 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి అవసరా



లను తీర్చానన్నారు. నియోజకవర్గంలో పక్క జిల్లాల టూరిస్టుల మాటలు నమ్మేవారు ఎవరు లేరని, కావాలని కొంత మంది పని గట్టుకుని తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. తాను ఎన్నికల ప్రచారం నిర్వహించటంలేదని ప్రజలకు నాలుగేళ్లుగా తాను చేసిన అభివృద్ధిని వివరించేదుకు, గ్రామాలను మరింత అభివృద్ధి చేసేందుకు.. పనులు ప్రారంభించేందుకు వస్తున్నా అన్నారు. ప్రజలు తమకు ఉన్న సమస్యలు సామరస్యంగా వివరించాలని, అధికారులను సమన్వయ పరుస్తూ వెంటనే పరిష్కరిస్తానన్నారు. ప్రజా క్షేత్రంలో రెడ్యానాయక్ అందరికి సుపరిచితుడే అని.. తన జీవితం తెరచిన పుస్తకం లాంటిదని ఎవరెన్ని చెప్పినా తాను చేసిన మంచిని ప్రజల్లో నుంచి చెరిపేయలేరని గుర్తు చేశారు. నియోజకవర్గానికి తాను చేసిన పనే తనను మరోమారు ఎమ్మెల్యే చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నియోజికవర్గంలో గడచిన నాలుగేళ్లలో అన్ని విధాల అభివృద్ధి చేశామని, గ్రామాలను పట్టణాల తరహాలో మార్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే అన్నారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని ఏ గ్రామానికైనా వసతులు కొరవడితే తనకు తెలియజేయాలన్నారు. నియోజకవర్గంలోని ప్రజలకు అన్ని విధాల సంక్షేమం అందించానని, ఇక రోడ్ల నిర్మాణంలో డోర్నకల్ నియోజకవర్గం రాష్ట్రంలోనే నెం1 నిలిచిందన్నారు. అదే విధంగా ఐదేళ్ల క్రితం ఈ ప్రాంతం కరువ కాటకాలతో ఉండేదని, నేడు కాళేశ్వరం జలాలు తెచ్చి సాగునీరందించాన్నారు. అదే విధంగా మిషన్ భగీరథతో ఇంటింటికి తాగునీరందించి మహిళల కష్టాలు తీర్చానన్నారు. నేడు రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని, అందరికి ఉపయోగపడే విధంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. కరీనంగర్ సభలో ముఖ్యమంత్రి వికలాంగులకు రూ.3116 నుంచి రూ.4116వేల పింఛన్ పెంచారని, అదే మాదిరిగా బీసీ కులాల ఉపాధి ప్రోత్సాహానికి రూ.1లక్ష అందజేసే మహత్తర కార్యక్రమం ప్రారంభించారన్నారు. దేశంలో మరే రాష్ట్రంలో కూడా ఈ విధంగా పథకాలు లేవని ప్రజల ఆర్థిక ప్రగతి కోసం, అభ్యున్నతి కోసం అహర్నిషలు కృషి చేస్తున్న కేసీఆర్ ను మరో మారు సీఎం చేసి తెలంగాణను ఇంకా అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ సందర్భంగా జెండాల తండా, బొత్తల తండా వాసులు డబుల్ ఇళ్ల మంజూరు చేయాలని కోరగా 15ఇళ్లు తప్పకుండా రెండు నెలల్లో మంజూరు చేస్తానని మాటిచ్చారు. ఎమ్మెల్యే హామీతో తండా వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు కుడితి మహేందర్ రెడ్డి, గుగులోత్ వెంకన్న, ఆయూబ్ పాషా, ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్, సర్పంచ్లు జెండాల తండా సర్పంచ్ రమా రెడ్యా, గుండెపుడి సర్పంచ్ కిషన్ రెడ్డి, గిరిపురం సర్పంచ్ జనార్ధన్, ఎంపీటీసీలు గుగులోత్ రమేష్, పులుసు రజిత చిరంజీవి, కేసముద్రం మార్కెట్ వైస్ చైర్మెన్ రాంపెల్లి రవి, బీఆర్ఎస్ నాయకులు అజ్మీర రెడ్డి, గంధసిరి కృష్ణ, శంకర్, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

## టీచర్ల బదిలీలు, ప్రమోషన్లు ప్రభుత్వం వెంటనే చేపట్టాలి

- టీఎస్ యుటిఎఫ్ మణుగూరు మండల అధ్యక్షులు షేక్ మీరా హుస్సేన్



మణుగూరు, జూన్ 11 (మనం న్యూస్): ప్రభుత్వం,విద్యారంగ సమస్యల పరిష్కారంపై దృష్టి సారించి టీచర్ల ప్రమోషన్లు, బదిలీలను వెంటనే చేపట్టాలని 11 జూన్ 2023 న మణుగూరులో మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మణుగూరు మండల అధ్యక్షులు, పినపాక మండల ప్రధాన కార్యదర్శి షేక్ మీరా హుస్సేన్, బానోత్ భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న సందర్భంగా విద్యారంగ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న మూడు డిఏలను విడుదల చేయాలని, జూలై 1,2023 నుండి అమలయ్యే విధంగా నూతన వేతన సవరణ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న బడిబాటను తమ సంఘం స్వాగతిస్తూ బడిబాటలో కరపత్రాల ద్వారా ప్రభుత్వ బడుల్లో విద్యార్థులను చేర్పించుటకు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. టీచర్ల బదిలీలు ప్రమోషన్లు లేక ఉపాధ్యాయ వర్గం తీవ్ర నైరాశ్యంలో ఉందని కావున, వెంటనే ప్రభుత్వం చొరవ తీసుకొని సమస్యల్ని పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు నూతన విద్యా సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ బడులను బలోపేతం చేయడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ట్రెజరర్ మే రెడ్డి ఇంద్రసేనారెడ్డి, ఉపాధ్యక్షురాలు తోట విజయలక్ష్మి, సీనియర్ నాయకులు రత్న ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పేదవారికి పాత దుస్తులు పంపిణీ చేసిన లంక కొండయ్య




మధిర, జూన్ 11 (మనం న్యూస్): మధిర అజాద్ రోడ్డు లో ప్రముఖ సామాజిక సేవకుడు (మధిర ఆశ మిత్ర) ఆరోగ్య పరివేక్షకుడు లంకా కొండయ్య బృందం నిర్వహిస్తున్న మహాత్మాగాంధీ ఉచిత ఓల్ క్లాత్ బ్యాంక్ కు కొంత మంది ధనవంతులు వారి పిల్లలు ఇంజీనీరింగ్ చదివే సాఫ్ట్ వేర్ పాపలు యొక్క బిగుతైన డ్రస్ లు మంచి డ్రస్ లు కొండయ్య బృందం నకు అందజేయగా ఆదివారం కొండయ్య గృహా వద్దకు నిరుపేద యువత, కాలేజ్ పిల్లలు, పేద మహిళలు వచ్చి వారికి కావలసిన సైజ్ లు సెలెక్ట్ చేసికోని ఉచితంగా తీసుకోని వెళ్లినారు. ఇంకా ఎవరకైనా కావలిసిన వారు వచ్చి తీసుకో ని వెళ్లవచ్చు. మీ బిగుతైన బట్టలు మాకు అందించవచ్చును అని బ్యాంక్ నిర్వహకులు లంకా కొండయ్య అన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు



కారేపల్లి రూరల్, జూన్ 11 (మనం న్యూస్): మండల పరిధిలోని మధురనగర్ తండా చెందిన భూక్య మతిలాల్–లక్ష్మి కుమారుడు దినేష్–సౌజన్య, భాగ్యనగర్ తండాకు చెందిన వాంకుడొత్ వీరన్న–కౌసల్య కుమారుడు భరత్–దివ్య వివాహ వేడుకల్లో ఆదివారం బిఆర్ఎస్ నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, నూతన జంటకు శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అజ్మీర వీరన్న, సర్పంచ్ బాణోత్ బాణోత్ పద్మ రాందాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడొత్ నరేష్,జిల్లా నాయకులు బత్తుల శ్రీనివాసరావు, నాయకులు హనుమ నాయక్, రూప లా నాయక్, ఉప సర్పంచ్ మోహన్ రావు, మాలోత్ పతియా నాయక్, గుగులోత్ మోతిలాల్, రవి తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా కొనసాగుతున్న హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమం



మధిర, జూన్ 11 (మనం న్యూస్): హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమంలో భాగంగా మధిర నియోజకవర్గ శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో మధిర పట్టణంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, డివిజన్ కమిటీ అధ్యక్షుడు షైక్ బాజీ, గౌసుద్దీన్(షన్ను) ఆధ్వర్యంలో హనుమాన్ కాలనీ,ముస్లిం కాలనీ లో ప్రజలతో మమేకమై ఇంటింటికి తిరుగుతూ రాహుల్ గాంధీ సందేశ కరపత్రాన్ని ప్రజలకు అందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధికి ఆమడ దూరంలో హనుమాన్ కాలనీ, ముస్లిం కాలనీ లు ఉన్నాయి. భట్టివిక్రమార్క వేసిన రోడ్లు తప్ప మున్సిపాలిటీ వారు రోడ్లు వేయలేదు. మున్సిపాలిటీ పాలకవర్గం అసలు ఆ కాలనీలు ఉన్నాయి అనే విషయం మర్చిపోయినట్టుగా ఉంది.. నడవడానికి రోడ్లు లేవు, కాలువలు లేవు, కనీసం వీధిలైట్లు వెలగక పోతున్న పట్టించుకునే నాధుడే లేడు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ కట్టించిన ఇళ్లలోనే నేటికీ ప్రజలు జీవనం వెళ్ళదీస్తున్నారు. మున్సిపాలిటీ పాలకవర్గం ట్యాంక్ బండ్ పై ఓవర్ బ్రిడ్జిపై స్ట్రిప్ లైట్లు పెట్టి ఇదిగో మధిర వెలిగిపోతుంది అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకోవడమే తప్ప వాస్తవానికి పట్టణంలో సమస్యలు గ్రామ స్థాయి కన్నా అధ్వాన్నంగా ఉన్నాయి, మున్సిపాలిటీ పాలకవర్గం, కమిషనర్, కౌన్సిలర్లు అసలు ప్రజల సమస్యలు పట్టించుకోవడమే లేదు.. హనుమాన్ కాలనీ ముస్లిం కాలనీ ప్రజలను కలిసి కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుందని, ప్రతి సంక్షేమ పథకాన్ని కాంగ్రెస్ నిర్వర్తిస్తుందని తెలియజేస్తూ భవిష్యత్తులో రాబోయేది ఇందిరమ్మ రాజ్యం అని, ప్రజల బతుకులు మారే రోజులు ఆసన్నమైందని ప్రజలతో చెప్పారు. ప్రతి గడప గడపకు తిరుగుతూ భవిష్యత్తులో కాంగ్రెస్ అధికారంలో వస్తుంది అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరుతుందని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వెంటనే ముస్లిం కాలనీ, హనుమాన్ కాలనీలో సీసీ రోడ్లు వేస్తామని, కాలువలు కట్టిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇందిరమ్మ ఇంటికి 5 లక్షల ఆర్థిక సహాయం, 500లకే గ్యాస్ సిలిండర్ఇస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, నియోజకవర్గం ఐఎన్టియుసి అధ్యక్షుడు కోరంపల్లి చంటి, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాణావత్ వెంకట్ రమణ నాయక్, పట్టణ బీసీ అధ్యక్షుడు బిట్రా ఉద్దండయ్య, డివిజన్ కమిటీ అధ్యక్షులు బండారి నరసింహారావు, గద్దల లాలయ్య, గద్దల విజయ్, ఆదిమూలం శ్రీనివాస రావు, మైలవరపు చక్రి, జమీల్ పాషా మరియు డివిజన్ కమిటీ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవి లేకున్నా మీలో ఒకడిగా ఉంటా

- కారేపల్లి మండలంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే



కారేపల్లి, జూన్ 11 (మనం న్యూస్); పదవి ఉన్న, లేకున్నా ఎప్పటికీ మీలో ఒకటిగానే ఉంటానని వైరా నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు బానోతు మదన్లాల్ అన్నారు ఆదివారం సింగరేణి మండలంలో విస్తృతంగా పర్యటించారు. శుభకార్యాలు, బాధితుల పరామర్శలు చేస్తూ గ్రామస్తులతో కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులతో మమైకమే మదన్లాల్ పర్యటన సాగింది. గ్రామ కుడలిలో కూర్చున్న గ్రామస్తులను వారి పక్కన కూర్చొని వారి యోగక్షేమాలు, సమస్యలను అడిగి తెసుకుకోని వెంటనే సంబంధింత అధికారులతో మాట్లాడారు. సారూ మీరే రావాలి, మీతోనే అభివృద్ధి అంటూ గ్రామస్తులు పేర్కొనడంతో కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం బలంగా అభివృద్ధి చెందుతుందని వచ్చే ఎన్నికల్లో సైతం కేసీఆర్ను ఆశీర్వదించాలని మదన్ లాల్ కోరారు. మధురానగర్తండాలో భూక్యా మోతీలాల్ కుమారుడి వివాహ వేడుకకు హాజరై వధువరులను ఆశీర్వాదించారు. కారేపల్లి విశ్రాంత ఉపాధ్యాయుడు చెవుల వెంకటేశ్వర్లు అనారోగ్యం నుండి కొలుకుంటున్న విషయం తెలుసుకుని ఆయన ఇంటికి వెళ్ళిన మాజీ ఎమ్మెల్యే పరామర్శించి ఆరోగ్యం గురించి అరా తీశారు. కారేపల్లిఖూ2 ఎంపీటీసీ జడల వసంత భర్త, ఉద్యమకారుడు జడల వెంకటేశ్వర్లు ఇటివల అనారోగ్యంకు గురికాగా ఆయనను పరామర్శించారు. మంగళి తండాలో జారోత్ వీరన్నఖూలలితల కుమార్తె చిన్నారి శ్యామల చెవుల కుట్టు వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. మంగళితండాలో అనారోగ్యంతో బాధపడుతున్న దారావత్ రాములును పరామర్శించారు. నీటి సమస్య తీర్చాలని వినతిమాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్లాల్ మంగళితండాలో పర్యటన సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. తమ గ్రామాన్ని పంచాయతీ చేసి అభివృద్ధికి బాటలు వేశారని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంగళితండాలో మంచినీరు సరఫరా జరిగ లేదని తెల్పటంతో స్పందించిన ఆయన వెంటనే మిషన్ భగీరథ ఏఈ కి ఫోన్ చేసి మంగళితండా నీటి సమస్యను వివరించారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే వెంట రైతు బంధు మండల మాజీ కన్వీనర్ హన్మకొండ రమేష్, ఉపసర్పంచ్ దారావత్ వెంకటాద్రి, బీఆర్ఎస్ నాయకులు ఎస్కె.గౌసుద్దీన్, అజ్మీర నరేన్, అజ్మీర వీరు, బర్మావత్ కోటి, దారావత్ వికాస్, బబ్బుల ఉపేందర్, బానోత్ రాజేష్, జర్పుల రమేష్, కందుల సామేల్, భూక్యా మోహన్రావు, బొల్లి అప్పారావు, లాలు, ఖాలీలుల్లాఖాన్, హరీష్, పిల్లలమర్రి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా దశాబ్ది ఉత్సవాలు..

- సాహిత్య దినోత్సవంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి రూ.1116/- బహుమతి ప్రధానం
- తెలంగాణ సాహిత్య కవులలో మంచి పట్టులేదు..
- జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్
- జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ





పెద్దపల్లి, జూన్ 11 (మనంప్రతినిధి): జిల్లాలో వైభవోపేతంగా రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు జరుగుతున్నాయని జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. ఆదివారం రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా స్థానిక ఆర్.ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన తెలంగాణ సాహిత్య దినోత్సవ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్, జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ, స్థానికసంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, ఎమ్మెల్యేలు దాసరి మనోహర్‌రెడ్డి, కోరుకంటి చందర్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్బంగా జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ మాట్లాడుతూ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన తెలంగాణ సాహిత్య దినోత్సవ వేడుకల్లో కవులకు శుభాకాంక్షలు తెలిపారు.

**తెలంగాణ సాహిత్య కవులలో మంచి పట్టులేదు..**

**జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్..**

తెలంగాణ సాహిత్య దినోత్సవ వేడుకలలో పాల్గొన్న కవులలో సరైనా సాహిత్యంపై పట్టు లేకపోవడం శోచనీయమని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. జిల్లాలోని సాహిత్య కవులలో పద్య కవితల్లో మంచి ప్రతిభ కనబర్చకపోవడం బాధకరమని, జిల్లాలో





కవులు సాహిత్యం, పద్య, వచన కవితలలో ప్రతిభ కనబర్చే కవులు ముందుకు రాకపోవడం దురదృష్టకరమని, వచ్చే ఉత్సవాలకైనా ప్రజలలో ఉద్యమ భావజాలం సజీవంగా ఉండేలా కవులు సాహిత్యంలో రాణించి, మంచి పట్టు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. జూన్ 22వరకు జరిగే దశాబ్ది వేడుకలలో ప్రజలు ఉత్సాహవంతంగా పాల్గొనాలని జడ్పీచైర్మన్ పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ సాహిత్య దినోత్సవాన్ని ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రగతి, అస్థిత్వం అంశాలపై కవితలు రాయాలని కవులను ఆహ్వానించి వేడుకలు నిర్వహించామని, జిల్లాలో మొత్తం 36మంది కవులు తమ కవితలు పంపారని, కవుల పేర్లు లేకుండా పారదర్శకంగా జడ్జీలకు కవితలు పంపి విజేతలను ఎంపిక చేసామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోసాహిత్య వేడుకలలో 3విభాగాలలో మొదటి స్థానంలో నిలిచిన వారికి రూ.5వేలు, రెండవ స్థానంలో నిలిచిన వారికి 4వేలు, మూడో స్థానంలో నిలిచిన వారికి రూ.3వేలు బహుమతులు అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సాహిత్య దినోత్సవ వేడుకలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి రూ.1116లను అందజేశారు. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధనలో కళాకారులు, కవులు కీలక పాత్ర పోషించారని, ఉద్యమ భావజాలం వ్యాప్తిలో కవులు, రచయితలు, కళాకారులు నిస్వార్థంగా పనిచేశారని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రఘువీర్‌సింగ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్, జిల్లా అటవి అధికారి శివయ్య, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన, సంబంధించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూములు పేదలకు పంచాలి

- రాజారం గ్రామంలో డబల్ బెడ్రూమ్స్‌లలో లబ్ధిదారులు ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి: న్యూడెమోక్రసీ

తిరుమలాయపాలెం, జూన్ 11 (మనం న్యూస్): తిరుమలాయపాలెం మండలం రాజారం గ్రామంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపకాలు జరిపి దాదాపు సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు లబ్ధిదారులు ఎవరు కూడా డబల్ బెడ్ రూమ్లలో ఉండటం లేదని ఒకరు ఇద్దరు ఉంటే వారికి అనేక రకాల ఇబ్బందులు కలుగుతున్నాయని అక్కడ డబల్ బెడ్ రూమ్ సమస్యలు పరిష్కరించాలని, మంచి నీటి సమస్య, సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీ సమస్యతో ఉన్నటువంటి రెండు కుటుంబాలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మొత్తం డబల్ బెడ్ రూమ్లలో లబ్ధిదారులను ఉండే విధంగా ప్రభుత్వం పరిశీలించి చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో మరొకరికి అవకాశం కల్పించాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ప్రతినిధి బృందం ఈరోజు డబల్ బెడ్ రూమ్లను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు పంపకాలు జరిపినటువంటి డబల్ బెడ్ రూమ్‌లలో ఎవరు ఉండకపోవటం వలన నిరుపయోగంగా ఉండటం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని కొంతమంది అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటం వలన ఉన్నటువంటి రెండు కుటుంబాల వారు బయోందోలనలో ఉన్నారని తక్షణమే ప్రభుత్వ అధికారులు స్పందించి రాజారంలో డబల్ బెడ్ రూమ్ లను పరిశీలించి అక్కడ ఉండే వారికి అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుమండలంలోని కాకరవాయి, రఘునాధపాలెం గ్రామాలలో ఇంతవరకు డబల్ బెడ్రూంలు పూర్తి కాలేదని మధ్యలోనే ఆగటం వలన ప్రభుత్వ సొమ్ము వృధా అయి కాంట్రాక్టర్లు అధికారులు కుమ్మక్కై డబల్ బెడ్రూమ్స్ పూర్తి చేయలేదని ప్రభుత్వ నిధులను స్వాహా చేయటం వలన ఈ సమస్య పరిష్కారం కాలేదని వారు అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వలన అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్రూమ్స్ పూర్తి కాలేదని తక్షణమే ప్రభుత్వ అధికారులు డబల్ బెడ్ రూమ్‌లను పూర్తి చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుమండలంలోని అన్ని గ్రామాలలో నిరుపేదలకు స్థలాలు ఉన్నటువంటి నిరుపేదలకు ఐదు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణం కొరకు కేటాయించాలనీ, రేషన్ కార్డులు మంజూరు చేయాలని, మండలంలోని అన్ని గ్రామాలను సర్వే చేసి ప్రభుత్వ భూములు పేదలకు పంచాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ గ్రామ కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి, వీరబోయిన మల్లయ్య , మందుల రవి, కొప్పుల సుగుణమ్మ, పేర్ల మల్సూర్, బిక్షం, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆణిముత్యాన్ని అదుకోండి..

- ఉన్నత చదువు కోసం నిరీక్షణ
- పేదరికమే ఉన్నత విద్యకు దూరం





చింతపల్లి జూన్ 11(మనం న్యూస్): నేటి సమాజంలో అమ్మాయిలకు అన్నీ రంగాల్లో తగిన ప్రాధాన్యతతో పాటు ఉన్నత విద్య కోసం ప్రభుత్వం సహకరిస్తుంది. ఉన్నత విద్య కోసం విద్యార్థినీ ఆర్థిక పరంగా అదుకుంటే లక్ష్యసాధన కోసం కృషి తల్లిదండ్రుల కోరిక తీర్చిందుకు సిద్ధంగా ఉంది.రంగారెడ్డి నల్గొండ జిల్లా సరిహద్దు ప్రాంతంలోని యాచారం మండలం పాత మాల్ మార్కెట్ యార్డుకు చెందిన అబ్బయ్య, భార్య సరితలకు కుమార్తె చందన. ఈ అమ్మాయి రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపట్నం ఖానాపూర్‌లోని సెంటెన్స్ హైస్కూల్లో పదవ తరగతి పూర్తి చేసింది. ఇటీవల్ల వెలువడిన పదవ తరగతి వార్షిక పరిక్షల్లో చందనకు 2022-2023 (విద్యా సంవత్సరం)లో 9.5 (జీపీఏ) సాధించి ప్రతిభ సాధించింది. చిన్నపటి నుంచి చందన కుటుంబ పేదరికంతో జీవనం సాగిస్తుంది. చందన మాత్రం పట్టు వదలని విక్రమార్కునిలా లక్ష్యసాధన కోసం పక్కా ప్రణాళిక తయారు చేసుకోని రాత్రింబవల్లు చదివి 10వ తరగతిల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాల గుర్తింపు తీసుకవచ్చింది. సమాజంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదరికంతో ఉన్న వారిని గుర్తించి సంక్షేమ పథకాలు అందజేస్తోంది. సీఎం కేసీఆర్, ఐటీ, పురపాలిక శాఖ మంత్రి కేటీఆర్ స్పందించి చందన కుటుంబ సభ్యులను ఆర్థిక పరంగా అన్నీ విధాలు అదుకోవాలని వారు కోరుతున్నారు. సమాజంలో చందనకు ఆర్థిక పరంగా అదుకుంటే ఉన్నత విద్య చదుకోవడానికి అనుకులంగా ఉంటుంది. చందన (గూగుల్ పే.. 8309746629).

## బూడిద గ్రామాల్లోకి వస్తుంది

- బిటిపిఎస్ వెంటనే స్పందించి నివారణ చర్యలు చేపట్టిన యాజమాన్యం
- స్పందించి నివారణ చర్యలు చేపట్టడం పట్ల హర్షం



మణుగూరు, జూన్ 11 (మనం న్యూస్) : బిటిపిఎస్ బూడిద గ్రామాల్లోకి వస్తుందని గ్రామాల వాతావరణు కలుషితం అవుతుందని, బూడిదతో నిండిన గాలి పీల్చడం వల్ల అనారోగ్యాలకు గురి అయ్యే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారని, వెంటనే బూడిద నివారణ చర్యలు చేపట్టాలని పత్రికా ముఖంగా మరియు ఫోన్ ద్వారా బిటిపిఎస్ యాజమాన్యం దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించి బూడిద నివారణ చర్యలు చేపట్టారని సిపిఐ ఎంఎల్ ప్రజాపందా మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్‌ర్డ్డి తెలిపారు. యాజమాన్యం వెంటనే స్పందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. యాజమాన్యం పిలుపు మేరకు శనివారం సాయంత్రం యాజమాన్యంతో బుడిద చెరువును సందర్శించి, బూడిద నివారణ చర్యలను పరిశీలించారు. బూడిద లేవకుండా నీళ్ల కొడుతున్నప్పటికీ బూడిద చెరువు చివర నీరు అందకపోవడం వలన బూడిద లేస్తుందని, అలా లేవకుండా వాటర్‌తొ తడుపుతామని, బూడిద గ్రామాల్లోకి రాకుండా చూస్తామని బిటిపిఎస్ యాజమాన్యం హామీ ఇచ్చిందన్నారు. కావున ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని అన్నారు.

# తెలంగాణ ఉద్యమంలో సాహిత్యానిదే కీలక పాత్ర

- కొత్తగూడెం ఎంఎల్‌ఏ వనమా వెంకటేశ్వరరావు
- కవులు కళాకారులు ఉద్యమానికి ఊపిరి పోసారు
- తెలంగాణ యాస, భాషలు ఇతరులు అనుకరించే స్థాయికి వచ్చాం



భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 11 (మనంప్రతినిధి) : తెలంగాణ ఉద్యమంలో సాహిత్యందే కీలక పాత్ర అని, ఉద్యమంలో గళం గళం కలిపిన కవులని కొత్తగూడెం శాసనసభ సభ్యులు వనమా వెంకటేశ్వర



రావు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన సాహితి దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కవులు, కళాకారులకు పుట్టినిల్లు భద్రాద్రి కొత్తగూడెం అని చెప్పారు. పాల్వంచ నుండి తెలంగాణ ఉద్యమం ప్రారంభమైనట్లు చెప్పారు. ఈ ప్రాంత వాసులకు అన్యాయం జరుగుతుందని వెలుగెత్తి చాటిన ఉద్యమ కారులున్న జిల్లా అని చెప్పారు. పాల్వంచ ఉద్యమాల గడ్డ అని, ఎందరో మహనీయులు త్యాగం చేశారని వారి త్యాగ నిరతిని కొనియాడారు. తెలంగాణ కు జరుగుతున్న అన్యాయలపై కవుల గేయాలు ప్రజలను ఆలోచింపచేసాయని చెప్పారు. సాహిత్యంపై ముఖ్యమంత్రి కి ఎనలేని ప్రేమ ఉన్నదని, ఆనాటి ఉద్యమ స్ఫూర్తిని రానున్న తరాల వారికి తెలియచేసేందుకు సాహిత్య దినోత్సవం జరుపుకుంటున్నట్లు చెప్పారు. దశాబ్ది ఉత్సవాల్లో కళాకారులు త్యాగ నిరతిని తలుచుకోవడం చాలా సంతోషమని చెప్పారు. గేయాలు ఉద్యమానికి ఊపిరి ఇచ్చాయని, కవులు కళాకారులు రాష్ట్ర సాధనలో ప్రముఖ ప్రఖ్యాత పోషించారని చెప్పారు. దశాబ్ది ఉత్సవాల్లో కవులు, కళాకారులను సత్కరించుకోవడం మన అదృష్టమని చెప్పారు. తెలంగాణ సాయుధ పోరాటంలో సాహిత్యం ఉద్యమంలా వెలిగి ప్రజలను చైతన్య వంతులను చేసినట్లు చెప్పారు. ఇల్లందు శాసనసభ్యులు బాణోత్ హరిప్రియ మాట్లాడుతూ, తెలంగాణ సాయుదపోరాటంలో సాహిత్యం ఉద్యమంలా వెలిగినట్లు చెప్పారు. ప్రజలను చైతన్య పరిచే విధంగా ఆనాటి నుండి నేటి వరకు సుద్దాల అశోక్ తేజ నుండి కాళోజీ వరకు ప్రజలను చైతన్యం, జాగృత పరిచాయని చెప్పారు. కవుల గేయాలు ప్రజలను చైతన్యం, జాగృతి చేశాయని చెప్పారు. నిధులు, నీళ్లు, నియామకాలు ప్రధాన అజెండాగా తెలంగాణ ఉద్యమం సాగినట్లు చెప్పారు. రైతు కష్టాలు తీర్చేందుకు రైతుబంధు చేపట్టినట్లు చెప్పారు. సంపదను పెంచి ప్రజలకు సంక్షేమ పథకాలు పంచుతున్నట్లు చెప్పారు. 80 వేల ఉద్యోగాలు భర్తీకి దశల వారిగా భర్తీ చేపడుతున్నట్లు చెప్పారు. అన్ని రంగాల వారు సంతోషంగా ఉండే విధంగా ముందుకు పోతున్నట్లు చెప్పారు. తెలంగాణ యాస, భాషలతో వేలాది, లక్షలాది మంది ని చైతన్యం చేసినట్లు చెప్పారు. రాష్ట్ర ఏర్పాటు తదుపరి తెలంగాణ యాస, భాషలు ఇతరులు అనుకరించే స్థాయికి ఎదిగినట్లు చెప్పారు. సాహితీ దినోత్సవంలో తమ కవితలు వినిపించడానికి వచ్చిన కవులను అభినందించారు.

నేడు ఏ సినిమాలోనైనా తెలంగాణ యాసలో పాటలు లేకుండా ఉండే పరిస్థితి వచ్చిందని చెప్పారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ.. కవుల కలాల నుండి జాలు వారిన సాహిత్యం తెలంగాణ రాష్ట్ర సాధనకు ఎంతో ఉపయోగ పడినట్లు చెప్పారు. కవులు, కళాకారుల కవితలు పాటలు ద్వారా తెలంగాణ ప్రజలను చైతన్య వంతులను చేసినట్లు చెప్పారు. వీరందరి కవితల వల్ల తెలంగాణ కావాలన్న ఆకాంక్ష పెరిగినట్లు చెప్పారు. తెలంగాణ వద్దని అడ్డుపడిన వారిని సైతం చైతన్య వంతులను చేసారని చెప్పారు. రాష్ట్ర ఏర్పాటు తదుపరి గొప్ప ప్రగతి సాధించామని చెప్పారు. రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ భావితరాలకు తెలియ చెందేందుకు సాహిత్యం, చరిత్ర తెలిపేందుకు సాహితీ దినోత్సవ వేడుకలు ఎంతో ఉపయోగ పడుతున్నాయని చెప్పారు. ఈ సాహితీ వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరు విజేతనేనని చెప్పారు. సాహితీ వేడుకలకు చిన్నారులు సైతం రావడం చాలా సంతోషమని చెప్పారు. మన జిల్లా నుండి రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని అవార్డులు సాధించాలని చెప్పారు. పెద్దలు ముందు కవితలు చడవడమే గొప్ప అవకాశమని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, డిపిఆర్ఓ శ్రీనివాస్, మహిళ సంక్షేమ అధికారి సబిత, సిపిఓ శ్రీనివాసరావు, విద్యాశాఖ కో ఆర్డినేటర్ సైదులు సీనియర్ కవులు దిలావర్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి, ఎన్‌ఎస్పీ అధికారులకు కండ్లు లేవా..?

- అస్తవ్యస్తంగా ఎడమ కాలువ కట్టలు
- గండ్లతో పొంచి ఉన్నప్రమాదం
- నష్టపోతున్నఅన్నదాతలు
- ఎడమ కాలువ కట్టలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే జూలకంటి



మిర్యాలగూడ రూరల్, జూన్ 11 (మనం న్యూస్): నాగార్జునసాగర్ ఎడమ కాలువ కట్టలు అస్తవ్య స్తంగా మారాయని ప్రభుత్వానికి, ఎన్ ఎస్పీ అధికా రులకు కళ్ళు కనిపించడం లేదా అని రైతు సంఘం రాష్ట్ర ఉపా. ధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. ఆదివారం మండలంలోని ఇలాపురం, అన్నపురెడ్డిగూడెం గ్రామాలలో అస్తవ్యస్తంగా ఉన్న ఎడమ కాలువ కట్టలను రైతులతో కలిసి పరిశీలించారు. సుమారు రెండు కిలోమీటర్ల వరకు కాలువలో నడిచి రైతుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. లిఫ్టులను పరిశీలించారు. ప్రమాదకరంగా ఉన్న యాద్గారి పల్లి మేజర్ కాల్వ కట్టను చూసి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ, ఖమ్మం జిల్లాలలో ఎడమ కాలువ ఆయకట్టు లైనింగ్ పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయ న్నారు కాల్వ ఆధునికరణ పనులు పూర్తిస్థాయిలో చేపట్టలేదని కాల్వ మధ్య, మధ్యలో లైనింగ్ పనులు వదిలేసారని చెప్పారు మిర్యాలగూడ మండలంలోని ఐలపురం, అన్నపురెడ్డిగూడెం కాలువల మధ్యలో సుమారు మూడున్నర కిలోమీటర్ల వరకు లైనింగ్ పనులు చేపట్టకపోవడంతో కాల్వకట్టలు బలహీనంగా మారాయన్నారు. పంటలకు సాగునీరు విడుదల చేసే సమయంలో కాల్వ కట్టలు కోతకు గురై గండ్లు పడే అవకాశం ఏర్పడిందన్నారు. వర్షాకాలం సమయంలో కాలువకు గండ్లు పడి పంట పొలాలు, చుట్టుపక్క గ్రామాలు ముంపుకు గురయ్యే ప్రమాదం ఉందని చెప్పారు గతంలో కూడా కాలువకు గండ్లు పడి పంట పొలాలు గ్రామాలు మునిగిపోయాయని దీనివల్ల రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. మరో రెండు నెలలు వానాకాలం సీజన్ రాబోతుందని బలహీనంగా ఉన్న కాల్వకట్టను ఇలాగే వదిలేస్తే ప్రమాదం పొంచి ఉంటుందని చెప్పారు ఈ రెండు నెలల కాలంలో మిగిలిపోయిన లైనింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు కాలువ కట్టల పరిస్థితిపై ఎన్‌ఎస్పీ అధికారులు జిల్లా కలెక్టర్ స్పందించి క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి లైనింగ్ పనులను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఉమ్మడి రాష్ట్రంలో లిఫ్ట్ రైతుల పరిస్థితి ఆగమ్య గోచరంగా ఉందని తెలంగాణ రాష్ట్రంలో మన లిఫ్టులను మనమే నిర్వహించుకుందామని చెప్పి ఇప్పుడు తెలంగాణ రాష్టంలో లిఫ్టులను పట్టించుకోకుండా ఉండటం సరైనది కాదన్నారు.. లిఫ్టులు పనిచేయకపోవడంతో లిఫ్ట్ రైతులకు నీళ్ల పూర్తిస్థాయిలో అందటం లేదన్నారు. ఎల్ 11,12, ఎల్13,14లలో తూములను కిందికి దించాలన్నారు. లిఫ్ట్ మరమ్మతులను వెంటనే చేపట్టి, ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. నిర్వహణ బాధ్యతను ప్రభుత్వమే తీసుకోవాలన్నారు. కాలువ లైనింగ్ పనులు, లిఫ్టులను మరమ్మతులు చేపట్టకపోతే రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, వేములపల్లి వైసీపీ పాదూరి గోవర్ధన, రైతు సంఘం జిల్లా నాయకులు పాల్వాయి రామ్ రెడ్డి,కోట్ల శ్రీనివాస్ రెడ్డి, సీఐటీయూ జిల్లా నాయకులు రొంది శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా నాయకులు పాలేపల్లి గోవింద్ రెడ్డి, లిఫ్ట్ చైర్మన్ పూర్ణచందర్రావు, ప్రణీత్ రెడ్డి, పాదిలా వెంకన్న, మల్లయ్య, కోడిరెక్క మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# క్షమాపణలు ఎవరు ఎవరికీ చెప్పాలి ?

- క్షమాపణలు చెప్పాల్సి వస్తే కాంగ్రెస్ పార్టీయే చెప్పాలి
- అదీ లక్ష సార్లు
- క్షమాపణలే కాదు ఇక్కడి నుండి ఢిల్లీ దాకా ముక్కులు నేలకు రాయాలి
- క్షమాపణ డిమాండ్ చేసే వారికి సిగ్గుండాలి
- అసలు క్షమాపణలు ఎందుకు చెప్పాలి
- తెలంగాణా ప్రజల తరఫున డిమాండ్ చేస్తున్నా
- వ్యవసాయానికి 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నందుకా
- రికార్డు స్థాయిలో ధాన్యం ఉత్పత్తులు చేస్తున్నందుకా
- అందుకే కాంగ్రెస్ పార్టీ నేతలు గల్లీ నుండి ఢిల్లీ వరకు ముక్కు నేలకు రాయాలి
- లక్ష సార్లు క్షమాపణ చెప్పాలి
- విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్ రెడ్డి



నల్గొండ, జూన్ 11(మనం ప్రతినిధి) : క్షమాపణలు ఎందుకు చెప్పాలి.నిజంగా క్షమాపణలు చెప్పాల్సి వస్తే కాంగ్రెస్ పార్టీయే చెప్పాల్సి ఉంటుందని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నేతలకు ఉద్బోధించారు. క్షమాపణలే కాదు ఇక్కడి నుండి ఢిల్లీ దాకా ముక్కు నేలకు రాయాలని ఆయన డిమాండ్ చేశారు.క్షమాప ణలు కుడా ఒక్కసారి కాదని లక్ష సార్లు క్షమాపణలు, వెయ్యి సార్లు గల్లీ నుండి ఢిల్లీ వరకు 50 వేల సార్లు ముక్కు నేలకు రాసుకుంటూ పోతే తప్ప ఉమ్మడి నల్లగొండ జిల్లాకు ఏడూ దశాబ్దాలుగా చేసిన పాపానికి విముక్తి కలుగుతుందని ఆయన ఎద్దేవాచేశారు. క్షమాపణలు ఎందుకు చెప్పాలి.వ్యవసాయానికి ఉచితంగా 24 గంటల నాణ్యమైన విద్యుత్ ను అందిస్తున్నందుకా, వరుసగా 16 పంటలకు సాగు ఖ్చిజ్టూ ఖీ97అందించినందుకా8,ఉమ్మడి నల్లగొండ జిల్లా ను ఫ్లోరోసిస్ నుండి విముక్తి చేసి మిషన్ భగీరథతో ఇంటింటికి మంచినీరు అందించి దాహార్తి ని తీర్చినందుకా ఎందుకు క్షమాపణలు చెప్పాలో చెప్పాలని ఆయన నిలదీ శారు.హైదరాబాద్ కు పోవాలి అంటే పాస్ పోర్టులు కావాలి..వీసాలు కావాలి అన్నోడికి వంగి వంగి దండాలు పెట్టి పదవుల కోసం పెదవులు మూసుకుని సాగర్ ఎడమ కాలువా రైతాంగాన్ని వంచనకు గురి చేసింది మీరు,మీ బాస్ రాజశేఖర్ రెడ్డి కాదా అని ఆయన ప్రశ్నించారు.తెలం గాణా ఏర్పాటుకు అడ్డుపడిన రాజశేఖర్ రెడ్డి 2014 మీరు పొత్తు పెట్టుకున్న చంద్రబాబులే కదా కృష్ణా జలాల దోపిడీకి పాల్పడ్డది. అటు వంటి జలదోపిడి గాళ్ల జలదోపిడిని నిలువరించ లేక పోయినందుకు మీరు ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలకు క్షమాపణలు చెప్పాల్సింది మేము కాదని ఆయన స్పష్టం చేశారు. అసలు క్షమాపణ పదం ఉచ్చరించేందుకే కాంగ్రెస్ నాయకులు సిగ్గు పడాలని ఆయాన అన్నారు. మీరు అధికారంలో ఉన్నప్పుడే కదా ఓ కుగ్రామంలో పుట్టి ఉమ్మడి నల్లగొండ జిల్లాను ఫ్లోరోసిస్ కబళించింది అని ఆయన నిలదీశారు.మీ నిర్వాకంతోటే కదా రెండు లక్షల పై చిలుకు జనానికి నడ్డి విరిగి ఎము కలు గుళ్ల అయింది నిజం కాదా అని కాంగ్రెస్ నేతలపై విరుచుకు పడారు. అటువంటి నిర్వాకం నుండి మునుగోడు తో సహా ఉమ్మడి నల్లగొం డ జిల్లాను బయట పడేసి సురక్షిత నీరు తాపిస్తున్నందుకా క్షమాపణలు అంటూ ఆయన దుయ్యబట్టారు.టెల్ ఎండ్ పేరుతో సాగర్ ఎడమ కలువా మొదటి తూము రాజవరం మొదటి మేజర్ ను 55 ఏండ్లుగా ఎండపెట్టిన పాపం కాంగ్రెస్ పార్టీది కాదా...40 ఏళ్లుగా జిల్లాను శాసిం చిన మీది కాదా ప్రజలకు జవాబు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.పర్యావరణం అనుమతులు, పై ప్రాంతంలో పులులు భయపడ తాయంటూ కాకమ్మ కబుర్లతో కాలయాపన చేసింది చాలక సొరంగం అంటూ సోది ముచ్చట్లు చెబుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నాయకులను చూస్తుంటే 'నవ్వి పొదురు గాక నాకెటి సిగ్గు' అన్న చందంగా కనిపిస్తుందన్నారు.ఆ మాట కొస్తే కాంగ్రెస్ పార్టీలో పాద యాత్రలు నాయకుల ఉనికిని చాటు కోవడానికే నని అందులో భాగమే భట్టి పాదయాత్రగా ఆయన అభివర్ణించారు. పార్టీలో పట్టు కోసం పాదయాత్రలలో ఒకరితో ఒకరు పోటీ పడి పార్టీలో పట్టు కోసం పరుగు పందెం పెట్టుకున్నట్లు కనిపిస్తుంది మినహా ఎక్కడా ప్రజల కోసం ఆ యాత్ర సాగియినట్లు కనిపించడంలేదన్నారు. ఇప్పుడు క్షమాపణలు చెప్పా లని డిమాండ్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ హయాంలో ఏనాడైనా సాగర్ ఎడమ కాలువ కింది భూములకు వరుసగా రెండు పంటలకు నీళ్లు ఇచ్చిన చరిత్ర ఉందా అని ఆయన ప్రశ్నించారు. ఆంధ్రా బాస్ లకు ఢిల్లీ పెద్దలకు దడుసుకుని లాగులు తడుపుకునే తెలంగాణా కాంగ్రెస్ నాయకులు క్షమాపణలు కోరే ముందు గురివింద సామెత గుర్తుకు తెచ్చుకోవలన్నారు. 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా కు మేము నాటిన మొక్కలే అంటూ బీరాలు పలుకుతున్న కాంగ్రెస్ నాయకులు మీ ఎలుబడిలో రాజస్థాన్, ఛత్తీస్ ఘడ్ లలో ఎందుకు మొలకెత్తలేదని ఆయన ఎద్దేవా చేశారు.అదే 2014 కు పూర్వం ఉమ్మడి జిల్లాలో సాగులో ఉన్న భూమి ఎంత...2014 తరువాత సాగులోకి వచ్చింది ఎంత... అప్పటి దిగుబడి ఎంత ఇప్పుడు దిగుబడి ఎంత అన్నది లెక్కలు తెలీకుండా మాట్లాడుతున్న మీ తెలివి తక్కువ తనాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటు న్నారన్నారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 40 లక్షల పై చిలుకు మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడితో రికార్డ్ సృష్టించిన విషయం నిజం కాదా అని ఆయన కాంగ్రెస్ నేతల మీద ఫైర్ అయ్యారు. వరసగా 16 పంట లకు నీళ్లు యిచ్చి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సాగు భూములను సస్య శ్యామలం చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దని అటువంటి మహానేత ముందు వంగబడి 1000 సార్లు ముక్కు నేలకు రాస్తే తప్ప మీరు చేసిన పాపం నుండి విముక్తి కాజలరన్నారు.అంతెందుకు 2014 కు పూర్వం ఏనాడైనా లాఠీ చార్జీలు లేకుండా విత్తనాలు,ఎరువులు అందించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ రికార్డ్ లో ఉందా అని ఆయన పేర్కొన్నారు.వేసవికాలంలో నీటి దాహార్తిని తీర్చాలి అంటూ అడపడచులు రోడ్డెక్కి హాహాకారాలు చేసిన రోజులు ఒక్కసారి యాది చేసుకోవాలని ఆయన కాంగ్రెస్ నేతలకు ఉపదేశించారు. అటువంటి పార్టీ ,ఆ పార్టీ నాయకులు పార్టీలో ఉనికి కోసం పాద యాత్రలు, పరుగు పందేలు పెట్టుకుంటే తప్పు లేదని ముఖ్యమంత్రి కేసీఆర్ క్షమాపణలు చెప్పాలి అంటేనే ప్రజల పక్షాన ఆ పార్టీని నిలదీయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మీరే ఉద్యగ నియామకాలు ఎప్పటికప్పుడు చేపడితే రాష్ట్ర విభజన నాటికి అన్ని ఖాళీలు ఎందుకు ఉన్నాయో సమాదనం చెప్పాలని మంత్రి జగదీష్ రెడ్డి డిమాండ్ డిమాండ్ చేశారు.అదే తెలంగాణా ఏర్పడ్డాకా ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో జరిగిన లక్షా 35 వేల ఉద్యోగ నియమాకాలలో పూర్తిగా తెలంగాణా బిడ్డలే ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. అధికారంలోకి వస్తే దరణిని రద్దు చేస్తాం. యాదాద్రి పవర్ ప్లాంట్‌ను బ్లాస్ట్ చేస్తానన్నందుకే కాబోలు ఈ నాయకులను,ఆ పార్టీని ప్రజలు పూర్తిగా నిరుద్యోగులుగా మార్చారని మంత్రి జగదీష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నేతల పై వ్యంగాస్త్రాలు విసిరారు. ఈ విలేకరుల సమావేశంలో దేవరకొండ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర కుమార్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, నల్లమోతు భాస్కరరావు,కుసు కుంట్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## తెలంగాణలో మూడు రోజుల వర్షాలు

(మొదటిపేజీ తరువాయి)

అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో నేడు, రేపు, ఎల్లుండి పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీంతోపాటు పలు ప్రాంతాల్లో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.ఈ నేపథ్యంలోనే తెలంగాణకు వాతావరణ శాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలో రాగల రెండు రోజుల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి -40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశాలున్నాయని అధికారులు తెలిపారు.

### రెండు రోజుల పాటు వడగాల్పులు

సోమ, మంగళవారాల్లో ఖమ్మం, కొత్తగూడెం, ఆదిలాబాద్, కుమురంభీమ్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో, ఆదిలాబాద్. కుమురం భీం, మంచిర్యాల, సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, కొత్తగూడెం, ములుగు, మహబూబాబాద్, వరం గల్, హన్మకొండ జిల్లాల్లో జిల్లాలో వర్షంతో పాటు వడగాల్పులు వీచే అవకాశముందని వాతావరణ కేంద్రం తెలిపింది.

## 2కె రన్ విజయవంతం చేయండి : ఎస్సై స్రవంతి

నేలకొండపల్లి, జూన్11 (మనం న్యూస్): తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సోమవారం కూసుమంచి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న 2కే రన్ విజయవంతం చేయాలని ఎస్సు స్రవంతి కోరారు. ఆదివారం పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఉదయం ఐదున్నర గంటలకు ప్రతి ఒక్కరూ కూసుమంచి మండల కేంద్రం చేరుకోవాలని సూచించారు. యువత ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొని విజయవంతం చేయాలనిఅమె కోరారు

## వైభవంగా గ్రామదేవతల ఊరేగింపు

శంకరపట్నం, జూన్ 11 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం ధర్మారంలో గ్రామదేవతలైన భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి ప్రతిష్టాపన ఊరేగింపు కార్యక్రమాన్ని ఆదివారం గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ గ్రామదేవతల విగ్రహాల శోభాయాత్రను కోలాటం డప్పు చప్పులతో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## బాలింత మహిళ ఆపరేషన్‌పై నిర్లక్ష్యం వహించిన డాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

- సమయపాలన పాటించని వైద్యులను వెంటనే తొలగించాలి
- ఆస్పత్రి పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ఆస్పత్రి పర్యవేక్షకులను వెంటనే సస్పెండ్ చేయాలి
- ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై కలెక్టర్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టాలి
- బాధిత మహిళకు 50 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ప్రభుత్వం న్యాయం చేయాలి
- మహబూబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని ప్రక్షాళన చేయాలి
- బోడ రమేష్ నాయక్లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు



మహబూబాబాద్ జూన్ 11(మనం న్యూస్): బాలింత మహిళ ఆపరేషన్ పై నిర్లక్ష్యం వహించిన డాక్టర్ పై చర్యలు తీసుకోవాలనిసమయపాలన పాటించని వైద్యులను వెంటనే తొలగించాలనిఆస్పత్రి పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ఆస్పత్రి పర్యవేక్షకులను వెంటనే సస్పెండ్ చేయాలని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై కలెక్టర్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టాలని లంబాడీ హక్కుల పోరాట సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బోడ రమేష్ నాయక్ డిమాండ్ చేశారు.ఆదివారంనాడు మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ముందు వివిధ కుల సంఘాలతో పాటు లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బాధితులకు మద్దతుగా న్యాయం చేయాలని పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. శనివారం రాత్రి మహ బూబాబాద్ జిల్లా బయ్యారం మండలం సత్యనారాయణపురం గ్రామాని కి ఎస్సీ కులానికి చెందిన మందుల నవీన్ భార్య అయిన నేహకు ఆపరే షన్ చేయించాలని మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తీసుకురావడం జరిగిందని రాత్రి ఆపరేషన్ జరిగే క్రమంలో వైద్యులు నిర్లక్ష్యం వలన బాలింత మహిళ నేహా ప్రాణాలు కోల్పోవడం జరిగింద న్నారు. నేహా మరణానికి బాధ్యులైన వైద్యులను వెంటనే సస్పెండ్ చేయాలి,తరచుగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో జరుగుతున్న సంఘట నలతో పాటు అవినీతి అక్రమాలకు మద్దతునిస్తున్న ఆసుపత్రి పర్యవేక్ష కులను వెంటనే సస్పెండ్ చేయాలని ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ డిమాండ్ చేశారు. మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో జరుగుతున్న అవినీతి అన్యాయాలపై విచారణ చేసి ప్రక్షాళన చేయాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉండే వైద్యులు సమయపాలన పాటించకుండా ఆస్పత్రిలో ఉండే పేషెంట్లను ఇబ్బందికి గురిచేస్తు వచ్చిన రోగులు ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లే విధంగా చేస్తున్నారని ఆరోపించారు. ఆస్పత్రి పర్యవేక్షకులు చూసి చూడనట్టుగా వ్యవహరిసు ్తన్నారని ఆస్పత్రి పర్యవేక్షకులను వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.బాధిత మహిళ కుటుంబానికి 50 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో బిఎస్పి నాయకులు బూబాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఉబ్బపల్లి శ్రావణ్ ,అసెంబ్లీ కార్యదర్శి సీత ,సాయికిరణ్, శ్రీనివాస్, ఎల్ హెచ్ పి ఎస్ పార్లమెంట్ ఇంచార్జ్ వినోద్ నాయక్, జిల్లా నాయకులు విష్ణు నాయక్ బాధిత కుటుంబం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అక్కడ ప్రాజెక్టు నిర్మిస్తే కాళేశ్వరం డొల్ల ప్రాజెక్టుగా మిగులుతుంది

- గతంలో రెండు ప్రాజెక్టుల నిర్మాణంకు ఒప్పందాలు కుదుర్చుకున్నారు
- కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

హైదరాబాద్, జూన్ 11 (మనం న్యూస్) : తెలంగాణ ఏర్పాటుతో తుమ్మిడిహెట్టి వద్ద ఒక ప్రాజెక్టు, మేడిగడ్డ వద్ద మరో ప్రాజెక్టు ద్వారా అన్నారం, సుందిళ్ల, ఎల్లంపల్లికి నీటి మళ్లింపు చేసేలా మహారాష్ట్రతో కేసీఆర్ ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని.. ఇలా గతంలో రెండు ప్రాజెక్టుల నిర్మాణంకు ఒప్పందాలు కుదుర్చుకున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఎగువన ఉన్న తుమ్మిడి హట్టి వద్ద నీటి లభ్యత ఉన్న దిగువన ఉన్న మేడిగడ్డ వద్ద కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసి రూ. 1.26 లక్షల కోట్ల రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని ఆయన పేర్కొన్నారు. 9 ఏళ్ల నుంచి మహారాష్ట్రతో ఒప్పందం అయిపోయినా తుమ్మిడిహట్టి నిర్మాణం చేపట్టకపోవడంలో అంతర్యమేంటని ప్రశ్నించారు. వార్ధా, పెన్ గంగ వద్ద ప్రాజెక్టు నిర్మిస్తే కాళేశ్వరం ప్రాజెక్ట్ కేవలం పర్యాటక కేంద్రంగా మారుతుందని ఆయన చెప్పారు. ఇక డొల్ల ప్రాజెక్టుగా మిగులుతుందని ఆయన ఆరోపించారు. వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన విమర్శలు గుప్పించారు. జీవన్ రెడ్డి ప్రజానీకంను తప్పుడు తోవ పట్టిస్తున్నారని కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు కదా.. 3 టీఎంసీల పేరుతో పెద్దపల్లి రైతులను మోసం చేస్తున్న విషయం నిజం కాదా ఈశ్వర్ అంటూ ఎమ్మెల్సీ జీవన్రెడ్డి ప్రశ్నించారు. 1.5 టీఎంసీతో ఏర్పాటు చేస్తున్న రోళ్లవాగు ప్రాజెక్టుకు అటవీ భూములకు ప్రత్యమ్నాయ భూములు ఇవ్వకపోవడంతో కనీసం తూము కూడా ఏర్పాటు చేయలేదన్నారు. ఆర్భాటంగా ఏర్పాటు చేసిన దళిత బంధు 22-23 ఆర్థిక సంవత్సరంలో నియోజకవర్గంలోని 1500 మంది నిరుద్యోగులకు 10 లక్షల రూపాయల చొప్పున 17,700 కోట్లు కేటాయించినా ఎందుకు ఇవ్వలేదో సమాధానం చెప్పాలన్నారు. ప్రస్తుతం బీసీల్లో కొందరికి రూ.లక్ష ఇస్తామని ప్రకటిస్తున్నారని, గడిచిన నాలుగేళ్లకు కలిపి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏ విషయం పైన అయినా ఎక్కడ చర్చ పెడతావో చెప్పు కొప్పుల ఈశ్వర్.. అక్కడ చర్చిద్దాం.. దేని మీద చర్చ పెడదామో చెప్పు అంటూ జీవన్ రెడ్డి సవాల్ విసిరారు. కేవలం శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ ద్వారానే ఇప్పటికీ మూడు జిల్లాల్లో 7 లక్షల సాగు అవుతుందన్నారు. చక్కర ఫ్యాక్టరీని 100 శాతం ప్రభుత్వం పరంగా నడిపిస్తామని ఉద్యమ మాటగా చెప్పిన హామీ ఏమైందని ప్రశ్నించారు. కాలుష్యం వెదజల్లే ఇథనాల్ ప్రాజెక్ట్ నివాసిత ప్రాంతాల వద్ద ఏర్పాటు చేయొద్దు అది కొప్పులకు తెలియదా అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. క్రిబ్ కో ప్రభుత్వ రంగ సంస్థ అయితే చక్కర ఫ్యాక్టరీ పునర్నిర్మాణం చేయించాలని డిమాండ్ చేశారు. కేవలం లాభాలు కోసమే ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తున్నారని ఎమ్మెల్సీ జీవన్రెడ్డి అన్నారు.

## బీఆర్ఎస్‌ను ఢీ కొట్టే దమ్ము బీజేపీకే మాత్రమే ఉంది

- పార్టీ బలోపేతంపై చర్చలు..!
- మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి ఇంట్లో బీజేపీ నేతల భేటీ..
- బీఆర్ఎస్, కాంగ్రెస్ పొత్తు ఖాయం : జితేందర్ రెడ్డి

హైదరాబాద్, జూన్ 11, (మనం న్యూస్) : బీజేపీ సీనియర్ నేత, మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి నివాసంలో తెలంగాణ బీజేపీ నేతలు భేటీ అయ్యారు. ఈ సమావేశానికి మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, విజయశాంతి తదితరులు హాజరయ్యారు. గత కొంతకాలంగా టీ-బీజేపీలో జరుగుతున్న పరిణామాలపై వీరు చర్చిస్తున్నట్లుగా తెలుస్తోంది. అటు కర్ణాటక ఎన్నికల్లో బీజేపీ పరాజయం తర్వాత తెలంగాణ రాష్ట్ర రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. దీంతో పార్టీ బలోపేతంపైనే సమావేశం అయినట్లు తెలుస్తోంది. మరోవైపు అధ్యక్ష మార్పు ప్రచారంపై బండి సంజయ్ క్లారిటీ ఇచ్చారు. ఇదంతా తప్పుడు ప్రచారమని కొట్టిపడేశారు. ఇతర పార్టీలు చేసే వదంతులను బిజెపి క్యాడర్ నమ్మవద్దని సూచించారు. ఏదయినా వుంటే బిజెపి పెద్దలే స్వయంగా ప్రకటిస్తారని అన్నారు. పార్టీ లైన్‌లోనే వుంటూ బిజెపి బలోపేతానికి పని చేస్తున్నానని పార్టీ జాతీయాధ్యక్షుడి ఆదేశాలకు కట్టుబడి పని చేస్తామని బండి సంజయ్ పేర్కొన్నారు. తనను రాష్ట్ర అధ్యక్ష పదవినుండి తొలగించి కేంద్ర మంత్రిని చేస్తారంటూ ప్రచారం జరుగుతోందని బండి సంజయ్ అన్నారు. బిజెపిని బలహీన పర్చేందుకు జరుగుతున్న కుట్రల్లో భాగమే ఈ ప్రచారమని అన్నారు. బిజెపి అధిష్టానం తీసుకున్న నిర్ణయాలు ముందుగానే లీకయ్యే అవకాశాలు వుండవని గతంలో ఎప్పుడూ ఇలా జరిగిన దాఖలాలు లేవన్నారు. కాబట్టి ఇప్పుడు కూడా బిజెపి నుండి లీకులు లేవని సంజయ్ అన్నారు.

### బీఆర్ఎస్, కాంగ్రెస్ పొత్తు ఖాయం : జితేందర్ రెడ్డి

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోవడం ఖాయమన్నారు బీజేపీ నేత, మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి. బీఆర్ఎస్‌ను ఢీ కొట్టే దమ్ము బీజేపీకే మాత్రమే ఉందన్నారు. జితేందర్ రెడ్డి ఇంట్లో బీజేపీ నేతల కీలక భేటీ ముగిసింది. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన.. బండి సంజయ్ నాయకత్వంలో రాష్ట్రంలో బీజేపీ ఈ స్థాయికి చేరిందన్నారు. పార్టీని అధికారంలోకి తీసుకురావడమే తమ లక్ష్యమని చెప్పారు. పార్టీలో ఎలాంటి అసంతృప్తి లేదన్న జితేందర్ రెడ్డి.. పార్టీకి సంబంధించిన ఏ నిర్ణయమైనా ఢిల్లీలోనే జరుగుతుందన్నారు. పార్టీ అధ్యక్ష మార్పు అంటూ సీఎం కేసీఆర్ ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఇక మాజీ మంత్రి జూపల్లి, మాజీ ఎంపీ పొంగులేటి ఏ పార్టీలో చేరుతారో వారి ఇష్టమన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ సింగిల్ గానే పోటీ చేస్తోందని, అధికారంలోకి వస్తుందని జితేందర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనతో ప్రజులు విసిగిపోయారని, బీజేపీ పాలనను ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు.

# చరిత్ర సృష్టించిన ఆస్ట్రేలియా.. ఏకైక జట్టుగా..!



లండన్: ప్రతిష్టాత్మక వరల్ టెస్ట్ ఛాంపియన్షిప్ 2021-23 టైటిల్ను ఆస్ట్రేలియా సొంతం చేసుకుంది. భారత్తో జరిగిన ఫైనల్లో సమష్టిగా రాణించిన ఆసీస్ 209 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది.ఈ విజయంతో తొలిసారి టెస్ట్ ఛాంపియన్షిప్ గెలుచుకున్న ఆసీస్.. అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. క్రికెట్ చరిత్రలోనే అన్నీ ఐసీసీ ట్రోఫీలు గెలిచిన ఏకైక జట్టుగా నిలిచింది. ఇప్పటికే ఐదు సార్లు వన్డే ప్రపంచకప్ గెలిచిన ఆస్ట్రేలియా, రెండు ఛాంపియన్స్ ట్రోఫీలను, ఒక టీ20 ప్రపంచకప్ను గెలుచుకుంది. తాజాగా డబ్ల్యూటీసీ ట్రోఫీ కూడా గెలిచి మొత్తం 9 ఐసీసీ టోర్నీల్లో ఛాంపియన్గా నిలిచింది. క్రికెట్ చరిత్రలోనే అత్యంత సక్సెస్ఫుల్ టీమ్గా ఆసీస్ నిలిచింది.ప్యాట్ కమిన్స్ టెస్ట్ కెప్టెన్సీ స్వీకరించిన తర్వాత ఆసీస్ వరుస విజయాలతో దూసుకెళ్తోంది. ప్యాట్ కమిన్స్ కెప్టెన్సీలో యాషెస్ సిరీస్ను 4-0తో కైవసం చేసుకున్న ఆసీస్.. టెస్ట్లో నెంబర్ వన్ టీమ్గా నిలిచింది. డబ్ల్యూటీసీ టైటిల్ గెలవడంతో పాటు పాకిస్థాన్ను సొంతగడ్డపై ఓడించింది.

మరోవైపు భారత్ మాత్రం గత తొమ్మిది ఐసీసీ టోర్నీల్లో ఓటమిపాలైంది. ఇందులో నాలుగు సార్లు ఫైనల్లో ఓడిన భారత్.. మరో నాలుగు సార్లు సెమీఫైనల్లో వెనుదిరిగింది. ఒక్కసారే లీగ్ దశలో ఇంటిదారిపట్టింది.444 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ బరిలోకి దిగిన భారత్ 234 పరుగులకు కుప్పకూలింది. విరాట్ కోహ్లీ(78 బంతుల్లో 7 ఫోర్లతో 49), అంజిక్యా రహానే(108 బంతుల్లో 7 ఫోర్లతో 46), రోహిత్ శర్మ(60 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్తో 43) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఆసీస్ బౌలర్లలో నాథన్ లయన్ నాలుగు వికెట్లు తీయగా.. స్కాట్ బోలాండ్ మూడు వికెట్లు పడగొట్టాడు. మిచెల్ స్టార్క్కు రెండు వికెట్లు దక్కగా.. ప్యాట్ కమిన్స్కు ఓ వికెట్ దక్కింది.

| నెంబర్ | ట్రోఫీ | ప్రత్యర్థి | సంవత్సరం | కెప్టెన్ |
|---|---|---|---|---|
| 1 | వన్డే ప్రపంచకప్ | ఇంగ్లండ్ | 1987 | అలన్ బోర్డర్ |
| 2 | వన్డే ప్రపంచకప్ | పాకిస్తాన్ | 1999 | స్టీవ్ వా |
| 3 | వన్డే ప్రపంచకప్ | భారత్ | 2003 | రికీ పాంటింగ్ |
| 4 | ఛాంపియన్స్ ట్రోఫీ | ఛాంపియన్స్ ట్రోఫీ | 2006 | రికీ పాంటింగ్ |
| 5 | వన్డే ప్రపంచకప్ | శ్రీలంక | 2007 | రికీ పాంటింగ్ |
| 6 | ఛాంపియన్స్ ట్రోఫీ | న్యూజిలాండ్ | 2009 | రికీ పాంటింగ్ |
| 7 | వన్డే ప్రపంచకప్ | న్యూజిలాండ్ | 2015 | మైకేల్ క్లార్క్ |
| 8 | టీ20 ప్రపంచకప్ | న్యూజిలాండ్ | 2021 | ఆరోన్ ఫించ్ |
| 9 | డబ్ల్యూటీసీ | భారత్ | 2023 | ప్యాట్ కమిన్స్ |



# ఇంత చెత్తగా ఆడితే ఎలా గెలుస్తాం : రాహుల్

లండన్: ఆస్ట్రేలియాతో వరల్ టెస్ట్ ఛాంపియన్షిప్ ఫైనల్లో తమ ఓటమికి ఎలాంటి సాకులు లేవని టీమిండియా హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ అన్నాడు. ఈ మ్యాచ్ జరిగిన ఐదు రోజులు టీమిండియా బెస్ట్ క్రికెట్ ఆడలేకపోయిందన్నాడు. జట్టు చెత్త ప్రదర్శనే ఓటమికి ప్రధాన కారణమని అంగీకరించాడు. ఆదివారం ముగిసిన డబ్ల్యూటీసీ 2023 ఫైనల్లో సమష్టిగా రాణించిన ఆస్ట్రేలియా 209 పరుగుల భారీ తేడాతో గెలుపొంది విశ్వవిజేతగా నిలిచింది. ఈ మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై స్పందించిన రాహుల్ ద్రవిడ్.. ఈ ఓటమికి ఎవర్నీ నిందించాల్సిన పనిలేదని, ఆస్ట్రేలియా అత్యుత్తమ ఆట తీరుతో ఛాంపియన్గా నిలిచిందని కొనియాడాడు. తమ జట్టు అన్ని విభాగాల్లో విఫలమైందన్నాడు. 'ఈ పిచ్పై 444 పరుగుల లక్ష్యాన్ని ఛేధించడం చాలా కష్టం. అయితే గత రెండేళ్లలో మేం కఠిన పరిస్థితుల నుంచే పుంజుకొని విజయాలందుకున్నాం. ఈ తరహా భారీ లక్ష్యాలను ఛేధించాలంటే భారీ భాగస్వామ్యం అవసరం. మా జట్టులో పెద్ద ప్లేయర్లు ఉన్నా.. ప్రత్యర్థి ఏ మాత్రం అవకాశం ఇవ్వలేదు.అయితే ఇది 469 పరుగులు చేయాల్సిన పిచ్ ఏ మాత్రం కాదు. మేం తొలి ఇన్నింగ్స్లో సరిగ్గా బౌలింగ్ చేయలేదు. సరైన లైన్ అండ్ లెంగ్త్లో బౌలింగ్ చేసినా.. కాస్త వైడ్గా వేయడం ప్రత్యర్థికి కలిసొచ్చింది. పిచ్పై గడ్డి ఉండటంతో పాటు మైదానాన్ని మబ్బులు కమ్మేయడంతోనే టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్నాం. సాధారణంగా ఇంగ్లండ్లో ఈజీగా బ్యాటింగ్ చేయడం చూస్తుంటాం. ముఖ్యంగా చివరి రెండు రోజులు బౌలింగ్కు ఏ మాత్రం సహకారం లభించదు. మేం 70/3 మంచి ఆరంభాన్నే అందుకున్నాం. కానీ ఆ తర్వాతే చేతులెత్తేసాం. ఈ మ్యాచ్లో మా స్థాయికి తగ్గట్లు ఆడలేకపోయాం. ముఖ్యంగా గత ఐదు రోజుల్లో మా అత్యుత్తమ ప్రదర్శన కనబర్చలేకపోయాం.షెడ్యూల్ కూడా చాలా టైట్గా ఉంది. ఐపీఎల్ తర్వాత డబ్ల్యూటీసీ ఫైనల్ ప్రిపరేషన్స్ కోసం కొన్ని వారాల సమయమే దక్కింది. ఎలాంటి టూర్ గేమ్స్ కూడా లేవు. ఈ విషయంలో ఎవర్నీ నిందిచాలనుకోవడం లేదు. అద్భుతంగా ఆడిన ఆస్ట్రేలియాను మాత్రమే అభినందిస్తున్నా.'అని రాహుల్ ద్రవిడ్ చెప్పుకొచ్చాడు.444 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ బరిలోకి దిగిన భారత్ 234 పరుగులకు కుప్పకూలింది. విరాట్ కోహ్లీ(78 బంతుల్లో 7 ఫోర్లతో 49), అంజిక్యా రహానే(108 బంతుల్లో 7 ఫోర్లతో 46), రోహిత్ శర్మ(60 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్తో 43) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఆసీస్ బౌలర్లలో నాథన్ లయన్ నాలుగు వికెట్లు తీయగా.. స్కాట్ బోలాండ్ మూడు వికెట్లు పడగొట్టాడు. మిచెల్ స్టార్క్కు రెండు వికెట్లు దక్కగా.. ప్యాట్ కమిన్స్కు ఓ వికెట్ దక్కింది.

# ఒలింపిక్స్ ఫైనల్లో కూడా ఒక్క మ్యాచే ఉంటుంది..
## రోహిత్ శర్మకు ప్యాట్ కమిన్స్ కౌంటర్!

లండన్: ప్రతిష్టాత్మక వరల్ టెస్ట్ ఛాంపియన్షిప్ విజేతను ఒక్క మ్యాచ్తో తేల్చడం సరికాదన్న టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ వ్యాఖ్యలపై ఆస్ట్రేలియా సారథి ప్యాట్ కమిన్స్ భిన్నంగా స్పందించాడు. డబ్ల్యూటీసీ ఫైనల్ను మూడు మ్యాచ్ల సిరీస్తో కాకపోతే 16 టెస్ట్ల సిరీస్తో నిర్ణయించినా తమకు అభ్యంతరం లేదన్నాడు. కాకపోతే ఒలింపిక్స్ ఫైనల్లో కూడా ఒక్క మ్యాచ్తోనే విజేతను నిర్ణయిస్తారని తెలిపాడు.భారత్తో జరిగిన డబ్ల్యూటీసీ ఫైనల్లో సమష్టిగా రాణించిన ఆసీస్ 209 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో తొలి డబ్ల్యూటీసీ టైటిల్ గెలుచుకున్న ఆస్ట్రేలియా.. క్రికెట్లో ఉన్న అన్నీ ఐసీసీ ట్రోఫీలు గెలుచుకున్న తొలి జట్టుగా చరిత్రకెక్కింది.ఈ మ్యాచ్ అనంతరం మీడియాతో మాట్లాడిన రోహిత్ శర్మ.. రెండేళ్ల పాటు సాగే వరల్ టెస్ట్ ఛాంపియన్షిప్ విజేతను ఒక్క మ్యాచ్తో తేల్చడం సరికాదన్నాడు. మూడు మ్యాచ్ల సిరీస్తో విజేతను తేల్చడం ఆదర్శంగా ఉంటుందని ప్రతిపాదించాడు. అయితే ఈ ప్రతిపాదనను ప్యాట్ కమిన్స్ ముందు ప్రస్తావించగా.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.'మేం ఇప్పటికే డబ్ల్యూటీసీ ట్రోఫీని గెలుచుకున్నాం. డబ్ల్యూటీసీ ఫైనల్ మ్యాచ్ను 3 మ్యాచ్ల సిరీస్తో కాకపోతే 16 మ్యాచ్ల సిరీస్తో నిర్వహించవచ్చు. ఒలింపిక్స్ ఫైనల్లో కూడా ఒకే మ్యాచ్తో ఆటగాళ్లు పతకాలు సాధిస్తారు.'అని కమిన్స్ చెప్పుకొచ్చాడు. అయితే డబ్ల్యూటీసీ ఫైనల్ను మూడు మ్యాచ్ల సిరీస్ ఫార్మాట్లో నిర్వహించాలనే ప్రతిపాదన రావడం ఇదే తొలిసారి కాదు. డబ్ల్యూటీసీ 2019-21 ఫైనల్లో న్యూజిలాండ్ చేతిలో టీమిండియా ఓడిన తర్వాత అప్పటి కెప్టెన్ విరాట్ కోహ్లీ, రవి శాస్త్రి ఇవే వ్యాఖ్యలు చేశారు. కానీ ఐసీసీ పట్టించుకోలేదు. ఆ దిశగా బీసీసీఐ కూడా ఒత్తిడి చేయలేదు. దాంతో అంతా మరిచిపోయారు.తీరా రెండేళ్ల తర్వాత టీమిండియా మళ్లీ ఫైనల్లో ఓడిపోవడంతో ఈ ప్రతిపాదనను మళ్లీ తీసుకొచ్చారు. అయితే ఈ పద్దతిని కొందరు ఆహ్వానిస్తుంటే మరికొందరు మాత్రం తప్పుబడుతున్నారు. ఓటమికి ఇదో సాకుగా చెప్పే ప్రయత్నం చేస్తున్నారని కొందరంటే.. రెండేళ్ల పాటు జరిగే టోర్నీలో విజేతను ఒక్క మ్యాచ్తో తేల్చడం సరికాదని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. అప్కమింగ్ సైకిల్లోనైనా ఐసీసీ ఈ ప్రతిపాదనను సీరియస్గా తీసుకుంటుందో లేదో చూడాలి.

మనం సినిమా

manamcinema

# బ్రో టీజర్పై ఇంట్రెస్టింగ్ అప్డేట్.!

ప్రస్తుతం మన టాలీవుడ్లో తెరకెక్కుతున్న ఇంట్రెస్టింగ్ మల్టీ స్టారర్ చిత్రాల్లో అయితే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మరియు మెగా మేనల్లుడు సాయి ధరమ్ తేజ్ నటిస్తున్న డివోషనల్ ఎంటర్టైనర్ చిత్రం బ్రో ది అవతార్ కూడా ఒకటి. మరి వెర్సటైల్ నటుడు, దర్శకుడు సముద్రఖని తెరకెక్కిస్తున్న ఈ సినిమాపై మేకర్స్ ఎప్పటికప్పుడు ఇంట్రెస్టింగ్ అప్డేట్స్ కూడా ఇస్తుండగా ఫ్యాన్స్ అయితే ఎప్పుడు నుంచో ఈ టీజర్ కోసం చూస్తున్నారు. మరి ఈ అవైటెడ్ టీజర్పై సముద్రఖని లేటెస్ట్ గా అప్డేట్ ఇచ్చినట్టుగా తెలుస్తుంది. ప్రస్తుతం సినిమా టీజర్ వర్క్ కూడా నడుస్తుంది అని మంచి సమయం చూసి అతి త్వరలోనే టీజర్ ని అయితే రిలీజ్ చేస్తామని తెలిపారు. అలాగే ఈ చిత్రానికి అయితే డబ్బింగ్ పనులు కూడా శరవేగంగా కంప్లీట్ అవుతున్నాయని కన్ఫర్మ్ చేశారు. ఇక ఈ చిత్రానికి అయితే థమన్ సంగీతం అందిస్తుండగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వారు నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ జూలై 28న అయితే గ్రాండ్గా ఈ సినిమా రిలీజ్ కాబోతుంది.




# నిర్మాతలను భయపెడుతున్న మృణాల్



బాలీవుడ్లో వరుస సినిమాలు చేస్తూనే బుల్లి తెరపై కూడా సందడి చేసింది మృణాల్ ఠాకూర్. ఈమె తెలుగులో సీతారామం సినిమా ద్వారా మంచి ఆదరణ పొందింది. సీతారామం సూపర్ హిట్ తో ఈ అమ్మడు తెలుగులో వరుసగా సినిమాలు చేస్తుందని అంతా కూడా అనుకున్నారు. కానీ ఇప్పటి వరకు నానితో మాత్రమే నటించేందుక ఓకే చెప్పిందని తెలుస్తుంది.. ఆ సినిమా షూటింగ్ కూడా ముగింపు దశకు చేరుకున్నదని సమాచారం.. ఆ తర్వాత తెలుగు లో మృణాల్ నటించబోతున్న సినిమా ఏంటి అంటే ఇప్పటి వరకు క్లారిటీ అయితే లేదు. ఇక మృణాల్ ను ఇటీవల ఒక ప్రముఖ నిర్మాత యంగ్ హీరో సినిమా కోసం సంప్రదించాడని సమాచారం.. కానీ మృణాల్ మాత్రం తన పారితోషికంతో నిర్మాతను భయపెట్టిందట. ఒక వైపు బాలీవుడ్లో కూడా ఆమెకు ఫ్లాప్స్ వస్తున్నాయి.. మరో వైపు తెలుగులో పెద్దగా ఆఫర్లు కూడా ఆమెకు రావడం లేదు. అయినా కూడా ఈమెకు వచ్చిన ఆఫర్ల గురించి పారితోషకం విషయంలో అంత పట్టింపు ఎందుకు అంటూ కొందరు కామెంట్స్ కూడా చేస్తున్నారు. ఈ స్థాయిలో ఆఫర్లు వస్తున్న కూడా ఇలాంటి సమయంలో పారితోషికం కారణంగానో చెప్పడం అస్సలు కరెక్ట్ కాదు అనేది ఇండస్ట్రీ వర్గాల వారి అభిప్రాయం. ప్రస్తుతం మృణాల్ హిందీ లో చేస్తున్న సినిమాల లో భారీ చిత్రాలు అయితే ఏమీ లేవు. అయిన కూడా టాలీవుడ్ లో సినిమా ఒప్పుకోవట్లేదు అంటే కచ్చితంగా ఆమెకు సౌత్ సినీ ఇండస్ట్రీ అంటే చిన్న చూపు ఉంది అంటూ కొందరు సోషల్ మీడియా లో ఆమె పై కామెంట్స్ చేస్తున్నారు. ఆ మధ్య ఒక ఇంట ర్వ్యూలో ఈమె మాట్లాడుతూ తనకు తెలుగులో మంచి సక్సెస్ వచ్చిం ది. కనుక తెలుగు లో వరుస సినిమాలు చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లుగా అయితే చెప్పుకొచ్చింది. కానీ ఆమె చెప్పింది ఒకటి చేస్తుం ది మరొకటి. అయితే మృణాల్ మాత్రం సౌత్ సినిమాలపై పెద్దగా ఆసక్తి చూపిస్తున్నట్లు అస్సలు కనిపించడం లేదని తెలుస్తుంది.. నాని సినిమా కూడా హిట్ అయితే పారితోషకం విషయంలో ఆమె మాటే నెగ్గుతుంది.

# ఎఫ్ 4పై లేటెస్ట్ బజ్.!



మన టాలీవుడ్ నుంచి ఉన్న ఇంట్రెస్టింగ్ మల్టీ స్టారర్స్ లో అలాగే హిట్ ఫ్రాంచైజ్ లలో అయితే ఫ్యామిలీ ఎంటర్టైనర్ ఫ్రాంచైజ్ ఎఫ్ 2 సిరీస్ కూడా ఒకటి. మరి దర్శకుడు అనీల్ రావిపూడి వెంకీ మామ అలాగే మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ లతో స్టార్ట్ చేసిన ఈ హిలేరియస్ ఎంటర్టైనర్ ఫ్రాంచైజ్ సూపర్ హిట్ అయ్యింది. ఇక గత ఏడాది వచ్చిన ఎఫ్ 3 కూడా మంచి హిట్ కాగా దానికి సీక్వెల్ ఎఫ్ 4 ని కూడా మేకర్స్ అనౌన్స్ చేశారు. ఇక ఈ ఎఫ్ 4 పై లేటెస్ట్ బజ్ ఇప్పుడు తెలుస్తుంది. మరి ఈ చిత్రాన్ని అయితే అనీల్ ఇపుడు తాను చేస్తూ ఫుల్ కమర్షియల్ ప్రాజెక్ట్ భగవంత్ కేసరి తర్వాత అయితే ఇమీడియేట్ ప్రాజెక్ట్ గా స్టార్ట్ చేయనున్నాడట. దీనితో అయితే ఎఫ్ 4 పై ఓ క్లారిటీ వచ్చినట్టే అని చెప్పాలి. ఇక ఈ చిత్రంలో అయితే తమన్నా మెహ్రీన్ లు హీరోయిన్స్గా నటిస్తుండగా దిల్ రాజు బ్యానర్ లోనే ఈ సినిమా కూడా తెరకెక్కనుంది.

# 32 ఏళ్ల తర్వాత మళ్లీ ఒకే ఫ్రేమ్లో..



భారతీయ సినిమా రంగంలో ఇద్దరు దిగ్గజాలు 32 ఏళ్ల తర్వాత మళ్లీ ఒకే ఫ్రేమ్లో కని పించనున్నారని కోలీవుడ్లో ప్రచారం జరుగుతుంది. సూపర్ స్టార్ రజినీకాంత్ 170వ చిత్రంలో బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ నటించనున్నా రనేది ఇప్పుడు వైరల్ అవు తుంది. వీటికి ప్రధాన మూలం తన 170వ సిని మాకు 'జై భీమ్' ఫేమ్ టీజే జ్ఞానవేల్ దర్శకత్వం వహించనున్నారని రజనీ ప్రకటించడమే. భారీ బడ్జెట్తో తెరకెక్కనున్న ఈ చిత్రాన్ని లైకా ప్రొడక్షన్స్ నిర్మించనున్నట్లు కూడా ఆయన తెలిపాడు. జైలర్ తర్వాత షూటింగ్ పనులు కూడా ప్రారంభమవుతాయని దర్శకుడు ప్రకటించాడు. దీంతో నటీనటుల ఎంపిక పై రోజుకో వార్త వస్తుంది. ఈ స్టార్స్ కలిసి తక్కువ సినిమాల్లో కనిపిం చినా.. వారి మధ్య మంచి స్నేహం, సత్సంబంధాలు ఉన్నాయి. కాబట్టి ఈ ప్రచారం నిజం కావచ్చనడంలో సందేహం లేదు. మూడు దశా బ్దాల క్రితం హమ్, అంధ కానూన్, వంటి చిత్రాలతో బ్లాక్ బస్టర్ హిట్లను ఈ దిగ్గజ నటులు అందించిన విషయం తెలిసిందే.యదార్థ సంఘటనలే కథకు మూలం రజినీ కాంత్ 170 ఫిల్మ్ యదార్థ సంఘటనల ఆధారంగా రూపొందించబడుతున్నట్లు సమా చారం. ఇందులో పోలీసు ఆఫీసర్గా ఆయన నటించనున్నారట. అని రుధ్ రవిచంద్రన్ సంగీతం అందించనున్న ఈ సినిమా షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.